VISALAANDHRA, VIJAYAWADA Phone 6376

ఉదయం

Regd No. H. 203

విశాలాంధ్ర

702356

సంపుటి 16, సంచిక 110] విజయవాడ 13—7—1966 బుధవారం [6 పేజీలు 10 పై.

విశాలాంధ్ర

చందా వివరాలు

	ఏజెంటుద్వారా	పోస్టుద్వారా
సంవత్సరం	రు. 38 00	రు. 45 00
ఆరు మాసాలు	19 00	22 50
మూడు మాసాలు	9 75	11 25
ఒక మాసం	3 25	3 75

1964 - 65 లో ఏడుకొండలవాడి రాబడి రు. 2 కోట్ల 38 లక్షలు

హైదరాబాద్, జూలై 12

1964 - 65 సంవత్సరానికి తిరుమల తిరుపతి దేవస్థానానికి 2 కోట్ల 37 లక్షల 96 వేలు రాబడి వచ్చింది. ఈ మొత్తంలో రు. 13 లక్షలు విద్యా కార్యక్రమాలకు ఖర్చు పెట్టారు. మరో 4 లక్షలు ఆంధ్రప్రదేశ్ తెలుగు విద్యా వ్యవహారాలకు వ్యయం చేశారు.

ఉత్తరప్రదేశ్ బంద్

బాండాలో పోలీసుకాల్పులు: 8 మంది మృతి

పెక్కు నగరాల్లో ప్రదర్శనలు, సమ్మెలు, హర్తాళ్లు

హైకోర్టు జడ్జిచే న్యాయవిచారణ జరిపించాలని స్థానిక బార్ అసోసియేషన్ డిమాండ్

బాండా, జూలై 12

ఉత్తరప్రదేశ్ బంద్ సందర్భంగా నేడు బాండాలో ప్రదర్శకులపై పోలీసులు కాల్పులు సాగించిన ఫలితంగా ఎనిమిదిమంది చనిపోయినట్లు, 60 మంది గాయపడినట్లు అనధికార వార్తల వలన తెలుస్తూంది. జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు ఈ ప్రదర్శనలు జరిగాయి. అధికార వర్గాలు మాత్రం ఐదుగురే చనిపోయారని అంటున్నారు. గాయపడిన వారిలో 25 మందిని ఆస్పత్రిలో చేర్చారు.

భూమిలేని వ్యవసాయ కార్మికులు వేయిమంది ఉత్తర ప్రదేశ్ బంద్ సందర్భంగా ఇక్కడ గుమిగూడారు కలెక్టరాఫీసులో ప్రవేశించుతున్న ప్రజలపై పోలీసులు మొదట లాఠీచార్జీ చేశారనీ, అప్పటికీ ప్రదర్శకులు చెదరిపోలేదనీ అప్పుడు పోలీసులు కాల్పులు సాగించారనీ అధికారుల కథనం.

బాండాలోనిబార్ అసోసియేషన్ అత్యవసర సమావేశం జరిపి, కాల్పులపై హైకోర్టు జడ్జిచే విచారణ జరిపించాలని డిమాండ్ చేసింది.

40 మందిని - ఇందులో ఎక్కువభాగం కమ్యూనిస్టులు-పోలీసులు ప్రివెంటివ్ డిటెన్షన్ చట్టంక్రింద అరెస్టుచేశారు.

నిన్న 10 మంది అరెస్టుచేయబడ్డారు.

పోలీసుకాల్పులకు నిరసనగా రేపు హర్తాళ్ చేయాలని దుకాణదారులు నిశ్చయించుకొన్నారు.

అరెస్టులకు పి. యస్. పి. నాయకుని నిరసన

ఈ బంద్ సందర్భంగా ప్రభుత్వం జరుపుతున్న మూకహత్యలు అరెస్టులను నిరసిస్తూ, రాష్ట్ర ప్రజా సోషలిస్టుపార్టీ చైర్మన్ త్రిలోక్ సింగ్ ఒక ప్రకటన చేశారు. సమ్మె హక్కు ప్రతివారికి స్వతస్సిద్ధమైంది. దానిని యే ప్రభుత్వమూ నిరాకరించలేదు అని ఆయన చెప్పారు.

ఎన్. సి. చటర్జీ నిరసన

ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం ప్రారంభించిన దమనకాండను ఖండిస్తూ, అఖిలభారత పౌరహక్కుల సమితిఅధ్యక్షులు శ్రీ ఎన్.సి. చటర్జీ ఢిల్లీనుండి ఒక ప్రకటనచేశారు. బంద్ సందర్భాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిపక్ష పార్టీలపైనా, ట్రేడ్ యూనియన్ నాయకులపైనా దాడిచేయడం, పౌరులపై హింసా ప్రయోగమే అని ఆయన వివరించారు. ప్రభుత్వాలు జరుపుతున్న యిలాంటి చర్యలవల్ల ప్రజాతంత్ర వ్యవస్థకే ప్రమాదం యేర్పడింది. దేశ రక్షణ నిబంధనల ప్రయోగం జరుగవలసిన కేంద్ర హోమ్ మంత్రి లోగడ యిచ్చిన హామీ గాలికి వదిలివేయబడింది. రాష్ట్ర ప్రభుత్వాలు యీషామ్మాత్రంగూడా జంటా గొంతా లేకుండా వట వియద్ధ చర్యలకు పూనుకుంటుటున్నవని శ్రీ చటర్జీ యీ ప్రకటనలో విమర్శించారు.

ముఖ్యమంత్రి ఆత్మసమర్థన

తన ప్రభుత్వం చర్యలను సమర్థించుకుంటూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీమతి సుచేతా ఒక ప్రకటన చేశారు. ప్రభుత్వంతో విభేదించేవారు తమఅభిప్రాయాలను ఇతరులకు నచ్చజెప్పుకోవచ్చునే తప్ప బలప్రయోగం చేసే హక్కు లేదు. ప్రతివారికీ నిరాటంకంగా తమ పనులు చేసుకొనే హక్కుంటుంది. ప్రభుత్వం ఆ హక్కును కాపాడితీరుతుంది. సాధారణ పౌరజీవితానికి భంగం వాటిల్లుతూవుంటే ప్రభుత్వం ఒట్టిగా చేతులు ముడుచుకొనిచూస్తూ వూరుకోదు అని ఆమె బెదిరించారు.

భారత్ సందర్శనకు టిటో

బ్రియోని, జూలై 12

యుగోస్లావియా అధ్యక్షుడు టిటో, భారత ప్రధాని ఇందిరాగాంధీ ఆహ్వానాన్ని పురస్కరించుకొని భారత దేశంలో అధికారయుత పర్యటనకు అంగీకరించారు. అయితేపర్యటన తేదీ ఇంకానిర్ణయించలేదు.

దేవాదాయ బిల్లుకు శాసనసభ ఆమోదం

హైదరాబాద్, జూలై 12

దేవాదాయ బిల్లును శాసనసభ కొన్ని సవరణలతో నేడు ఆమోదించింది. ప్రతిపక్ష సభ్యులు తీసుకొచ్చిన కొన్ని సవరణలు త్రోసివేయబడ్డాయి.

మత సంబంధమైన అచారాలు, విధులు మొదలైనవాటి పై సంహా ఇచ్చేందుకు ఒక సంహా సంఘాన్ని ఏర్పరచాలనే సవరణను తగిబిల్లులో చేర్చారు. స్వల్పమైన అధికార, అనధికార సవరణలు కూడా అంగీకరింపబడ్డాయి.

జాయింట్ సెలక్టు కమిటీ నివేదికపై కొన్ని సందేహాలపై ప్రభుత్వం సహకారంగా అడ్వొకేట్ జనరల్ తన అభిప్రాయాలను వివరించారు.

దేవాలయాల క్రింద ఉన్న భూములను కౌలుకు తీసుకొన్న సందర్భాలలో, కౌలురేటు మినహా మిగతాఅన్ని విషయాలలో, కౌలుదారీ చట్టం వర్తింపజేసి, కౌలుదార్లకు భద్రత కల్పించాలని కమ్యూనిస్టు సభ్యులు శ్రీ గోవిందరావు డిమాండ్ చేశారు.

'బంద్, విశేషాలు

లక్నో, జూలై 12

బంద్ వివరాలను పి. టి. ఐ. విలేకరి ఇలా వ్రాస్తున్నాడు:

కాన్పూరులో కార్మికులలో 40 శాతం పనిలోకి రాలేదు. రెండు రక్షణ పరిశ్రమలలో 50 శాతం పనిలోకి రాలేదు.

అలహాబాద్‌లో ఎక్కువ భాగం దుకాణాలు మూసివేయబడ్డాయి.

కొన్నిచోట్ల దౌర్జన్యం జరిగినట్లు వార్తలు వచ్చాయి. అమృతసర్‌కు వెళుతున్నపంజాబ్ మెయిల్‌పై రాళ్లురువ్వారనీ ఇందులో 100 మంది యస్. యస్. పి. వలంటీర్లున్నారనీ తెలుస్తూంది.

బరాబంకీలో విద్యార్థులు ఫతేపూర్ రైల్వే స్టేషన్‌పై దాడిచేసి రైలును ఆపడానికి ప్రయత్నం చేశారు. రైల్వేభవనంపై రాళ్లు విసిరారు. పోలీసులువచ్చి వారినిచెదరగొట్టారు.

ప్రయాగ రైల్వే స్టేషన్‌లో ఎర్రజెండా చూసి రైలు నాపడానికి ప్రయత్నింపగా నల్గురిని పోలీసులు అరెస్టు చేశారు.

రామనాథపూర్ రైల్వే స్టేషన్‌లో సిగ్నల్ పోస్టును కొందరు ధ్వంసం చేశారు. కాని ఇది రైళ్ళు రాకపోకలకు విఘాతం కల్గించలేదు.

అల్లాబాద్ - కాన్పూర్ రైల్వేలైనులో కొన్నిచోట్ల ఫిష్‌ప్లేటులు తొలగించబడ్డాయి. కాని అధికారులు త్వరలోనే వాటిని పునరుద్ధరించారు.

వారణాసిలో కొందరు పిల్లలు బస్సులపై రాళ్ళు రువ్వారు.

అల్లాబాదులో చౌక్ ప్రాంతంలో పోలీసులు లాఠీచార్జీ చేసి జన సమూహాన్ని చెదరగొట్టారు.

మొదట 15 మంది యస్. యస్. పి. సభ్యులు "ప్రభాత్ ఫేరీ"లు సాగింప బోతుండగా పోలీసులు అరెస్టు చేశారు.

తర్వాత ఐదుగురు కమ్యూనిస్టులు దిష్టిబొమ్మకు "కాంగ్రెస్" అని పేరు పెట్టి ఊరేగిస్తుండగా లాఠీచార్జీ జరిగింది. దిష్టిబొమ్మను కాల్చివేయకముందే ప్రదర్శకులను పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయినవారిలో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ జిల్లాకార్యదర్శి అంబికా ప్రసాద్ ఉన్నారు. ఎనిమిదిమంది రిపబ్లికన్ పార్టీ వాయిదా చౌక్‌లో ప్రదర్శనలు చేశారు. వారిని సైనికులు తీసుకుపోయారు. గోరఖ్‌పూర్, అజమ్‌ఘర్, లక్నో, అల్లాబాద్ జిల్లాలలో ఈవేళ ఉదయం 16 మందికి పైగా అరెస్టు చేయబడ్డారు.

లక్నో నుండి బయట ఊళ్ళకు వెళ్ళే బస్సులు నడుస్తున్నా, అందులో ప్రయాణీకులు స్వల్పంగా ఉన్నారు. సిటీబస్ సర్వీస్ మాత్రం మూతపడింది.

స్కూళ్ళలో కాలేజీలలో విద్యార్థులు అతిస్వల్పంగా హాజరయ్యారు.

లక్నోలో, వివరీతమైన బందోబస్తు చేయబడింది. ఉత్కట్ పోలీసులతో పోలీసులు కీలక స్థానాలలో నిలబడ్డారు. పోలీసు దళాలు పట్టణ ప్రాంతంలో తిరుగుతున్నాయి. కొత్వాల్‌లో పెద్ద పోలీసు బలగం సిద్ధంగా ఉంది.

పోలీసులచే వందలాది కార్యకర్తల అరెస్టు

కాన్పూరు, జూలై 12

కాంగ్రెసుకు పెట్టనికోటగా వుంటూన్న ఉత్తరప్రదేశ్‌లో కమ్యూనిస్టు, సోషలిస్టు, తదితర వామపక్షాల పిలుపు ననుసరించి, రాష్ట్రమంతటా నేడు సమ్మెలు, హర్తాళ్‌లు, ప్రదర్శనలు పెద్దఎత్తున జరిగాయి.

ధరలు పెరుగుదల, అధికపన్నులకు వ్యతిరేకంగా జరుగుతున్న "ఉత్తర ప్రదేశ్ బంద్" ఉద్యమాన్ని భగ్నంచేయడానికి కాంగ్రెసు ప్రభుత్వం విచ్చల విడిగా, వందలాది రాజకీయ కార్యకర్తలను అరెస్టు చేసింది. లక్నో, కాన్పూరు తదితర ముఖ్యనగరాలన్ని నేడు పోలీసు శిబిరాలుగా మారిపోయాయి. వీధులలో ఎక్కడ చూచినా సాయుధ పోలీసులే కన్పిస్తున్నారు.

పారిశ్రామిక నగరమైన కాన్పూర్‌లోనూ, లక్నో, అలహాబాద్ నగరాల్లోను బంద్ విజయవంతంగా ప్రారంభమైనట్లు తెలుస్తున్నది. అలహాబాద్‌లో కాంగ్రెస్‌వలంటీర్లు ఎంతతాపత్రయపడినా అధికారులు పోలీసురక్షణ కల్పిస్తామన్నా దుకాణాదారులు తమ దుకాణాలు తెరవలేదు.

ఈ రోజు నగరంలోని పలు పరిశ్రమల్లో కార్మికులు పనులకు వెళ్ళకుండా నిలిచిపోయారు. ప్రధాన మార్కెట్లన్నీ మూసివేయబడ్డవి.

స్థానిక వర్తకార పరిశ్రమల్లోనూ, చిన్న తరహా ఆయువాల ఫ్యాక్టరీలోనూ 50 శాతం పనివారు మాత్రమే పనుల్లోకి వచ్చారని కాన్పూర్‌జిల్లా మేజిస్ట్రేట్ ప్రకటించారు.

నేటిబంద్ కార్యక్రమానికి పిలుపునిచ్చిన ఆదివారం సంయుక్త వాలంటీర్లు జట్లుజట్లుగా యీ రోజు తెల్లవారుజామునుండే దుకాణాలను మూసివేయమని విజ్ఞప్తులుచేస్తూ నగర వీధులలో తిరుగ నారంభించారు.

నగరంలో ప్రభుత్వం పెద్ద పెట్టున పోలీసులను, హోంగార్డు దళాలను సమీకరించింది. వారు వీధుల మూలల్ల వద్ద కాపలా కాస్తున్నారు.

ప్రభుత్వ ఉత్తర్వు మేరకు నగరంలోని పాఠశాలలనూ, కళాశాలలనూ మూసివేశారు.

యస్. యం. బెనర్జీ అరెస్టు

ఇక్కడ యీ రోజు పోలీసులు ఇండిపెండెంటు పార్లమెంటు సభ్యుడు శ్రీ యస్. యం బెనర్జీని సహా 8 మంది రాష్ట్ర శాసన సమ్యులను అరెస్టు చేశారు.

వీరు బంద్‌లో పాల్గొనవలసిందిగా ప్రజలను రెచ్చగొడుతూ వీధుల్లో తిరిగారని పోలీసులు ఆరోపించారు.

జార్ఖండ్ రాయ్ అరెస్టు

లక్నో, జూలై 12

ఉత్తరప్రదేశ్ శాసనసభ కమ్యూనిస్టు గ్రూపు నాయకుడు శ్రీ జార్ఖండ్ రాయ్‌నీ, మరికొందరు బంద్ వాలంటీర్లను పోలీసులు యీ రోజు ఉదయమే అరెస్టుచేశారు.

నగరంలోని ప్రధాన వాణిజ్యప్రాంతమైన అమీనాబాద్‌వీధి మొదట్లో ఒక సభ జరపడానికి శ్రీ రాయ్ ప్రయత్నించారని పోలీసులు యీ అరెస్టుకు సాకుచూపుతున్నారు.

భావనగర్‌లో 50 మంది కమ్యూనిస్టుల అరెస్టు

రూపాయి విలువ తగ్గింపుకు వ్యతిరేకంగా జరిగిన ప్రదర్శనపై బాష్పవాయు ప్రయోగం

భావనగర్, జూలై 11

నిన్న ఇక్కడ కేంద్ర ప్రభుత్వ కార్యాలయాల ఎదుట సత్యాగ్రహం ప్రారంభించిన 50 మంది కమ్యూనిస్టులను పోలీసులు అరెస్టుచేశారు. అరెస్టయినవారిలో గుజరాత్ కమ్యూనిస్టు సమితి కార్యదర్శి శ్రీ సుబోధ్ మెహతా కూడా వున్నారు.

రూపాయి విలువ తగ్గింపును నిరసనగానూ నర్మదా ప్రాజెక్టును అడ్డుకలు ఏర్పరచాలని డిమాండు చేస్తూ, కమ్యూనిస్టు పార్టీఆంధ్రనా కార్యక్రమాన్ని చేపట్టింది.

రైల్వే స్టేషన్‌పై రాళ్ళు రువ్వారనే నెపంతో రైల్వే స్టేషన్‌వద్ద శాంతి యుతంగా ప్రదర్శన చేస్తున్న వారిపై పోలీసులు రెండు సార్లు బాష్పవాయువు ప్రయోగించారు.

ఉత్తర వియత్నాంకు పెద్ద ఎత్తున సోవియట్ సహాయం

మాస్కోలో అధికార ప్రకటన

మాస్కో, జూలై 12

హానోయ్, హైఫాంగ్ రేవుప్రాంతాలల్లోని నూనెగిడ్డంగులపై అమెరికా జరిపిన ఘాతుకమైన బాంబుదాడులకు ప్రతీకారంగా ఉత్తర వియత్నాంకు భారీ ఎత్తున ఆర్థిక సైనిక సహాయ కార్యక్రమ పథకాన్ని సోవియట్ యూనియన్ ఆచరణలోపెట్టింది.

ఈ విషయాన్ని సోవియట్ యూనియన్ నిన్నరాత్రి ఇక్కడ ప్రకటించింది.

ఉత్తర వియత్నామ్‌కు అయుధాలతోసహా సకల సహాయాన్ని అపారంగా చేయాలని గత వారంలో బుఖారెస్ట్‌లో జరిగిన సోవియట్ యూనియన్, తూర్పుయూరప్ కమ్యూనిస్టు నాయకుల శిఖరాగ్రసభ ప్రతిజ్ఞ చేసిన విషయం పాఠకులకు విదితమే. అవసరమైతే వియత్నామ్ పోరాటానికి తూర్పుయూరప్ దేశాలనుండి వాలంటీర్లను పంపడానికి సంసిద్ధంగా వున్నట్లుకూడా వీరు ఆ సభలో ప్రకటించారు.

"బుఖారెస్ట్ ప్రకటన నడుపరించి, అవసరమైన సకల చర్యలు తీసికొన వలసిందిగా ఆయా దేశాలకు అదేశాలిచ్చబడ్డాయి" నని సోవియట్ ప్రభుత్వం జారీచేసిన ప్రకటనను టాస్ వార్తాసంస్థ ప్రకటించింది.

వియత్నాం యుద్ధంలో మూతన పద్ధతుల వల్ల ఉత్పన్నమైన పరిస్థితులు ఎదురైనప్పుడు అమెరికా దురాక్రమణను ప్రతిఘటించడానికి ఆర్థిక సైనిక సహాయం చేయవలసి వస్తుందని ఈ ప్రకటన పేర్కొన్నది.

"బుఖారెస్ట్‌లో గత గురువారం జరిగిన చర్చాసంధి రాష్ట్రాల పక్ష, సోవియట్ చర్యలను దృఢంగా బలపరుస్తూ, పూర్తి అనాదాన్ని తెలిపింపబడిన ఈప్రకటన పేర్కొన్నది.

సోషలిస్టు దేశాల సంఘీభావానికీ, సంపాందుకున్నఐక్యతకు బుఖారెస్ట్ నిర్ణయం ప్రధానమైన ధృవీకరణ అని స్పష్టీకరించింది.

"యూరప్ ధృవతను పటిష్ఠం చేయడానికి దానిని పంపదమైన సహకారానికి చిహ్నమైన ఖండంగాను, ప్రపంచంలో శాంతి పరిరక్షణకూడా, పరస్పర అవగాహనకూ శక్తివంతమైన సాధనంగానూ రూపొందించడం సకల చర్యలను ఇతర దేశాలతో కలిసి చేపట్టడానికి సోవియట్ కృతనిశ్చయంతో వున్నది" అని ఈ ప్రకటన పేర్కొన్నది.

స్త్రీయత్నుషిపై ఆధారపడండి

వియత్నాంకు చైనా సలహా

హాంకాంగ్, జూలై 11

అమెరికా నిలకగాను ఓడించేందుకు వియత్నాంప్రజలకు స్వీయకృషిపైనే ఆధారపడాలని జనపైనా చీనా వియత్నాంకు సలహా యిచ్చింది.

తమ సమస్యలో విప్లవాలు, ప్రజా యుద్ధాలు తమ స్వీయకృషిపైనే ఆధారపడి వుండాలని చైనా స్త్రీయత్నుషిపైనే ఆధారపడి వుండాలని చైనా కమ్యూనిస్టుపార్టీ పత్రిక ఒక వ్యాసంలో తెలిపింది.

"వారి పోరాటానికి బయటి సహాయమేదీ ఎంత గట్టిదైనప్పటికీ ప్రత్యామ్నాయం కాజాలదు. అది కేవలం అనుబంధం మాత్రమే" అని పీపుల్స్‌డైలీ పేర్కొన్నది.

నిన్న ఈ పత్రిక ప్రచురించిన ఈ వ్యాసాన్నినవరైనా వార్తాసంస్థ నేరు ప్రకటించింది.

ప్రస్తుత దశలో వియత్నాంకు సహాయాన్ని, సైన్యాన్ని పంపడానికి చైనా సిద్ధంగా లేదని ఈ వ్యాసం సూచిస్తున్నదని పరిశీలకులు భావిస్తున్నారు.

"బయటినుండి అందే భౌతిక సహాయం యావత్తు నిలిచిపోయి నప్పటికీ విప్లవాన్ని ప్రారంభించవలసినదీ, దానిని జయప్రదం చేయవలసినదీ ప్రజలు కాయకులు తమపైనే ఆధారపడాలి. తమంతట తాముగా పోరాటాన్ని కొనసాగించడానికి సంసిద్ధంగా వుండాలి." అని స్వశక్తిపై ఆధారపడడం గురించి మావో చెప్పిన వాక్యాలను ఈ వ్యాసం పర్యవసానంగా ఉటంకించింది.

"వియత్నాం ప్రజలు తమ స్వీయబలంపైన వృద్ధిగా ఆధారపడి, పరిస్థితి దురాక్రమణదారులను పూర్తిగా ఓడించగలరు. అమెరికా దాంతులను యావన్మందినీ తమ దేశాలనుండి గెంటివేయ గలరు" అని ఈ వ్యాసం పేర్కొన్నది.

స్వశక్తిపై ఆధారపడడానికీ, అంతర్జాతీయ సహాయానికి మధ్య వైరుధ్యమేమీలేదనీ, అంతర్జాతీయ ప్రజలకూ, దేశాలన్నింటికీ వారి పక్షం పోరాటంలో చైనా నాయకులైన మావోత్సే అంటే ఈ వ్యాసం పేర్కొన్నది.

సోవియట్‌పై దూషణ

స్వశక్తిపై ఆధారపడే విధానాన్ని వ్యతిరేకించడం ద్వారా సోవియట్ నాయకత్వం విప్లవాన్ని వ్యతిరేకిస్తున్నదంటూ ఈ వ్యాసం దూషణలకు దిగింది.

సోవియట్ నాయకులు అమెరికా సామ్రాజ్యవాదానికి తోకవాంగారనీ, ప్రజా విప్లవ విప్లోబాలనీ ఈ వ్యాసం తిట్టి పోసింది.

"వారు యిస్తున్నట్లు చెప్పబడే సహాయం యావత్తు పందికొక్కు పూత పూసిన విషం. ప్రజా విప్లవ పోరాటాలను నిర్మూలనం చేయడానికి, వారి విప్లవ లక్ష్యానికి ద్రోహం చేయడానికీ తమకు స్వేచ్ఛగా అవకాశం కల్పించుకొనడానికి ఈ సహాయం యావత్తు రూపొందించబడింది" అని ఈ వ్యాసం నిందించింది.

పంటలపై ఋణాలు యిచ్చే పథకం

ఖరీఫ్ సీజన్‌లో అమలుపరుస్తామని సహకారమంత్రి వెల్లడి

హైదరాబాద్, జూలై 12

ఆంధ్ర రాష్ట్రంలో 1966 ఖరీఫ్ సీజన్ నుండి పంటలమీద యిచ్చే ఋణ పథకాన్ని అమలు జరపాలని నిశ్చయించ బడింది. రాష్ట్రశాసనసభలో నేడు సహకారమంత్రి ఒక ప్రశ్నకు వ్రాతపూర్వక సమాధానం యిస్తూ తెలియచేశారు.

సహకార సంస్థలలోని సభ్యులు పెంచే అన్ని పంటలకు ఈ పద్ధతి వర్తింపజేయనని ఆయన అన్నారు.

మాస్కోలో భారత ప్రధానికి సుస్వాగతం

విమానాశ్రయానికి కోసిగిన్ ప్రభృతులరాక

మాస్కో, జూలై 12

ప్రధాని ఇందిరాగాంధీ నేడిక్కడికి వచ్చిన సందర్భంలో సుస్వాగత మివ్వబడింది. నాలుగు రోజులు సోవియట్‌లో ఆమె పర్యటన జరుపుతారు.

యుగోస్లావియా నుండి భారత ప్రధాని యిక్కడికి వచ్చారు. ఘనమైన హస్తాలతో శ్రీమతి ఇందిరాగాంధీ సోవియట్ ప్రత్యేక విమానం నుండి దిగగానే ప్రజలు హర్షధ్వానాలు చేశారు. మాస్కో విమానాశ్రయంలో భారత సోవియట్ దేశాల పతాకాలు రెపరెప లాడుతున్నాయి.

ప్రథమంగా, సోవియట్ ప్రధాని కోసిగిన్ శ్రీమతి ఇందిరాగాంధీతో కరచాలనం చేశారు. "సోవియట్ యూనియన్‌లో మీకు స్వాగత మిస్తున్నాము" అని కోసిగిన్ అన్నారు.

సోవియట్ వాదాలికులు శ్రీమతి ఇందిరాగాంధీకి పుష్పగుచ్ఛాలను అందించారు.

సైనికవందనం స్వీకరించిన తర్వాత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి దౌత్యఉద్యోగులనూ, భారతజాతీయులను కలుసుకొన్నారు. తర్వాత లెనిన్ పర్వతంమీదవున్న వసతి గృహానికి వెళ్ళారు.

మాస్కో పురవీధులలో ఉత్సుక ప్రజల అపూర్వమైన సోవియట్ ఘనతీయ పతాకాల నడుమ ప్రధాని సాగిపోయారు.

"స్నేహ దేశమైన భారతదేశ ప్రధానికి శుభాకాంక్షలు" "ప్రపంచ శాంతి పరిరక్షణలో" అనివినర్లపైకప్పా హంగేరియన్లో వ్రాశారు.

ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి యిక్కడకు రాగానే ప్రధాని కోసిగిన్‌తో లాంఛనంగా సంభాషణలు జరిపారు.

తరువాత నాయకుల మధ్య రేపు సంభాషణలు జరుగుతాయి.

భారత-సోవియట్ సంబంధాలు ప్రపంచ శాంతికి సంబంధించిన అంతర్జాతీయ వ్యవహారాలు, చర్చిస్తారని భావించబడుతున్నది.

విశాలాంధ్ర

ప్రకటన దారులకు మనవి

రూపాయి విలువ తగ్గింపుమూలంగా విదేశాలనుంచి మనం దిగుమతి చేసుకొనే అన్ని వస్తువుల ధరలు పెరిగిపోయాయి. మన పత్రికలకు కావలసిన న్యూస్‌ప్రింటు విదేశాలనుంచే దిగుమతి చేసుకొనేది కారణంగా, దానిధరకూడ పెరిగిపోయింది. ఈ పరిస్థితులలో పత్రికలు వాటి ప్రకటనరేట్లను పెంచడం విన మరోమార్గం లేదని భావించినవి.

అందువలననే ఇండియన్ అండ్ ఈస్టర్న్ న్యూస్‌పేపర్ సొసైటీవారు ఇటీవల సమావేశమై తమ సంస్థలో సభ్యత్వంగల పత్రికలన్నీ 10 శాతం సర్‌ఛార్జీని 1-8-66 నుండి ప్రవేశపెట్టాలని తీర్మానించారు

పైసొసైటీ ఆదేశానుసారం అన్నిపత్రికలు 10 శాతం సర్‌ఛార్జీనివేయాలని నిశ్చయించినట్లుగానే 'విశాలాంధ్ర' ప్రకటనరేట్లకు 1-8-66 నుండి 10 శాతం సర్‌ఛార్జీ చేయబడుతుంది.

ఇప్పటివరకు మాతో అన్నివిధాల సహకరిస్తున్న మా ప్రకటనదాత్లు, అడ్వర్టైజింగ్ ఏజన్సీలు ఈ విషయాన్ని గమనించి యథాతథంగా తమ సహకారాన్ని కొనసాగించగలరని ఆశిస్తున్నాం.

మేనేజరు.

విశాలాంధ్ర.

పద్మనాభం

రేఖా-మురళీ అర్పిస్తున్న 70 వ రోజు సాటిలేనిదయ

వినోదాంధ్ర

మంత్రులా? నియంతలా?

పన్నుల భారం మరీఎక్కువై తే ప్రజలు ఉక్కిరిబిక్కిరై చనిపోతా అని కేంద్ర ఆర్థికమంత్రి శచీన్ చౌదురిని కలకత్తాలో ఒక విలేకరి ప్రశ్నించగా "భరించలేకపోతే చనిపోనివ్వండి. కొంతమందికి అసౌకర్యం కలిగినా దేశానికేది లాభమో అది చేసితీరుతాము" అని శ్రీ చౌదరి సెలవిచ్చారు.

ప్రజలు చచ్చిపోయిన తర్వాత, ఇకఎవరిలాభంకొరకు ఆర్థికమంత్రి కృషి చేస్తారో? బహుశా ఆయన పోషకులైన గుత్తవర్గాల శ్రేయస్సుకు ఐ వుంటుంది.

నియంతలు, యుద్ధోన్మాదులు నైతం మాట్లాడటానికి వెనుకాడే మాటలను ఆర్థిక మంత్రి అంటున్నారు.

శ్రీ చౌదురి బొంబాయి పత్రికా విలేకరులతో మాట్లాడుతూ వెలిబుచ్చినభావాలూ ఇలాగే ఉన్నాయి.

"పేతనాలను ఇక పెరగకుండా నిషేధించడం నాకు ఇష్టమే. కాని నాకా అధికారం లేదుగదా!"

"రూపాయి విలువ తగ్గింపు వలన ధరలు పెరగటం లేదు. తగ్గింపు జరిగినా ధరలు పెరుగుతున్నాయి?"

ఇవి ఆర్థికమంత్రి సుభాషితాలలో కొన్ని.

రూపాయి విలువ తగ్గినందున ధరలుపెరుగుతాయనీ, అలాపెరుగుతున్నాయనీ ప్రతిఒక్కరికీ అర్థమౌతున్నవిషయం. అలాంటిది, ధరల పెరుగుదలకూ, రూపాయి విలువ తగ్గింపు కారణం కాదని, ఇంకేవో కారణా లున్నాయని ఆర్థిక మంత్రి అనటంలో అర్థ మేమిటి? పోనీ ఇతర కారణాలను ఆయన పేర్కొన్నాడా? లేదు.

పై మాటలన్నీ ఆర్థిక మంత్రిని ఆవహించిన వ్యక్తిగత అహంకారానికి తార్కాణాలు కాగా, ఆయన పత్రికాగోష్ఠిలో వెలిబుచ్చిన కీలకమైన భావాలు ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలను సూచిస్తున్నాయి.

"రూపాయివిలువ తగ్గింపు మొదటిచర్య మాత్రమే. ఇంకా మరికొన్ని చర్యలనుకూడా తీసుకోవలసి వుంటుంది. దిగుమతుల సడలింపు ప్రపంచబ్యాంకు సూచనల మేరకే జరిగింది. రూపాయి విలువ తగ్గింపు కూడా ప్రపంచ బ్యాంకు సలహాపైననే జరిగింది. అయితే అది సలహా మాత్రమే. వత్తిడి కాదు."

ప్రభుత్వం తీసుకోదలచుకున్న మరికొన్ని చర్యలేవో అనునిత్యమూ వెల్లడిఔతూనేఉన్నాయి.

సుమారు 59 పారిశ్రామిక ముడి సరుకులపై దిగుమతులను ప్రభుత్వం సడలించింది. పాశ్చాత్య రాజ్యాలకే మన ముడిసరుకు మొట్టమొదటగా ఎగుమతి కావాలనే ఆంక్ష విధించింది.

ప్రభుత్వరంగానికి కేటాయించబడిన పరిశ్రమలను ప్రయివేటు రంగానికి దఖలు పరుస్తున్నది. స్వామినాథన్ కమిటీ చేసిన సిఫారసులను పాక్షికంగా ఆమోదించి, సిమెంటు, ఇటుక, కాగితం, న్యూస్‌ప్రింటు మొదలైన పరిశ్రమల స్థాపనకు ఇకముందు లైసెన్సింగుపద్ధతి అక్కరలేదని దీనిలో ప్రయివేటు పెట్టుబడిదారులు స్వేచ్ఛగా ప్రవేశించ వచ్చునని అనుమతించింది.

ఇన్నిచేసినా, ప్రపంచ బ్యాంకు నాలుగో ప్రణాళికకు నిర్దిష్టంగా ఎంత సాయం చేసేదీ ఇప్పటికీ వెల్లడికాలేదు. తన పాశ్చాత్య దేశాల బర్యటన కేవలం 'సదవగాహనకు' కలిగించిందే కాని, ఏ బట్టలేశంలేకా నిర్దిష్టంగా ఇంత సాయం చేస్తామని అనలేదని శచీన్ చౌదరియే అంటున్నాడు. అట్లాంటి పరుగు ఆఖరుకుకాని ప్రపంచ బ్యాంకు ఏ సంగతీ చెప్పదు.

తళోగా భారత ప్రభుత్వం మరికొన్ని సౌకర్యాలు కలిగించాలని, మొత్తం ప్రణాళికా పద్ధతికి సున్న చుట్టాలని ప్రపంచ బ్యాంకు వత్తిడిచేస్తున్నది. ఆర్థికమంత్రి పరిభాషలో "సలహా" ఇస్తున్నది.

ఇదీ నేటి కేంద్ర ప్రభుత్వం నడక.

ఈ నడక స్వభావాన్ని ఆర్థిక మంత్రి తన ప్రకటనలో అతిసన్నంగా వెల్లడించారు.

రూపాయి విలువ తగ్గింపు ఏదో తప్పనిసరై, అనివార్య పరిస్థితులలో జరిగిందనీ, బహుశా అదే ఆఖరిచర్య అవుతుందని కొన్ని వర్గాలు చేసే ప్రచారం పూర్తిగా అసత్యమని, ఆర్థికమంత్రి ప్రకటనద్వారానే స్పష్టమౌతున్నది.

భారత ఆర్థిక వ్యవస్థ మూల విధానాలను ధ్వంసం చేయటానికి రూపాయి విలువ తగ్గింపు మొదటి చర్యమాత్రమేనని కమ్యూనిస్టుపార్టీ జాతీయ సమితి ఇటీవల సమావేశంలో చేసిన హెచ్చరిక ఎంత సరియైనదో, నేడు స్పష్టమౌతున్నది.

ఈ విధానాల ఫలితంగా ధరలు పెరుగుతున్నాయి. ఉత్పత్తి తగ్గుతున్నది. విదేశీ దిగుమతులు హెచ్చుతున్నాయి. ఆర్థిక పరాధీనత పెరుగుతున్నది. ప్రభుత్వ రంగం నామమాత్ర మౌతున్నది. ప్రైవేటు పెట్టుబడిదారుల దోపిడీ హెచ్చుతున్నది. ఆర్థికమైన ఈ దిగజారుడువిధానం కొనసాగుతున్నకొద్దీ, అలీనవిధానం నామమాత్రమై భారతజాతి అంతర్జాతీయ ప్రతిష్ట పడిపోతున్నది.

ప్రజల క్షేమమే తమ పరమావధి అని చెప్పుకుంటూ తత్విరుద్ధమైన విధానాలు అవలంబించే పద్ధతి విడనాడి, ప్రజలు ఎమైనాసరే, చచ్చిపోయినాసరే, మాధోరణి మాదే అనే అహంకారపూరితధోరణి కాంగ్రెసు నాయకులలో తలఎత్తుతున్నది.

ఈ ప్రమాదకర ధోరణికి శచీన్ చౌదురి ప్రకటనలు ప్రత్యక్ష నిదర్శనం.

సోవియట్ నుండి భారత బాల చిత్రకారుల ఆగమనం

న్యూఢిల్లీ, జూలై 11

సోవియట్ బాల బాలికల చిత్రాంతి శిబిరంలో నెలరోజులు హాయిగా, ఆనందంతో ఉల్లాసంగా గడిపిన బాల చిత్రకారులు అయిదుగురు నేడు స్వదేశానికి మరుపురాని మధురస్మృతులతో తిరిగి వచ్చారు. వీరందరూ 11 నుండి 13 సంవత్సరాల లోపువారే.

1965లో సోవియట్ భూమి నిర్వహించిన చిత్రకళ పోటీలో నెహ్రూ అవార్డునుగెలిచి గెల్చుకున్నారు. 'సోవియట్ మిత్రులకు భారతదేశంలో నేను చూసిందాని వాంఛించేవి' అనే భావంపై చిత్రాలను గీసి వీరు గెలుపొందారు.

ఈ బాల చిత్రకారుల తోపాటు 36 దేశాలకు చెందిన బాలబాలికలు ఈ విశ్రాంతి శిబిరంలో కులాసాగా కాలం గడిపారు. సోవియట్ బాలబాలికలుసూడా పెక్కుమంది ఈ శిబిరంలో ఉన్నారు.

"అక్కడి మేము చూసిన ప్రతిదీ శిష్టంగానూ, కొత్తగానూ, వింతగానూ, ఆనందదాయకంగానూ ఉంది."

"మాకు అన్నివిధాలా ఆనందాన్ని కల్గించింది సోవియట్ బాలబాలికలు మాపట్ల చూపిన స్నేహవాత్సల్యాలు, మమ్మల్ని బాల ముఖ్య అతిథులుగా ప్రతి దోటా గౌరవించేవారు" అని అన్నారు. భారత బాల చిత్రకారులు ఏకగ్రీవ తీర్మానంలో,

"ఈనెల రోజులూ అక్కడ ఆనందంగా పొంగుతుంటూ, ఆనందంతో గంతులేస్తూ హుషారుగా గడిపాం. మా మిత్రులు నందరినీ వదలి రావాలంటే మా కన్నవెంబడి నీళ్ళు తిరిగాయి." అని వారు వివరంగా చెప్పారు.

సోవియట్‌లో మాసంరోజులు గడిపిన ఈ అయిదుగురు బాలబాలికలు రష్యన్ భాష తెలియదు. ఇతర దేశాలనుండి వచ్చినవారిలో వాడ్డుపుండికి మాత్రమే ఇంగ్లీషువచ్చు. వారిలా ఒకోటుపుండి సంజ్ఞలతో ఒకరి దొకరు అర్థం చేసుకొనేవారు, సోవియట్ నుండి స్వదేశానికి తిరిగివచ్చిన వారిలో ఇద్దరు బాలికలు, ఇద్దరు బాలురు.

భారత్‌పై పాశ్చాత్య వార్తాసంస్థల దుష్ప్రచారం

కేంద్రమంత్రి హెచ్చరిక

న్యూఢిల్లీ, జూలై 11

భారతదేశం గురించి విదేశీ వార్తాసంస్థలు ఆపాక్షికల్పనలతో కూడిన ప్రచారాన్ని చేస్తున్నాయనీ, అవి తమ ప్రచారాన్ని విరమించకపోతే భారత ప్రభుత్వం ఏదో ఒక కర్యనైకొనక తప్పని పరిస్థితి ఏర్పడుతుందని కేంద్రసమాచార, ప్రసారశాఖామంత్రి శ్రీ రాజబహదూర్ నేడిక్కడ హెచ్చరించారు.

టాంజానియా, ఉగాండా, కీన్యాలలో పర్యటించి ఆయన నేడిక్కడకు తిరిగి వచ్చారు.

ముఖ్యంగా దేశంలోని ఆహార పరిస్థితిపై విదేశీ వార్తా సంస్థలు అపార్థ కల్పనలతో కూడిన ప్రచారాన్ని సాగిస్తున్నవని. దేశంలోని గింజలను ఏరుకొని భారత ప్రజలు తింటున్నారని, పిల్లలను తల్లులు అమ్మేసుకొంటున్నారని ఆ వార్తా సంస్థలు ప్రచారం చేస్తున్నాయని శ్రీ రాజబహదూర్ వివరించారు.

దీనిపై ఒకవిదేశీవిలేకరిజోక్యంకల్పించుకొంటూ భారతీయ నాయకులుచేసిన ప్రకటనలనుండి, భారతీయ పత్రికలు ప్రచురించిన వార్తలనుండి తాము తమ అంశాలను ఉటంకించామని పేర్కొన్నారు.

భారతదేశంలోని ప్రతిపక్ష నాయకుల ప్రకటనలను కొన్ని విదేశాల రేడియోలు అదేపనిగా ప్రసారంచేస్తూ, వాటికి ప్రభుత్వం ఇచ్చిన సమాధానాలను ప్రసారం చేయడం లేదని శ్రీ రాజబహదూర్ ఆరోపించారు.

ప్రభుత్వం విదేశీ వార్తాసంస్థలకు కలుగజేసిన రాజకీయాదుల ఫలితమే ఈ దుష్ప్రచారమంతా అని ఒక భారతీయ విలేకరి వ్యాఖ్యానించగా, భారతీయ అతిథి మర్యాదల ప్రకారం విదేశీ విలేకరులను గౌరవించామని మంత్రి సమర్థించుకున్నారు.

కాశ్మీర్‌లో శీతాకాల యాత్రలకు అవకాశం

సాదిక్ ప్రభృతుల ఆలోచన

శ్రీనగర్, జులై 11

కాశ్మీర్ ప్రకృతి సౌందర్యాన్ని తిలకించేందుకు వచ్చే యాత్రికులు ఒకే సీజనులో కాకుండా, శీతాకాలంలోకూడా వచ్చేందుకు తగు ఏర్పాట్లు రాష్ట్రంలో చేయాలని నేడిక్కడ కాశ్మీరు టూరిస్టు సలహాసంఘ కమిటీ తృతీయ సమావేశాన్ని ప్రారంభిస్తూ ముఖ్యమంత్రి శ్రీ సాదిక్ అన్నారు.

యాత్రికుల సంఖ్య ఎక్కువౌతున్నదని, భారత దేశంలోని మధ్య తరగతికి చెందిన ప్రజలుకూడా ఎక్కువ సంఖ్యలో కాశ్మీర్‌ను దర్శించేందుకు వస్తున్నారని, ఈ దృష్ట్యా యాత్రికులకు రాష్ట్రంలో ఎక్కువ సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

టూరిజం మంత్రి శ్రీ ఎ. యమ్. తరీక్ హమ్దానీ, కాశ్మీర్‌లో శీతాకాలం కూడా యాత్రలను పెంపొందించేందుకుపన్నిట్లాండ్ నిపుణుల సలహాలు కావాలని కేంద్రాన్ని అర్థించవలసి జరిగిందని చెప్పారు.

సమావేశంలో పెక్కు సూచనలుచేస్తూ టూరిజం డైరెక్టర్ జనరల్ శ్రీ జె. యన్, గోయల్, శ్రీ సి. డి. పాండే, శ్రీమతి రాజిన్ నెహ్రూలు ప్రసంగించారు.

మైసూరు మహారాజా గోల్డన్‌కప్. హాకీ ఆటలో మద్రాసు ఇంజినీర్స్ కోచ్ ఫ్యాక్టరీ జట్టు గెలిచింది.

ఎ.ఐ.టి.యు.సి. 27వ మహాసభపై శ్రీ బి. టి. రణదివే ఉక్రోషం

కమ్యూనిస్టు పార్టీపై అసత్యారోపణలతో తన అనుయాయుల కళ్ళు కప్పడానికి విఫల ప్రయత్నం

ఇటీవల బొంబాయిలో జరిగిన ఎ. ఐ. టి. యు. సి. 27 వ మహాసభపై మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ అగ్రనాయకుల్లో ఒకరైన శ్రీ రణదివే వారి పార్టీ పత్రిక పీపుల్స్ డెమొక్రసీలో వ్యాసంవ్రాశారు. దాన్ని అనువదించి ఆంధ్రప్రదేశ్ మార్క్సిస్టుపార్టీ పత్రిక 'జనశక్తి' కూడ ప్రచురించింది. అందులో ఎ. ఐ. టి. యు. సి. మహాసభకు సంబంధించిన ఆరోపణలకు ఈ వ్యాసం సమాధానమిస్తున్నది

మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు శ్రీ బి. టి. రణదివే వారిపార్టీ పత్రిక పీపుల్స్ డెమొక్రసీ జన్మదిన సంచికకై ప్రత్యేకంగ ఒక వ్యాసంవ్రాశారు. అన్ని జన్మదినోత్సవ వ్యాసాలలో లాగానే, రణదివే వ్యాసంలోకూడా సభ్యుల పనస్థయిర్యాన్ని నిలబెట్టడం ఒక ప్రధానాంశం. ఈ వ్యాసాన్ని చదవడం, అందులో మొదటినుండి తుదివరకు వ్యాపకర్త చెమటల్లిన జాగరూకతి మరుత్వసలను ఏరుకోవడం అనక్తిదాయకమైన అనుభవం.

అయ్తే శ్రీ రణదివే ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఐక్యతకు సంబంధించిన కొన్ని సమస్యలను కూడ ఇందులో ప్రస్తావించారు. వాటిని పరిశీలన చేయడం ట్రేడ్ యూనియన్ కార్యకర్తలకు లాభదాయకంగా వుంటుంది.

భారతదేశంలో ట్రేడ్ యూనియన్ ఉద్యమ చరిత్రలో ఎ. ఐ. టి. యు. సి. 27 వ మహాసభ ఒక మలుపు. ట్రేడ్‌యూనియన్ ఉద్యమంలో నిర్మాణ సంబంధమైన ఐక్యతాభివృద్ధికి రాజకీయాలు అవరోధంగా వుండకూడదనీ, అలా వుండకూడదనీ, సంపుటిత కార్మికోద్యమంలోకల్లా పెద్దభాగమున ఎ.ఐ.టి.యు.సి. జీవితానుభవాన్ని ఈ మహాసభ అందజేసింది.

నిర్మొహమాటంగా చెప్పాలంటే, ట్రేడ్ యూనియన్ సంస్థలు రాజకీయపార్టీల జేబు సంస్థలుగా ఉండనవసరంలేదని దీనితాత్పర్యం.

స్వాతంత్ర్యానంతరం మన దేశంలో ప్రవేశించినధోరణిని ఈ సభ నిరోధిస్తున్నది. ఎందుకంటే, స్వాతంత్ర్యానంతరం దేశంలో నాలుగు అఖిల భారత ట్రేడ్‌యూనియన్ సంస్థలు ఏర్పడ్డాయి. ఇవన్నీ రాజకీయ విభేదాల మూలంగా నిర్మాణమయినవే.

వాస్తవంలో ఇది కార్మికోద్యమాన్ని దీర్ఘకాలం బూర్జువావర్గం చేసిన ఎత్తు, అందరికన్నా మొట్టమొదట అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెసుకు చీల్చి, ఐ. యన్. టి. యు. సి.ని స్థాపించడం, ఆనాడు కాంగ్రెసుపార్టీ రాజకీయఅధినేతల ఆదేశాలపై జరిగిందే.

అందువల్ల కమ్యూనిస్టు ఉద్యమంలో చీలిక ఏర్పడిన పర్యవసానంగా ఏ.ఐ.టి.యు.సి.లో చీలిక రానున్నదని 27 వ మహాసభకు ముందు బూర్జువా పత్రికలు ఊహాగానం చేయడం సహజం.

ఏ ఐ.టి.యు.సి.లోని అత్యధిక సంఖ్యాకుల సరియైన విధానంవల్లనే ఆ సంస్థలో చీలిక రాకుండా నిరోధింపబడ్డదనే విషయం ఎప్పుడూ కాదనలేని చారిత్రక సత్యం.

ఐక్యతను ఎలా రాపాడగలిగారని అనేకులు నిజంగా ఆశ్చర్యపడ్డారు. రణదివే వ్యాసం చదివిన తరువాత ఐక్యత రక్షింపబడటం మహాద్భుతకృత్యంగా కనపడక తప్పదు.

శ్రీ రణదివే ప్రస్తావించిన రాజకీయ సమస్యలను గురించి ఈవ్యాసంలో చర్చించ దలచుకోలేదు. ఒకటి మాత్రం చెప్పవచ్చు. ఈనాడు కొంతమందికి లెనిన్ రచనలను, అనంద్‌గంగా ఉపహరిస్తూ, అంతర్జాతీయ కార్మికోద్యమంపై ఉగ్రతేతమైన అభాంధాలు పేయడం పరిపాటి అయింది.

మాకు అతీంద్రియశక్తులేవు

అతీంద్రియజ్ఞానంలో, దివ్యదృష్టివిధానంలో "ఏనాడో మేమిది చెప్పలేదా?" అనే వైఖరి అవలంబించడంలోనూ, భారత పాకిస్తాన్ యుద్ధం ప్రారంభమయ్యే తేదీలోసహా ఆగామి విషయాలపై జోస్యం చెప్పగల తమ పార్టీ కార్యక్రమంలో పేర్కొన్నట్లుపోజు పెట్టడంలోనూ శ్రీ రణదివేతో పోటీ పడాలని నాకు లేదు.

ట్రేడ్ యూనియన్లకు సంబంధించిన కొన్ని అంశాలను, ఐక్యతకు సంబంధించిన సమస్యలను, నిర్మాణ ప్రమాణాలకు సంబంధించిన విషయాలను మాత్రమే ఇక్కడ చర్చిస్తాను.

* కార్మికోద్యమాన్ని ఎదుర్కొంటున్న ఏ ప్రధాన సమస్యనూ 27 వ మహాసభ చర్చించలేదని రణదివే ఆరోపణ, మహాసభకు అందజేయబడిన ముసాయిదా నివేదిక సరిగ్గా ఇటువంటి ట్రేడ్‌యూనియన్ ఉద్యమ సమస్యలనే సభ్యుల ముందుంచింది. అయితే, రణదివే, ఆయన అనుయాయులే నీడలతో కుస్తీపడుతూ, తమ రాజకీయ నిర్ణయాలను ఏ. ఐ. టి. యు. సి. పై దుద్దాలని ప్రయత్నించారు.

పీపుల్స్ డెమొక్రసీ వ్యాసంలో తాను ఏ రాజకీయ సంధానైతే వివరించారో సరిగ్గా ఆ రాజకీయ సంధానే శ్రీ రణదివే 27 వ మహాసభలో ప్రతిపాదించారు.

వాస్తవంలో, ఎ ఐ టి.యు సి. చరిత్రలో మొట్టమొదటి సారిగా, ప్రధాన పరిశ్రమల కన్నిటికిసంబంధించిన నివేదికలు ఆ సంస్థమహాసభకు అందజేయబడ్డాయి. అయితే, చర్చలకు ఉపయోగపడే అటువంటి నివేదికలు మహాసభ కార్యక్రమంలో పాల్గొన్న మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీసభ్యులకు అవసరం లేకపోయ్యాయి.

27 వ మహాసభ యే పారిశ్రామిక సమస్యనూ చర్చించలేదని ఈనాడువాదనవిపరీతంగా వస్తే నవ్వు వస్తుంది. మెజారిటీసభ్యులు తమరాజకీయ పంథాను ఎ. ఐ. టి. యు. సి.పై రుద్దడానికి ప్రయత్నించారనే ఆరోపణఖాతా అంత విచిత్రంగానూ వుంది.

రెండవపి "హయానియన్లలో(మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ వారి నాయకత్వంలో వుండేవి) చాలా వాటికి గుర్తింపు ఇవ్వడం కాని అనుబంధింపబడటంకాని జరుగలేదు" అని శ్రీ రణదివే ఆరోపిస్తున్నారు.

27 వ మహాసభకు ప్రతినిధిగా, ఎ.ఐ.టి.యు.సి. కొత్త జనరల్ కౌన్సిల్ సభ్యుడుగా శ్రీ రణదివే ఇంత విషయ పరిజ్ఞానం లేకుండా వుంటారనుకొనలేము.

రాజకీయ కారణాలపై ఎ. ఐ. టి. యు. సి నుండి తొలగింపబడిన ఒక్క ట్రేడ్ యూనియన్‌పేరైనా ఆయన చెప్పగలరా? వాస్తవాలను ఖచ్చితంగా తెలుసుకోకుండా ఇంత బాధ్యతా రహితంగా ఆయన మాట్లాడటం దురదృష్టకరం,

యూనియన్లకు సంబంధించిన వివాదాలను, అవిచేసే వాదప్రతివాదనలను వివరించవలసి వస్తే ఎ. ఐ. టి. యు. సి. కార్యవర్గం ఒక ఉపసంఘాన్ని నియమించిన విషయం రణదివేకి తెలియనిదికాదు. ఈ సంఘంలో మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ బ్యూరోలో సరికొత్త సభ్యుడయిన శ్రీ వి. రామమూర్తి పున్నారు కూడా.

ఈ ఉపసంఘానికి సమర్పించిన వివాదాలు ఎంతవత్తు ఏకగ్రీవంగా పరిష్కరించ బడిన విషయం ఆయన సహచరుడు శ్రీ రణదివేకి చెప్ప లేదనుకొందామా?

27 వ మహాసభ ఆర్థికతల నిర్ధారణ సంఘంలోనూ, ఎ. ఐ. టి. యు. సి. కార్యవర్గంలోను మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యులున్నారు. ఇవి. ఎ. ఐ. టి. యు. సి. సాంప్రదాయసిద్ధంగా అనుసరిస్తూ పున్న సూత్రాల ప్రాతిపదికపైననే తమ నివేదికలు తయారుచేశాయి.

"ఇటువంటి ప్రజాతంత్ర పద్ధతులపై ఎ. యు. టి. యు. సి సంస్థ పనిచేస్తున్నప్పుడు, మహాసభలో స్నేహపూర్వకంగా చర్చిలూ టింగూ జరుగుతున్నప్పుడు భారత దేశ కమ్యూనిస్టు పార్టీ నాయకుడు సంస్థలో ఏకీభవమైన ప్రస్తావనా చేయకుండా మెజారిటీపై పత్రికలలో ఇష్టంవచ్చిన ఆరోపణలు చేయడం ఆశ్చర్యకరం.

* మూడవది: శ్రీ గుల్జారీలాల్ నందాతో కలిసి శ్రీ యస్. ఎ. డాంగే సంతకం చేశారనే "పారిశ్రామిక శాంతి"ఒప్పందాన్నిగూర్చి శ్రీ రణదివే గోరంతలు కొండంతచేస్తూ వ్రాశారు. ఎ. ఐ. టి. యు. సి. ప్రకటించిన పత్రాలను చదివిన ఎవరికైనా, ఈ ఆరోపణ అహేతుకల్పన అని తెలుసుకోగలరు.

వాస్తవంలో 1966 ఫిబ్రవరిలో సమావేశమైన ఎ. ఐ. టి. యు. సి. జనరల్ కౌన్సిల్ పారిశ్రామిక శాంతి ఒప్పందానికి సంబంధించిన సమస్యపై ఎ. ఐ టి. యు.సి వైఖరిని స్పష్టపరిచింది.

పారిశ్రామిక శాంతి ఒప్పందంలోని నిబంధనలపైన తమకు కొన్ని మినహాయింపులు (ఇవి పెద్ద మినహాయింపులే) ఉన్నప్పటికి ప్రకటించిన ఏకైక కార్మిక సంస్థ, సమ్మెలపై నిషేధం విధించే నిబంధనను దృఢంగా వ్యతిరేకించిన ఏకైక కార్మిక సంస్థ ఎ. ఐ టి. యు. సి అనేది దానికి గర్వకారణం.

ఆ తరువాత ఆరునెలలకు భారత కార్మిక మహాసభలో ఇతర అఖిలభారత ట్రేడ్ యూనియన్ సంస్థలు కూడ ఏ.ఐ.టి.యు.సి వైఖరిని బలపరచిన విషయం సర్వజన విదితమే. ఈ అఖిలభారత సంస్థలే లోగడ కమ్యూనిస్టు వ్యతిరేక మూలంగా త్రైపాక్షిక సమావేశాలలో ఎ. ఐ. టి. యు. సి. తో కలిసి కూర్చోవడానికి నిరాకరించిన సంగతి కూడా మనకు తెలుసు.

బూర్జువా వర్గంతో చేతులుకలిపి రివిజనిస్టులనే పెసుకూతాన్ని తన అనుయాయులకు మూటగట్టడానికై శ్రీ రణదివే ఉద్దేశపూర్వకంగానే ఎ. ఐ. టి. యు.సి గూర్చి ఇలాంటి తప్పుడు సమాచారం ఇస్తున్నారా?

ఇది తన పార్టీ అభివృద్ధికి తోడ్పడుతుందని ఆయన అనుకొంటే, ఆయన నిరాటంకంగా ఆ విధంగా చేయవచ్చు. కాని, కార్మికవర్గం యొక్క కార్మికవర్గ సంస్థ యొక్క ఐక్యతకోసం పాటుపడుతున్నట్లు పోజు పెట్టకుండా ఆ పని చేయకోవాలి.

ఏ. ఐ. టి. యు. సి. భారత కార్మిక వర్గ సంస్థలలోకెల్లా పురాతనమైనదీ, బలిష్టమైనదీ. బొంబాయి మహాసభలో అది చీలిపోతుందని బూర్జువా పత్రికలు ఊహించాయి. అలా చీలిపోవడానికి మెజారిటీ వారు ప్రయత్నించినట్లు నేనురణదివే, ఆయన పార్టీవారు ఆరోపిస్తున్నారు.నిజంగా అటువంటి జరగలేదంటే మెజారిటీసభ్యులే, వారికి నాయకత్వంవహించినవారేఅందుకు ప్రధాన కారణం.

మెజారిటీ ధోరణికి సంబంధించినవారు సంస్థనుచీల్చాలనేపుంటే, ఎ. ఐ. టి. యు. సి. మహాసభపై తమ రాజకీయాలను రుద్ది మైనారిటీని చిత్తుచేయాలనే నిశ్చయించుకొనివుంటే, సంస్థ విచ్ఛిన్నం కాకుండా ఎవ్వరూ అడ్డుకొనివుండలేరు.

తన నివేదికను సవరించడానికి, దాన్ని సూతన కార్యవర్గానికి సమర్పించడానికి ప్రధాన కార్యదర్శి అంగీకరించిన తీరుసుబట్టి, తీర్మానాలలోనూ, సంస్థ ఎన్నికలలోనూ మైనారిటీ దృక్పథానికి అవకాశమివ్వటంలోనూ ఈ విషయం స్పష్టంగా నిరూపణ అయింది.

వాస్తవా లెరుగని సవాలు

ఎ. ఐ. టి. యు. సి. లో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీవారికి మెజారిటీవున్నందువల్ల కమ్యూనిస్టు పార్టీకి చెందిన ఎ.ఐ.టి.యు.సి. అగ్రనాయకులకు ఆ సంస్థ వ్యవహారాలను నిర్వహించే హక్కు ఎలావుందో మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ జాతీయిక ప్రధాన కార్యవర్గి కొన్నాళ్ళ క్రితమే సవాలు చేశారు.

అటువంటి అవాస్తవికమైన సవాళ్ళు పి సరళం. పీపుల్స్ డెమొక్రసీలో శ్రీ రణదివే వ్యాసంలాంటి వ్యాసాలు వ్రాయడం సంభవిత ట్రేడ్‌యూనియన్ ఉద్యమ ఐక్యతకు కాని, అది ప్రజాస్వామిక పద్ధతులలో పని చేయడానికి కాని ఏమాత్రమూ తోడ్పడదు. ట్రేడ్ యూనియన్ ఉద్యమ ఐక్యతపాదించిన ప్రజాసూత్రాలను పదిలపరచి ఉద్యమాన్నిపరింత ముందుకు తీసికొనిపోవడానికి ఇది మార్గం కాదు.

ఎ. ఐ. టి. యు. సి. 27 వ మహాసభపై శ్రీ రణదివే ఉక్రోషం వెళ్ళబోశారు. కొంతమంది కమ్యూనిస్టు వర్గాలను, విద్వన్మకర వ్యక్తులను ఎదుర్కొని బొంబాయి మహాసభను జయప్రదం చేసిన వారిని శ్రీ రణదివే దిష్టిబోశారు. వారికి కాపలాదారులెవ్వరూ. ఇందుకు మరుగా ఎ. ఐ. టి. యు. సి. నిర్వర్తించిన రక్షణ విధులలో ప్రజాస్వామ్యమైన ఈ మహాసభను అభినందించడం అటువంటి కర్మ.

(న్యూఢిల్లీ నుండి)

లెనిన్ రచనలు చదువుతూ నిరాహారదీక్ష

అమెరికా చర్యలను ఖండిస్తూ స్వీడిష్ చిత్రకారునిచే

స్టాక్‌హోమ్, జూలై 11

వియత్నామ్‌లో అమెరికా దురాక్రమణ చర్యలను ఖండిస్తూ స్వీడిష్ చిత్రకారుడు స్టెన్ ఫ్రాన్సన్ గత ఎనిమిది రోజులుగా ఇక్కడ అమెరికన్ రాయబార కార్యాలయం ముందు నిరాహారదీక్ష సాగిస్తున్నాడు.

ఆయన బాగా చీకనింపి పోయాడు. విపరీతంగా చలిగాలి వీస్తున్నప్పటికీ, ఆయన ఎంతమాత్రం చలించకుండా లెనిన్ రచనలు చదువుతూ నిరాహార దీక్ష సాగిస్తున్నాడు.

కాశ్మీర్‌లో అన్నిస్థానాలకు ఐక్యవర్గం పోటీ

శ్రీనగర్, జూలై 11

వచ్చే జనరల్ ఎన్నికలలో కాశ్మీర్‌లోని అన్ని పార్లమెంటు స్థానాలకు, అసెంబ్లీ స్థానాలకు ఐక్యనాయకత్వాన పునరుద్ధరింపబడుతున్న జాతీయ మహాసభ పోటీ చేయనున్నట్లు ఆ పార్టీ ప్రతినిధి ఒకరు నేడిక్కడ తెల్పారు.

మూడు రోజులుగా జరిగిన జాతీయ మహాసభ కార్యకర్తల సదస్సు నేటితో ముగిసింది.

శాంతియుతంగా గుమిగూడే హక్కు ప్రజలకు లేకుండా ప్రభుత్వం చేయటంపట్ల తీవ్ర ఆందోళనను వ్యక్తం చేస్తూ సదస్సు ఒక తీర్మానాన్ని ఆమోదించింది.

గత రెండు సంవత్సరాలుగా వార్తా పత్రికలపైనా, వార, పక్ష తదితర పత్రికలపైనా అదుపులోవున్న నిషేధాన్ని ఎత్తివేయాలని రాష్ట్రప్రభుత్వాన్ని డిమాండు చేస్తూ మరో తీర్మానం ఆమోదింపబడింది.

వియత్నాంసమస్యపై నిర్ణయాలకు రాలేదు

శ్రీమతి ఇందిరాగాంధితో సంభాషణలపై యుగోస్లావియా అధ్యక్షుని స్పష్టీకరణ

బ్రియోని, జూలై 12

వియత్నాం సమస్యపై తానూ, భారత ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీ జరిపిన చర్చలలో ఎలాంటి నిర్దిష్టమైన నిర్ణయాలకూ రాలేదని యుగోస్లావియా అధ్యక్షుడు మార్షల్ టిటోలో నిన్న సాయంత్రం ఇక్కడ భారత-యుగోస్లావ్ పత్రికా విలేకరులతో చెప్పారు.

తమపత్రికా సమావేశానికి శ్రీమతి ఇందిరాగాంధీ సైతం హాజరయ్యారు.

వియత్నాం సంక్షోభాన్ని గురించి భారత పాత్రికేయులు అడిగిన ప్రశ్నలకు మార్షల్ టిటో సమాధానమిస్తూ వియత్నాం ప్రజల పోరాటం కొనసాగుతూండడం అత్యంత విచారకరమైన విషయమన్నారు. "వియత్నాం పట్ల మా వైఖరి అదివుండి ఒకే విధంగా వుంది. ధానిలో ఎలాంటి మార్పులేదు" అని ఆయన ప్రకటించారు.

అక్టోబరులో ఢిల్లీలో జరిగే రాష్ట్రత్రయ సమావేశంలో వియత్నాం సమస్య తిరిగి చర్చకు వస్తుందా? అన్న ప్రశ్నకు సమాధానమిస్తూ "ప్రపంచానికి తీవ్ర ఆందోళన కలిగిస్తున్న సమస్య చర్చకు రాకపోవడం కష్టం" అని అన్నారు.

శ్రీమతి ఇందిరాగాంధీ మార్షల్ టిటోలు చేసిన సంయుక్త ప్రకటనలో సైతం వియత్నాం సమస్యపై ఎలాంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు లేవు. ఈ సంక్షోభ పరిష్కారానికంటూ శ్రీమతి ఇందిరాగాంధీ చేసిన తాజా ప్రతిపాదన సైతం ఈ సంయుక్త ప్రకటనలో ప్రస్తావింపబడలేదు.

ఉత్తర వియత్నాం అభిప్రాయాన్నిబట్టి వియత్నాం సమస్యపై యుగోస్లావియా అభిప్రాయం అధారపడి వుండగలదని భావింప బడుతున్నది.

కాశ్మీర్ సమస్యగురించీ, చైనా - పాక్ పొత్తు గురించీ అడిగిన ప్రశ్నకు సమాధానం చెబుతూ భారత దేశానికి తీవ్రాందోళన కలిగిస్తున్న సమస్య దాని పొరుగున గల ఏ మిత్ర దేశానికైనా ప్రధానమైన దన్నారు. తాష్కెంట్ ఒప్పందం భారత పాక్‌లమధ్య సత్సంబంధాలకు ఉత్తమ ప్రాతిపదిక అన్న యుగోస్లావియా వైఖరి మారలేదన్నారు. ఈ ఒప్పందాన్ని చిత్తుచిత్తుగా అమలు జరిపితే భారత - పాక్ దేశాలమధ్యగల విభేదాలు శాంతియుతంగా పరిష్కారం కాగలవన్నారు.

భారతపాక్ దేశాల ఉ

కరీంనగర్, మహబూబ్ నగర్ జిల్లాలలో అతి తీవ్రమైన అనావృష్టి

కరువు ప్రాంతాలుగా ప్రకటనకు, కరువు పనులకు ప్రజానాయకులవిజ్ఞప్తి

కరీంనగర్, జూలై 10

మహబూబ్‌నగర్‌జిల్లా, కరీంనగరంజిల్లాపరిస్థితులు దినదినం తీవ్రరూపం దాలుస్తున్నాయి. గత సంవత్సరమే వర్షాభావంచేత పునాసపంటలు దెబ్బతినడం, రాబీపంటలను సేద్యపరిచిపోవడం అందరికీ తెలిసిందే. ఇంతవరకు యీ సంవత్సరం తొలకరి వర్షాలులేవు, పునాస విత్తనాలు వేయలేదు.

ఈవిషయమై కరీంనగర్‌జిల్లాకమ్యూనిస్టు నాయకులు శ్రీ సి. హెచ్. వెంకటరామారావు గారిలా ప్రకటిస్తున్నారు :

"అదనపాదజోన్ అప్పటప్పుడు ఇల్లులుపడి, విత్తనాలు వేసినా, మొలిచిన మొలకలు యెండిపోయాయి. యెరువుల తీవ్రత యెంతా కాలాన్ని మించిపోయింది. దాపుల్లో నీరు పుండటంలేదు. నాటుపశ్చుకు నీరు దొరకటం దుర్లభమైపోతున్నది, పుల్గ్రాసం చెప్పనలవి కాదు. 50, 60 రూపాయలు పెట్టినా ఒక గడ్డిబండి దొరకదు. ఆకులు, అలం వేద్దామన్నా అవి లేవాయె. ఇంకో వారం నిరోజులు యిలానే గడిస్తే, చేరాబి పశువులగతి యేమికాను! దాపులు చెట్లు చేసి నీరు సంపాదిస్తామన్నా, రైతులు ఇంజనుకు గ్యాసునూనె దొరకదు. పిచ్చు పుట్టి పరిస్థితి చెప్పనలవిగాదు.

అది రాత్రి, దినం 24 గంటల్లో 4 గంటలు కరంట్‌స్యూగా దొరకదు. దీనివల్ల వేసిన నాయపశ్చు ఎండిపోతున్నాయి. పూసం పనునైనదు దినాలు గడిచిన, తొలకరి వర్షాలైనా పడలేదు. తీవ్రమైన క్షామ పరిస్థితులు జిల్లాలో తాండవిస్తున్నాయి. పరిస్థితులు చేయాలి. ప్రభుత్వం, జిల్లా అధికార్లుకదలవలె.

1. జిల్లాను కరువు ప్రాంతంగా ప్రకటించవలెయాలి.

2. పశుగ్రాసం నిమిత్తం, తీవ్రమైన కృషిచేసి, ఇతర ప్రాంతాలనుండి యీ జిల్లాకు గడ్డి, చొప్ప రాబట్టే ప్రయత్నం చేయాలి.

3. రైతాంగానికి బావులు త్రవ్వించుటకు కర్చు నిమిత్తం సబ్సిడీ లభించేలా చూచాలి.

4. కరువుపనులు వెంటనే ప్రారంభించాలి.

5. కంట్రాక్టు రేటుపైన ఇంజన్‌కు తగినంతగ్యాసు నూనె యివ్వాలి.

6. కరెంటు వాడకందార్లకు సక్రమంగా కరెంటు లభించేట్టు చూడాలి.

7, తక్కావిత్తనాలు, పరపతిసంఘాల ఋణాల వసూళ్ళు ఆపాలి.

8. ప్రతి గ్రామపంచాయతికి ఒక చౌకడిపో పెట్టింపి బీదరైతులకు, వ్యవసాయ కార్మికులకు చౌకధాన్యం అమ్మించాలి.

9. వ్యవసాయ కార్మికులకు పనులు దొరికేటట్లు, రోడ్డుపనులు, మైనర్ ఇరిగేషన్ పనులు ఆరంభించాలి.

10. అప్పు, పరపతి, సబ్సిడీ సౌకర్యాలు కల్గించాలి.

వైద్యులు వెంటనే తీసుకోవలసిన పరిస్థితులు చేయి జారిపోగలవని హెచ్చరిస్తున్నాను."

మహబూబ్ నగర్ జిల్లాలో పరిస్థితి

మహబూబ్ నగరు జిల్లా రైతు సంఘ ప్రధాన కార్యదర్శి శ్రీ కె. గోపాలరావు క్రింది విధంగా ప్రకటన జేస్తున్నారు.

"కొల్లాపురం, నాగర్ కర్నూలు, అచ్చంపేట, వనపర్తి మొదలగు తాలూకాలలో పల్లాలు లేక రైతాంగం తల్చిబ్బు యగుచున్నది. ఇంతవరకు పడిన వానజల్లులను చూచి వేసిన పేడశెనగ, జొన్న, కొర్రవిత్తనాలు చాలవరకు మొలకెత్తనేలేదు, మొలకెత్తినవి తీవ్ర ఎండవేడిమికి మాడిపోయినవి. చెరువు, దుంటలలో నీరులేక పోవడమేగాక బావులలో నీరుకూడా మాయమైంది. పశువులకు మనుష్యులకు నీటి కరువు ఏర్పడినది. వర్షగడ్డి లేదు. గత సంవత్సరం మేత ఒక హసనంలో, అయిపోయింది. అచ్చంపేట, నాగర్‌కర్నూలు తాలూకాలైతాంగం 50 మైళ్ళ దూరం వెళ్ళి వరిగడ్డి ఇండి 15 రు. 100/- చొప్ప పెట్టిన దొరకటంలేదు. ఈ ప్రాంతంలో రైతులు తీరుగుతున్నారు. ఈతరహాలో దిన్న దినం మిక్కుటంగా తరిగి పశువుల మందుపోవిస్తున్నారంటే ఎస్థితి ఎంత దారుణంగా వుందో అర్థం చేసుకోవచ్చు.

రెండోవైపు ఆహార గింజలు, అత్యవసర వస్తువుల ధరలు వారం వారం మితిమీరిపోతున్నవి. పేదరైతులు, వ్యవసాయ కూలీలు పరిపాటులు లేక ఆకలితో బాధపడుచున్నారు. 15 రోజులుండి కొల్లాపురం తాలూకా పలు ప్రాంతాలనుండి అడవి ప్రాంతానికివెళ్ళి వందల జనంతో జూరేవదాయతీకు తెచ్చుకొని ఉపజీవనాన్ని తిని కాలక్షేపం చేస్తున్నారు. ప్రభుత్వం కన్లు మూసుకొని కూర్చున్నది. కేవలం ఆకు తినడంవల్ల చీడ పీడలు పెట్టి ఆరోగ్యానికి గురియగుచున్నారు. వారిపట్ల రోజుల క్రిందట కొల్లాపురం తాలూకా కేంద్ర వాస్తవ్యులు జంగిటి మిత్యాలు చేసినదు లక్ష కొలను ఆకలి ప్రాంతానికివెళ్ళి అక్కడి ప్రజలను పిలిచినను. ఆకలి బాధలను ప్రభుత్వం పట్టించుకొనుటలేదు.

మానవ కొరత చెప్పనలవగానుంతా వుంది. కిరోసిన్ నూనె దీపపు సీసాలో కేవలం 15 నుండి 20 రూపాయలకు అమ్మడం జరుగుతూ వుంది.

అయిల్ ఇంజన్లు నడుపుటకు అన్ని ఏరియా మానాల కొరతవల్ల ధాపుల క్రింద నాటు కూడా పోయలేదు. కల్లిడుకు తెచ్చుకొన్నా అతీగతిలేదు. దీనున్నదాపో కరెంటుసరఫరా పోనినను ఎంతెబ్బుకొని అహోరాత్రిన్నారు. కరెంటు సక్లలు అస్తవ్యస్తంగా వున్నవి. కరువుకు అవధిలేదా రోజైంది.

ఈ కరువు పరిస్థితిలోనికి ప్రజలను కాపాడటానికి ప్రభుత్వం వెంటనే అన్ని విధాలా సహాయ కార్యక్రమాలను చేపట్టాలి. మంచి నీటి ఫథకములందు పూర్తిక తీయించుటకుబ్బు పంపులను చేసుకోవాలి.

నేర్యపుధాపుల పూడికతీతకుబడుకు చెపుపు. వెంట. కాల్వల పరమ్మతులు వెంటనే మొదలు పెట్టాలి. ఎస్టిమేట్లు జరిపి పంపులకాని చెపుపు. కాల్వల పరమ్మతులు లక్షి ఆపుకరిచ్చాలి. దీన. పద్ధతులగిత ప్రజలకు సబ్సిడీ. అప్పులు విరివిగాపంపాలు చేయాలి. సమితులు, జిల్లాపరిషత్తు తమపులపై కేంద్రీకరించాలి. గింజలు సహకార సంఘాలద్వారా పెద్ద ఎత్తున సప్లయి చేయాలి. ప్రతి పంచాయతికి ఒక లౌకధాన్యం పుకాణం పెట్టి అమ్మించాలి.

చూర ప్రాంతాల నుండి పశుగ్రాసం తెప్పించి రైతులకు సప్లయిచేయాలి. జిల్లాలో మన్నరిజర్వుఅడవి ప్రాంతాలలో ఏపే, బొదాను ఉచితంగా తెచ్చుకొనుటకు అనుమతించాలి. వెంటనే అయా రేంజర్లకు తెల్పాలి. ఖాయిల్ ఇంజన్లుగల ప్రతిరైతుకు సరిపోను గ్యాసు, తదితర నూనెల కోటా నిర్ణయించి పర్మిట్లు రేషనింగ్ షాపులు అందించాలి. ఈ నాటికే కరువు పరిస్థితి భయానకంగా తయారైంది, జిల్లా ఉద్యోగులు సానిపేత వైఖరిమాని, సహాయ కార్యక్రమాలపై కేంద్రీకరించాలి. ప్రభుత్వం వెంటనే పెద్ద మొత్తాలు కేటాయించాలని విజ్ఞప్తి.

తిరువూరు తా॥కాలో విషమిస్తున్న కరువు పరిస్థితులు

తిరువూరు జూలై 11

కృష్ణాజిల్లా తిరువూరు తాలూకా పరిస్థితి గురించి కమ్యూనిస్టు నాయకులు శ్రీ సుంకర వీరభద్రరావు గారు యిలా ప్రకటించుచున్నారు :

"ప్రకృతి నేటికీ వీక్షించేపుంది. నేటి కంటే నిన్న మెరగనిదిగ్రోంది. రోజు చొప్పు వృద్ధిమినేలా మేమా లాపరించడం. ఎండు చూపుల్లా వెలిసిపోవటం జరుగుతోంది. ఆకాశంపైపు ఆత్రుతెత్తుక చూస్తున్న జనం నిరాశలో కృంగిపోతున్నారు.

మెట్టపైపులు దోయినా పునాస పరిణామాలు మాడా అడుగు తప్పుకొంది. ఇంతవరకు నీటులేక నాట్లేపోయలేదు.

పనులు లేక పస్తులుండుచున్న వారి సంఖ్య పెరుగుతోంది. దిగజారుతున్న పరిస్థితులను పరిశీలించి కరువుపనులు ప్రారంభించాలని, దొకడిపోలు తెరవాలని, పశుగ్రాసం పెట్టుదెత్తున సక్లలు చేయుంచాలని డిమాండు చేయగలం.

పేర్యపుధాపుల పూడికతీతకొరకు చెపుపు. పంట. కాల్వల పరమ్మతులు వెంటనే మొదలు పెట్టాలి. ఎస్టిమేట్లు జరిపి పంజూరుకాని చెపుపు. కాల్వల పరమ్మతులు లక్షి ఆపుకరిచ్చాలి. దీన. పద్ధతులగిత ప్రజలకు సబ్సిడీ. అప్పులు విరివిగాపంజూరు చేయాలి. సమితులు, జిల్లాపరిషత్తు తమపులపై కేంద్రీకరించాలి. గింజలు సహకార సంఘాలద్వారా పెద్ద ఎత్తున సప్లయి చేయాలి. ప్రతి పంచాయతికి ఒక లౌకధాన్యం పుకాణం పెట్టి అమ్మించాలి.

చూర ప్రాంతాల నుండి పశుగ్రాసం తెప్పించి రైతులకు సప్లయిచేయాలి. జిల్లాలో మన్నరిజర్వుఅడవి ప్రాంతాలలో ఏపే, బొదాను ఉచితంగా తెచ్చుకొనుటకు అనుమతించాలి. వెంటనే అయా రేంజర్లకు తెల్పాలి. ఖాయిల్ ఇంజన్లుగల ప్రతిరైతుకు సరిపోను గ్యాసు, తదితర నూనెల కోటా నిర్ణయించి పర్మిట్లు రేషనింగ్ షాపులు అందించాలి. ఈ నాటికే కరువు పరిస్థితి భయానకంగా తయారైంది, జిల్లా ఉద్యోగులు సానిపేత వైఖరిమాని, సహాయ కార్యక్రమాలపై కేంద్రీకరించాలి. ప్రభుత్వం వెంటనే పెద్ద మొత్తాలు కేటాయించాలని విజ్ఞప్తి.

కమ్యూనిస్టుల చొరవ వల్ల బయటపడిన 400 బస్తాల బియ్యం

కిలో బియ్యం రు. 1-50 కు పెరుగగా భరించజాలని సాలూరు ప్రజల అవస్థ

సాలూరు, జూలై 11

కిలో బియ్యం రూపాయిన్నరకు పెరగడం, అపి దొరక్కుండా పుండడంతో శ్రీకాకుళంజిల్లా సాలూరులో బియ్యానికి కటకట ఏర్పడింది ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తల చొరవమూలంగా, దాచివేయబడిన 400 బియ్యం బస్తాలు బయట పడ్డాయి.

శ్రీకాకుళంజిల్లా సాలూరు తాలూకాలో బియ్యం కిలో 1.80 అమ్ముచున్నది. అదీ అందుబాటులో అందరికీ లేదు.

1 వ తేదీన పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యకర్తల బృంద వెంకటరాజుగారు 7 రోజులలో డిపోలుతెరచి అమ్మించకపోతే వేలు మందితో నిరాహారదీక్ష చేస్తామని నోటీసులు యిచ్చారు.

కమ్యూనిస్టుపార్టీ, మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ, స్వతంత్రపార్టీ కార్యకర్తలతో ఒక కార్యనిర్వాహక కమిటీ ఏర్పడింది.

స్థానిక హోలీఏజ్, తహశీలుదారు సమక్షంలో కమ్యూనిస్టుపార్టీవారు ఒక గంటలో 400 బస్తాల ధాన్యం, బియ్యం పట్టుకొనగలిగారు. ఇందుపూరి వెంకట్రావు గోదాను సీల్ చేసి 61 బస్తాలు ఎమెర్జెన్సీయాడు సప్లయిస్టోరు మిర్‌అహ్మద్‌గారు స్వాధీనం చేసుకున్నారు, పరిశీలిస్తూనాగుతున్నది.

ఈ విధంగా బ్లాక్‌మార్కెట్‌దారులపై నిఘా వేసినందుకు నిరసనగా రెండురోజుల నుండి పట్టణములో కిరాణా దుకాణాలన్నీ మూసివేసి కమ్యూనిస్టుపార్టీ దోడీచేయడమన్నదని ఆత్రపడ ఆరోపణచేసి నిజమున్న పోలీసులను తెప్పించి బెదిరించారు.

దుకాణాలు తెరవకపోతే ప్రజలే తెరిపించవలసి వుంటుందని ప్రజలు హెచ్చరిక చేయడంతో స్థానిక సప్లయిస్టోరు వద్దకు వెళ్ళి పర్యటనలు నమ్మకపెట్టి దుకాణాలు తెరిపించారు. మూసి వేసిన పెట్టి బియ్యం అమ్మమన్నందున నిరాహార దీక్షను విరమించారు. అయినప్పటికీ కిలో రూ 1-50 కు అక్కడ కార్యకర్తలను సమీపించి, పరిశీలించి, అక్కడ ఎవరు పరిశీలించినా సంతృప్తిగా లేదు. ఇదే సమయంలో 13, 16 బస్తాలు యిచ్చినవి. వారి వద్దకు వచ్చిన కార్యకర్తలకు లేషన్ యివ్వాలని, రాత్రి 8 గంటలవరకూ క్యూలు తెరవి వుంచాలని, వాస్తవ కొరకు తీరో తెరవాలని తీర్మానాలు చేశారు. ఈ కోర్కెలు పరిశీలనలో నిరసనగా పనిచేయనందుకో తాలూకా ఆఫీసుముందు నిరాహారదీక్ష చేస్తామని తీర్మానించి పట్టణ యువజనసంఘంవారు పట్టుపట్టలో పనిచేస్తున్నారు. బియ్యందొరకక ఉలవలు పెసలు పట్టి ప్రజలు తింటున్నారు. ఇవి లేనందువలన అంటువ్యాధులు అప్పుడప్పుడు ఇప్పటికే వ్యాపించాయి. ఇప్పటికు ఇచ్చిన కిర్సనాయిల్‌కూడా ఒకప్పుడు దొరకడంగా పర్తరులు తరలిస్తున్నారు. యూనిస్టు స్టోరింగ్ డిపార్టుమెంటువారు గెలుకోన వల్లనే ఉన్నప్పటికీ, అప్పుడు ప్రమ్మకి కు. 10 లు హామీ పుచ్చుకొని పనిచేయిస్తున్నారు. కమ్యూనిస్టుపార్టీ సభలు చేస్తూ ఊరేగింపు చేయుటకు సబ్ ఇన్‌స్పెక్టరుకు తీసుకెళ్ళి స్వయంగా పరిస్థితి చూపించారు. ప్రభుత్వము కలుగజేసుకొని పరిస్థితులను చక్కజేయకపోతే ఆకలి చావులు సంభవించకమానకపోయినా, ప్రజలు తమకనుకూలమైన పరిస్థితి దాపురించవచ్చు.

కలెక్టర్ వద్దకు యస్. యస్. పి. రాయబారం

గుంటూరు, జూలై 9

పెద్ద తాలూకాలన్నీ దాదాపు తాలూకాలోని గంతలూపూడి, పల్నాడు రాయపాడు ప్రాంతాలలో వాటా గ్రామాలు వర్షాభావంతో నీటి కొరత, పశుగ్రాసము లేకుండా దాదాపు క్షామ పరిస్థితి వుంది. రసాయనిక ఎరువుల పరిస్థితి యిప్పుడు సంవత్సరంకన్నా అధ్వాన్నస్థితిలో వుంది. వ్యవసాయ సిబ్బందికాని అతీగతీ కనుగొన్నవారులేరు, పంచాయతీ సమితులలో పనిచేస్తున్న అందరికీ కనుపుకు వ్యక్తులు సరిగా అందుబాటులేదు" అన్న వక్తృత్వ పత్రంతో కలెక్టరుబహద్దరు ఎస్.ఎస్.పి. రావు రాయబారం వెళ్ళారు. దీనిలో జిల్లాపార్టీ కార్యదర్శి శ్రీ సంబాటి సుబ్బారావు, శ్రీ మెడ్డ సుబ్బారెడ్డి, శ్రీ పల్లపోలు పాలయ్యగార్లు పాల్గొన్నారు.

కలెక్టరు విషయాన్ని శ్రద్ధగావిని తగు ఏర్పాటు తీసుకుంటామన్నారు.

ఇల్లెందుతాలూకాలో కాంగ్రెస్ వారి దౌర్జన్యం

ఇల్లెందు, జూలై 11

ఇల్లెందు తాలూకా డౌనిపల్లి గ్రామ ప్రజలపై కొందరు కాంగ్రెస్ వాదులు గూండాలను పంపుచేసి దౌర్జన్య కార్యలు చేయుచూ భయపెట్టుచున్నారు. నీ విధంగా మైనా గ్రామ ప్రజలను కమ్యూనిస్టు పార్టీనుండి మారటం చేయాలనే దురుద్దేశంతో తటస్థ యిల్లెందుతాలూకా కమ్యూనిస్టుసమితి సహాయ కార్యదర్శి శ్రీ అంబటిపూడి సత్యంగారిని బయంకొరకు కమ్యూనిస్టులను అర్రెస్టు చేయించినారు. దీని జమీందార్ పైయిస్తాయి దాటుకుండా పుంటే పక్షపాతి విషయలైనారు తగు అదను చూచి కేసర నాదాయాన్నెత్తి కొనారు గూండాలతో రాత్రిపూట తుపాకి తీసుకొని జైలుకు వెళ్ళిన వాళ్లు యింకరారు. మీరందరు కాంగ్రెస్‌లో చేరండని వేనిచోటు పని పక్షపాతి భయపెట్టుచున్నారు. అందువల్లయినవారిని తన రౌడీలచే ఏమిచేయాలో అని ప్రజలు అధిప్రాయపడుచున్నారు. ప్రస్తుత కరువు నివారణకై ప్రజలందరిని కల్పించేందుకు పంజూరు అయిన రోడ్డు (రింగాల ఏమ్యూరు) కంట్రాక్టు తీసుకొని కమ్యూనిస్టు అయిన వారికి పని యివ్వమని బెదరించి పని యిచ్చుటలేదు. ఈ విధంగా పత్తికికి కొంగని ప్రజలపై తన రౌడీలచే దౌర్జన్యము చేయించ వలయునని ప్లాను లు వేయుచున్నట్లు తెలియుచున్నది. ఇట్టి పర్యలను అరికట్టి గ్రామంలో శాంతి పరిస్థితులు కల్పించవలసిందిగా పోలీసు అధికారులను తాలూకా కమ్యూనిస్టు సమితి సహాయ కార్యదర్శి శ్రీ సత్యంగారు కోరుచున్నారు.

నేలమర్రి మార్క్సిస్టు కమ్యూనిస్టులపై కాంగ్రెస్ గూండా తుపాకి కాల్పులు

12 మందికి గాయాలు; ఒకరి ప్రమాద స్థితి

హుజూర్‌నగర్, జూలై 11

నల్లగొండ జిల్లా హుజూర్‌నగర్ తాలూకా నేలమర్రి గ్రామంలో ఈ నెల 2 వ తేదీ రాత్రి మార్క్సిస్టు కమ్యూనిస్టులను, కాంగ్రెసు వారికి మధ్య పెద్ద ఘర్షణ జరిగినది. ఆ ఘర్షణలో కాంగ్రెసు గుండా పాలెపు రంగస్వామి తోటాల తుపాకి తుపాకి గింపుతో ఫలితంగా 12 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టులు గాయపడినారు. అందులో ఒక స్త్రీ కూడా వుంది. గాయపడిన వారిలో ఒకరు ప్రమాద స్థితిలో వున్నారు.

సంఘటన వివరాలు :

ఈ నెల 2 వ తేదీ రాత్రి 7.3 గంటల మధ్య గుడిపూడి గురువులు అనే కాంగ్రెస్ వ్యక్తి (ఇతడు పూర్వం నుండి మార్క్సిస్టు కమ్యూనిస్టుపార్టీ సభ్యుడు. దాదాపు నెల రోజుల క్రితం కాంగ్రెసులో చేరిపోయాడు.) మార్క్సిస్టు కమ్యూనిస్టులను బూతులుతిట్టుసాగాడు. ఆ సమయంలోనే విన్న ఒక మార్క్సిస్టు కమ్యూనిస్టువాళ్ళు అతనిని మందలించడంతో ఉభయులమధ్య వాదోపవాదాలు తీవ్రమై ఘర్షణలోకి దిగాయి. ఈ ఘర్షణంతా గ్రామం మధ్యవున్న దేవాలయంముందు వీధిలో జరగడంవలన ఉభయపక్షాలనుండి పెద్ద సంఖ్యతో కూడిన ప్రజలు కర్రలతోను, లాఠీలతోను కొట్టుకొనడం జరిగినది.

పెద్ద సంఘర్షణ ప్రారంభమైన కొలది నిముషాలలో పాలెపురంగస్వామి అనే కాంగ్రెసుగూండా తన తోటాల తుపాకితో వచ్చి మార్క్సిస్టు కమ్యూనిస్టులపై 2.3 తోటాలు కాల్చాడు. ఆ కాలుపులలో 12 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టులు గాయపడ్డారు. వారిలో ఒక స్త్రీ కూడ వున్నది. కాల్పులతిన తోటాలు నన్నగుండ్లుగల తోటాలగుటవలన ఒక్కొక్కరికి 3, 4 మొదలు 10, 15 గుండ్ల వరకు తగిలినవి. వెంటనే అనే బ్రహ్మవారికి వాతి, తొడలపైన దాదాపు 10, 15 గుండ్లు దిగిపోయి ప్రమాదస్థితిలో వున్నారు.

గాయపడిన వారినందరిని బండ్లపై వేసుకొని అతిరాత్రి మనగాల పోలీసు స్టేషనుకు తీసుకువచ్చి రిపోర్టు చేశారు. ఆ తరువాత గాయపడిన వారినందరిని నడిగూడెం ఆసుపత్రిలో చేర్చారు. డాక్టర్ పరీక్ష చేశారు. తరువాత తగిన చికిత్స సౌకర్యం కొరకని ప్రమాదపు భావించిన 5 గురిని హైదరాబాద్ ఉస్మానియా ఆసుపత్రికి ఆదున పంపించడం జరిగినది. వారిలో స్త్రీ కూడా వున్నది. మిగిలిన వారు నడిగూడెం ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

తుపాకి గుండ్ల గాయాలు తగిలిన వారు గాక కర్రల దెబ్బలు గురిమైన అనుగుడు మార్క్సిస్టు కమ్యూనిస్టులు.బదాపు గురు కాంగ్రెసు వారు కూడ నడిగూడెం ఆస్పత్రిలోనే చేర్పబడి వున్నారు.

పటన జరిగిన తెల్లవారి సూర్యోదయం వి. యస్. పి. సర్కిలాఫ్ యస్. పి. లు నేలమర్రికి వెళ్ళి పరిశీలన ప్రారంభించారు. ఇప్పటికి 13 మంది మార్క్సిస్టు కమ్యూనిస్టులను, తుపాకి కాల్పులు జరిపిన కాంగ్రెసు గుండాను అర్రెస్టు చేసి విచారణ చేయుటకు హుజూర్‌నగర్ తీసుకు వచ్చారు. తుపాకులు వారి నుండి స్వాధీనపరచినట్లు తెలుస్తున్నది.

ఘటనలో పాల్గొనినట్లుగా తెలుస్తుంది నేలమర్రి రిజర్వు పోలీసు క్యాంపును ఏర్పాటు చేసినట్లు తెలుస్తూవుంది.

ఆ రాత్రి ఘటన జరిగిన అనంతరం కాంగ్రెసువారు చేశారని ప్రక్కనున్న ఒక ఇంటిమీదపడి అత్యాచారం అనే స్త్రీని కొట్టినట్లు ఆ దే రాత్రి ఒక కాంగ్రెసు అభిమాని రైతు గడ్డివాము తగలెట్టి జరిపినట్లుతెలుస్తూ వుంది.

నేలమర్రిగ్రామం, కాంగ్రెసు వారుతో సమీపరివద్ద లైసెన్సుగల తోటాల తుపాకు లున్నట్లు. పరోక్ష 2 లైసెన్సు లేని బర్మాతుపాకు లున్నట్లు. లైసెన్సుగల 4 తుపాకులను పోలీసులు స్వాధీన పర్చుకున్నట్లు తెలుస్తూ వుంది.

(వి. సి.)

సభలు-సమావేశాలు

కృష్ణాజిల్లా యువజన సంఘ కార్యవర్గ సమావేశం 17.7.66 వ తేదీ సాయంత్రం 6 గంటలకు మిచియువారో జిల్లా కార్యాలయంలో జరుగుతుంది. సభ్యులంతా తప్పక హాజరుకావాలి.

మనుషుల రూపం మారదు

"రేపటి భవిష్యత్తులోని మానవుని రూపానికీ, యిప్పటికీ మానవుని రూపానికి యేమీ తేడా వుండబోదని ప్రఖ్యాత సోవియట్ నరపరీక్షణ శాస్త్రజ్ఞుడు మిఖైల్ గెరాసిమోవ్ అంటున్నాడు. "అంతులేని పన నక్షత్రమండలంలోకి రోదసీ యాత్రికులు వెళ్ళి వేల సంవత్సరాలు గడిచిన తర్వాత మానవులను యిప్పటి రూపంలోనే చూడగలుగుతాడు." అని 'ట్రుత్' పత్రిక విలేకరికిచ్చిన ఒక ఇంటర్వ్యూలో గెరాసిమోవ్ చెప్పాడు.

మానవజాతి పరిణామం గురించి పరిశోధనలు జరుపుతున్న గెరాసిమోవ్ ఇవాన్ టి సెరెబ్రిల్, బ్రాల్ ఫెదోర్, ఇతర ప్రముఖ ప్రాచీన వస్తువుల రూపరేఖాలను తయారు చేశారు. ఇప్పటికీ మానవుని రూపం దాదాపు 40 - 50 వేల సంవత్సరాల క్రితమే రూపొందింది అయిన అభిప్రాయ పడుతున్నారు. "ఏదో ఒక అద్భుతం సంభవించి కేలా యుగపు మనుష్యులు పనన చీమల్లో కనబడినట్లయితే వారికి పనికి ఏమీ తేడా కనబడదు" అంటున్నాడు గెరాసిమోవ్.

(టాస్)

కార్మిక నాయకుని నిరశన దీక్షా నిర్ణయం

కర్నూలు, జూలై 11

ఇటీవల కర్నూలులు సంబంధించి విద్యుత్ కలీ ఇంజనీర్ నిర్వేసిన సంధ్యలో, కర్నూలు జిల్లా ఎలక్ట్రికల్ వర్కర్సు యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీ సెలమాన్ సందర్శించి కార్మికుల కోర్కెలను వివరించడానికి ప్రయత్నించగా ఇంజనీర్‌గారు నిరాకరించగా, దానిపై యూనియన్ సమావేశమై ఇంజనీర్ అక్రమ విధానాలను తీవ్రంగా నిరసిస్తూ 14.7.66 వ తేదీన ప్రధాన కార్యదర్శి శ్రీ సెలమాన్ నిరాహార దీక్ష ప్రారంభించుటకు నిర్ణయించారు.

వియత్నాం వీర ప్రజలారా! మేము మిమ్మభినందిస్తున్నాం

అమెరికా దుర్మార్గాలను నిరసిస్తూ 5000 మందితో జరిగిన గుంటూరు సభలో వివిధపక్ష నాయకుల హామీ

వియత్నాం ప్రజల ధర్మ యుద్ధాన్ని భారత ప్రభుత్వం నిష్కర్షగా సమర్థించాలనిడిమాండ్

[విశాలాంధ్ర విలేకరి]

గుంటూరు, జూలై 11

వియత్నాంలో అమెరికన్ సామ్రాజ్యవాదుల దురాక్రమణ యుద్ధాన్ని ఖండిస్తూ గుంటూరులో నిన్న 5000 మంది ప్రజలతో గొప్ప బహిరంగసభ జరిగింది వీరు వియత్నాం ప్రజల న్యాయమైన వాంఛకే తమ సానుభూతి, సహకారాలు వుంటాయని హామీ నిస్తూ వివిధ రాజకీయ పక్షాల నాయకులు ప్రసంగించారు

నిన్న సాయంత్రం గుంటూరు గాంధీ పార్కులో వివిధ పార్టీల, ప్రజా సంఘాల ఆధ్వర్యమున 5000 మందితో బహిరంగసభ జరిగింది.

(ఈ బహిరంగ సభ వార్త ను నిన్న సంగ్రహంగా ప్రకటించాం. ఇప్పుడు పూర్తిగా నిస్తున్నాం—సం॥)

గాంధీ పార్కులో ప్రజలందరు కలిసి సంఘటనలుగా అమెరికా అధ్యక్షుడు జాన్సన్‌కు ఒక సందేశానికి ప్రేలాడదీసి సభ జరుగుటకు ముందు "అమెరికన్ సామ్రాజ్య వాదం నశించాలి." వీర వియత్నామ్ వర్ధిల్లాలి" అని ప్రజలు నినాదాలిస్తుండగా జాన్సన్ దిష్టిబొమ్మను కాల్చి వేశారు, రెండవ ప్రపంచయుద్ధానంతరం ఇటలీ ప్రజలుపాసిస్టు నియంత ముసోలినీని వరుసి, చెట్టుకు వ్రేలాడదీసిన సంఘటనను యాస్మర్యగుర్తుకు తెచ్చినవంటే అతిశయోక్తి కాదు.

పట్టణకమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీ కె. మల్లయ్య లింగంగారు ఉపన్యాసకులను, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్యగారిని వేదికపైకి ఆహ్వానించారు.

సదస్సు ప్రారంభమైన, శ్రీ వావిలాల గోపాల కృష్ణయ్య యమ్. యల్. ఎ., ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎస్. సత్యనారాయణరెడ్డి, పట్టణ ప్రముఖ న్యాయవాది శ్రీ నడింపల్లి లక్ష్మీనరసింహారావు, పట్టణ కమ్యూనిస్టుపార్టీ కార్యదర్శి, కార్మికనాయకులుబసశ్రీ కె.పుల్లయ్యలింగం, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ వై. కోటేశ్వరరావు,శ్రీ నాగం నరసింహారావు మున్నగు వారు వేదికపైనమున్నారు. ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షులు శ్రీ కె. యల్. సత్యము వచ్చారు.

ఈవిధంగా విన్నధిప్రాయములు కలిగిన, వివిధ ప్రజాసాయములుబలవేదికపైనశోభనుపై చాలా రోజులైంది. గుంటూరుప్రజలుమరొక సారి వియత్నాం ప్రజలపట్ల తమ సానుభూతిని ప్రకటించారు. ఇప్పుడు వియత్నాం ప్రజలు అమెరికా సామ్రాజ్యవాదులపై సాగిస్తున్న పోరాటం ఎంతో ఉధృతమైనదనీ, ఆ పోరాటం ఎన్నో రోజులు కొనసాగుతుందనీ, ఆ పోరాటంలో వియత్నాం ప్రజలు విజయం సాధిస్తారనీ, ఆ విజయం ఎంతో దూరంలో లేదనీ, ఆ విజయం సాధించడానికి వియత్నాం ప్రజలు ఎంతో కృషి చేస్తున్నారనీ, ఆ కృషిలో వారికి అన్ని విధాల సహాయపడడం మన కర్తవ్యమనీ, ఆ కర్తవ్యాన్ని నెరవేర్చడానికి మనం కృషి చేయాలనీ, ఆ కృషిలో మనం విజయం సాధించి తీరుతామనీ, ఆ విజయం సాధించ

రేడియో

గురువారం—జూలై 14
శక 1888 ★ ఆషాఢ 22

విజయవాడ

357.1 మీ. (840 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసారసన్నాహాలు; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తి ముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వేణువు; 7.45 సంగీత శకలం; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 ఎమ్. రాధా శ్రీహరి; 9.00 ప్రసార సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 మిడిల్‌స్కూళ్ళకు: 12.05 గానసుధ; 12.15 వార్తలు - వ్యాఖ్యలు; 12.30 హై. రిలే; 1.00 వేణువు; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా; 2.00 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 గ్రామలక్ష్మి; 6.00 ఆం. వా; 6.05 వాద్యబృందం; 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 పంట సీదులు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్యప్రకటనలు; 7.30 చతురంగం - రూపకం; 7.45 రాగం; తానం, పల్లవి; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 చిత్రతరంగిణి; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 ఆంగ్లం; 9.30 అఖిల భారత రూపక కార్యక్రమం - తెలుగు; 10.00 ఎమ్. రాధా శ్రీహరి; 10.30 ఆం. వా; 10.35 జన గణ మన - సమాప్తి.

హైద్రాబాద్ - (ఎ)

405.4 మీ. (740 కిలోసై.)

ఉదయం: 6.00 వందేమాతరం, కార్యక్రమ వివరణ; 6.10 భక్తిరంజని; 6.40 ఆం. వా; 6.45 సూక్తిముక్తావళి; 6.50 వాద్యగోష్ఠి; 7.00 తె. వా; 7.15 వి. రిలే; 7.45 సగం సంగీత్; 8.00 ఆం. వా; 8.15 హిం. వా; 8.30 వి. వలె; 9.00 సమాప్తి.

మధ్యాహ్నం: 11.45 వి. రిలే; 12.05 ప్రసార సమాప్తి.

12.30 కార్మికుల కార్యక్రమం; 1.00 శ్రీలకు (ఉర్దూ); 1.30 ఆం. వా; 1.40 చిత్ర పఠనే; 1.50 తె. వా; 2.00 వాతావరణ సూచన; 2.10 ఉ. వా; 2.20 బేగం అక్తర్; 2.30 ప్రసార సమాప్తి.

సాయంత్రం: 5.30 స్థానిక ప్రకటనలు; 5.35 వి. రిలే; 5.50 వి. రిలే; 6.00 ఆం. వా; 6.05 ప్రాం. వా. - ఉర్దూ; (హైద్రాబాద్, కడపలు మాత్రమే) 6.15 ప్రాం. వా; 6.25 ప్రస్తుతాంశం; 6.30 వ్యవసాయిక విషయాలు; 7.00 తె. వా; 7.15 దీక్ష; 7.25 ముఖ్య ప్రకటనలు; 7.30 వి. రిలే; 7.45 వి. రిలే; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.40 లలితసంగీతం; 8.55 ప్రస్తుతాంశం; 9.00 ఆం. వా; 9.15 ఉ. వా; 9.30 ఆంగ్లం; 10.00 ఖయాల్; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

హైద్రాబాద్ - (బి)

కడప

333.3 మీ. (900 కిలో సై.)

సాయంత్రం 5.30 నుండి రా॥ 10.35 వరకు శనివారములు మాత్రము

విశాఖపట్నం

322.6 మీ. (930 కిలో సై.)

సా॥ 5.30 నుండి రా॥ 9.30 వరకు

మద్రాసు - (ఎ)

39.42 మీ. (3355 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

ఉదయం: 6.0 హై. ఎ. వలె; 7.45 సమాప్తి.

49.02 మీ (6120 కిలోసై)

8.00 హై. ఎ. వలె; 9.00 సమాప్తి.

42.02 మీ. (7140 కిలో సై.)
[హైద్రాబాద్ మాత్రమే]

మధ్యాహ్నం: 11.45 హై. ఎ. వలె; 12.05 ప్రసార సమాప్తి.

12.30 హై. ఎ. వలె; 1.00 ఎ. మృదాళిని; 1.30 హై. ఎ. వలె; 2.10 క్షేత్రజ్ఞ పదాలు; 2.30 హై. ఎ. వలె; 2.30 ప్రసార సమాప్తి.

60.12 మీ. (4990 కిలో సై.)

సాయంత్రం: 5.30 హై. ఎ. వలె; 7.00 తె. వా; 7.15 హై. ఎ. వలె; 9.15 ఆంగ్లం; 9.30 హై. ఎ. వలె; 10.00 ఎ. మృదాళిని; 10.30 హై. ఎ. వలె; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

మద్రాసు - (బి)

211.3 మీ. (1420 కిలో సై)

ఉదయం: 6.00 వందేమాతరం, మంగళ గానం; 7.00 తె.వా; (193.3 మీటర్ల పైగూడా) 7.15 సంగీతమంజరి; 7.30 పన్నీరు తిరమల్లై; 8.00 ఆం. వా; 8.15 సమాప్తి.

మధ్యాహ్నము: 11.55 ప్రాంతీయ శెయిదిగళ్; 1.00 పాశ్చాత్య సంగీతం; 1.30 ఆం. వా; 1.40 హిం. వా; 1.50 తె. వా. 2.00 మహిళా మంజరి; 3.30 సమాప్తి.

(5.30 నుండి 6.40 వరకు 60.98 మీ. పైగూడా.

సాయంత్రం: 5.30 పాశ్చాత్య సంగీత ం 6.00 ఆం. వా; 6.05 ప్రాంతీయ శెయిదిగళ్; (193.3 మీటర్ల పైగూడా) 6.20 వాతావరణ సూచన, స్థానిక ప్రకటనలు; 6.40 టి. ఎస్. దాయిజ్ఞమ్మాళ్ 7.00 తె. వా; 7.15 వాద్య సంగీతం; 7.30 గీత మాలిక; 8.00 ఆంగ్ల ప్రసంగం; 8.15 ఆంజలి; 8.30 రేడియో న్యూస్‌రీల్; 8.45 వీణావాద సంగీతం; 8.55 ప్రస్తుతాంశం. 9.00 ఆం. వా; 9.15 ఆంగ్లం; 10.00 పాశ్చాత్య సంగీతం; 10.30 ఆం. వా; 10.35 వాతావరణ సూచన - జన గణ మన - ప్రసార సమాప్తి.

నయా వలసవిధానానికి మారు పేరయిన 'అమెరికన్ ఫౌండేషన్': దాని పూర్వ చరిత్ర

ఈ శతాబ్దారంభం నుండి జరుగుతున్న హద్దులను (1917 రష్యా విప్లవం తరువాత జరిగిన సంఘటనలు) పరిశీలిస్తే, ప్రపంచంలో సోషలిజానికి, పెట్టుబడిదారీ విధానానికి మధ్య తీవ్రమైన పోరాటాలు సాగుతున్నాయని, విజయాలు మాత్రం సోషలిజంవే ననేది వాస్తవం. అందుచేత ఈ యుగం పెట్టుబడిదారీ విధానాన్నుండి సోషలిజానికి పరివర్తనదైనదే యుగంఅని, జాతీయ విముక్తి పుట్టలూ ప్రజ్వరిల్లి ప్రపంచంలో వలస విధానం రద్దయు, స్వతంత్ర రాజ్యాలు ఏర్పడే యుగం అని, రెండు శక్తుల ఘాటికి సామ్రాజ్యవాదం విచ్ఛిన్నంఅయ్యే యుగం అని, చరిత్రను లౌకిక దృష్టితో పరిశీలిస్తే తెలిసే సత్యమిది. ఈ వాస్తవాన్ని చూడ నిరాకరిస్తూ వర్తిత గమనానికి ఎదురు నిలవాలని, సామ్రాజ్యవాదం విచ్ఛిన్నమై సోషలిజానికి పరివర్తన తమ చేజేతులా జరగకూడదని సామ్రాజ్యవాద దేశాలు ఆశించాయి, ఆశిస్తున్నాయి, కాని కొరియా మొదలు కొని వియత్నాంవరకు జరుగుతున్న ఘటనలు వారి ఆశలను అడియాసలు చేశాయి. ప్రపంచంలో వారి స్థానం, పట్టు రోజురోజుకు వదలిపోతూంది.

సోషలిస్టు శిబిరం ప్రపంచంలో ఒక నిర్ణయాత్మక శక్తిగారూపొందడం, దానిఅండతో విముక్తి ఉద్యమాలు తీవ్రమై స్వతంత్ర రాజ్యావతరణ వేగంగా జరుగుతోంది. ప్రపంచంలో పెట్టుబడిదారుల మార్కెట్ కుదించుకుపోతూంది. ప్రపంచ పెట్టుబడిదారీ వ్యవస్థ తీవ్రమైన సంక్షోభానికి గురైంది. అందుచేత పెట్టుబడిదారీ దేశాలు, నూతనంగా స్వతంత్రం పొందిన దేశాలలో తమ పట్టు కొలగిస్తోతే, పెట్టుబడిదారీవిధానానికిసామ్రాజ్యవాదానికి నాశనం తప్పదని గుర్తించాయి. అందుచేతనే సామ్రాజ్యవాద దేశాలు నూతనంగా స్వతంత్రం పొందిన దేశాలపై ఏదో విధంగా తమ పట్టును అట్టిపెట్టుకోవాలని అనుకుంటున్నాయి. ఆ పట్టు సంపాదించడానికి సైనిక కూటాలు, వాయిస్ ఆఫ్ అమెరికా, అమెరికన్ ఫౌండేషన్ వంటి కుట్రలతోకూడినఆయుధాలనుప్రయోగిస్తూన్నవి

సామ్రాజ్యవాదులకు భారత దేశంయొక్క ఆవశ్యకత

మన దేశం ఆసియాలో రెండవ పెద్ద దేశం. పెద్దదైన చైనా సోషలిస్టు దేశం అయినది. ఇక రెండో పెద్దదేశమైన భారత దేశం సోషలిజమే తన లక్ష్యం అని చెప్పుకొంటూంది.

శ్రీ డి. వి. వి. ఎస్. వర్మ
ఆం॥ప్ర॥విద్యార్థి ఫెడరేషన్‌కార్యవర్గసభ్యుడు

ఈ దేశంలో ప్రధాన పార్టీలన్నీ సోషలిజాన్నే తమ లక్ష్యంగా వుంచుకొన్నాయి. చెప్పేదానికోతేలూన్నప్పటికీ ఈదేశంకూడా సోషలిజానికిపయనిస్తేఅనియాలోపూర్తిగానూ ప్రపంచంలో చాలా భాగం సోషలిజానికి పరివర్తన చెందినట్లే. ఇది సామ్రాజ్యవాదులకు కంటగింపైన పరిణామం. ఈ మార్పే జరిగితే ప్రపంచంలో సామ్రాజ్యవాదం పూర్తిగా నాశనమైనట్లేనని వారూహించుకుంటున్నారు. దీన్ని ఏదో విధంగా అవకాశపోతే తమకు శృంగభంగం జరుగుతుందని వూహించి, అదనుకోసం వేచి చూస్తూ దొరికినప్పుడల్లా తమకున్న (పైన చెప్పబడ్డ) ఆయుధాలను వాడుకుంటున్నారు.

సామ్రాజ్యవాదుల ఆయుధాల ప్రయోగం

1962 లో చైనాతో యుద్ధం జరుగుతున్నప్పుడు, సామ్రాజ్యవాదులకు అవకాశం చిక్కింది. కారణం మనం ఆనాడు ఆయుధాలను అమెరికా నుండి కొనుక్కోవలసిన స్థితిలో వున్నాం. ఈ అదను కనిపెట్టి, భారత దేశాన్ని అమెరికా సైనికకూటంలో చేర్చాలని వాయిస్ ఆఫ్ అమెరికా మన మనపై దుష్ప్రచారం అమెరికా యత్నించింది. కాపో దేశంలో దానివల్ల తీవ్రమయిన వ్యతిరేకత, ప్రతిఘటనలద్వారాను, సభల ద్వారాను వ్యక్తమైంది. మన మూల విధానాలతో విరిబేంచే అమెరికా వాయిస్‌ను భారతదేశంనుండి ఇష్టమొచ్చినట్లు వాడుకోరాదని, మన స్వతంత్ర ఆర్థిక వ్యవస్థకు నిజమైన సాయం చేస్తున్న సోషలిస్టు శిబిరానికి వ్యతిరేకంగా భారత్‌నుండి అమెరికా సాగించే ప్రచారమంతు స్వస్తిచెప్పాలని ప్రజావాహిని కోరడంతో, ఆ సామ్రాజ్యవాదులు చేసిన ప్రయత్నం విఫలమైంది.

తరువాత, పాకిస్తాన్‌తోయుద్ధం జరిగింది. పంపుతున్న ఆయుధ సహాయాన్ని ఒక్కసారిగా ఆపేసింది అమెరికా. ఎందుచేత నంటే కొద్ది రోజులు యుద్ధం చేసే టప్పటికి భారత దేశానికి ఆయుధాలు అయిపోతాయని, లేదా, పాక్ దగ్గరున్న అమెరికా ఆయుధాలు చేతగైన భారత్‌కు దొరుకుతాయని అనుకుంది. అలా జరిగితే భారత్ అమెరికా దగ్గరకు వచ్చి ఎలాగైనా సంధి కుదర్చమని అడిగే పరిస్థితి వస్తుందని, అప్పుడు కాశ్మీర్‌ను పాక్‌ఆంటగట్టి, తర్వాత దానిని తమ ఆజ్ఞానుసారంగా మార్చుకొని, దాన్ని సోషలిస్టు శిబిరానికి వ్యతిరేకంగా మార్చాలని ఆశించింది. కాని కథ అడ్డం తిరిగింది.

ఇన్ని ప్రయత్నాలు ఎల్లకాలం సాగుతున్నప్పటికీ, అవి ఫలించకపోతున్నప్పటికీ వాటి అనంతృప్తి చెందలేదు. మన దేశంపై మరొక ఆయుధాన్ని విసిరారు. అదే అమెరికన్ ఫౌండేషన్. దీనిని మన ప్రభుత్వం ఆహ్వానించింది. సామ్రాజ్యవాదుల ఒత్తిడికి తలొగ్గింది.

అమెరికన్ ఫౌండేషన్

భారతదేశంలో సాంకేతిక విద్య నామ మాత్రంగానే వుంది. మన విద్యా విధానం, ఏనాటో మెకాలే సృష్టించిన బానిస విద్యావిధానం. ఈ బానిస విద్యా విధానం రద్దు కావాలని ఆందోళన జరుగుతున్న తరుణంలో, వున్నకాస్తసాంకేతిక విద్య ఈ అమెరికన్ ఫౌండేషన్‌ద్వారా సామ్రాజ్యవాదుల పరం కావడంతో, విద్యార్థులు, ప్రగతిశీలశక్తులు తీవ్రంగా ఆందోళన పడుతున్నారు.

ఇటీవల మన ప్రధాని అమెరికా పర్యటనకు వెళ్ళినప్పుడు, అదనుకోసం వొంచి వున్న సామ్రాజ్యవాదులు యీ బ్రహ్మాండమైన సహాయాన్ని మనకందించారు. దానికి ప్రధాని అమితానందం చెందారు.

అమెరికన్ ఫౌండేషన్ క్రింద 150 కోట్ల రూపాయలను అంటే సుమారు 30 కోట్ల డాలర్లను (రూపాయి విలువ తగ్గింపకపూర్వం. ఇప్పుడైతే 19 కోట్ల డాలర్లే) పెట్టుబడి పెట్టవలసినట్లు ప్రకటించారు. ఈ పెట్టుబడినుండి వచ్చే వడ్డీ సుమారు 9 కోట్ల రూపాయలను అది విద్యకోసం ఖర్చు చేస్తుంది. ఈ ధనం కూడా ఎక్కడిదోకాదు. అమెరికా తన పి. యల్- 480 పథకం ద్వారా ఇండియాలోకూడబెట్టుకొన్నసొమ్ములో పదవ వంతు మాత్రమే ఈ పథకానికి వినియోగిస్తున్నది. ఏ పి. యల్- 480 భారత దేశంలో ద్రవ్యోల్బణానికి కారణమై(ఇప్పటి రూపాయి విలువతగ్గింపుకూడా) దేశ స్వతంత్ర ఆర్థిక వ్యవస్థను ముప్పుతెచ్చి, దేశ భవిష్యత్‌పై దాడికి పూనుకుంటో ఆ పి. ఎల్. 480 నిధులనే ఉరితాడుతో భారత సాంకేతిక విద్య యొక్క తంతం నుల మాలని అమెరికా ప్రయత్నిస్తున్నది. ఈ ఫౌండేషన్ నెలకొల్పే యు. జి. సి. 9 కోట్లు ఖర్చుపెడుతుండగా, మన యు. జి. సి. సుమారు 4 కోట్ల 80 లక్షలు మాత్రమే అంటే, మనకంటే రెట్టింపు ధనాన్ని వినియోగిస్తూంది. దీనిని బట్టి భవిష్యత్‌లో సాంకేతిక విద్యపై మన యు. జి. సి. కున్న పట్టుకంటే, అజమాయిషీకంటె అమెరికన్ ఫౌండేషన్‌ద్వారా ఏర్పడ్డ యు.జి.సికిరెట్టింపు పట్టువుంటుంది. దేశపురోభివృద్ధికి ప్రముఖ కారకులైన సాంకేతిక మేధావులపై అమెరికన్ ఫౌండేషన్ పెత్తనం నిరాఘాటంగా సాగుతుంది. వీరు పెత్తనం తీసుకోవడంతో సరిపెట్టుకోరు. తమ లక్ష్యాలు పూర్తిగా నెరవేర్చుకోవానికి దాన్ని అన్నివిధాలా వాడుకొంటారు. మన మేధావి వర్గాలపై తమ బూజుపట్టి, సంకోచస్థితిలో వున్న అభివృద్ధి నిరోధక సైద్ధాంతిక విధానాన్ని భారత మేధావివర్గంపై రుద్ది తద్వారా తమ అనుకూల శక్తులను భారత దేశంలో తయారుచేసుకోడానికి, భారత దేశాన్ని సామ్రాజ్యవాదపు పూలిలోకి లాగడానికి ఈ ఫౌండేషన్‌ను వుపయోగించుకుంటారు. ఈ ఫౌండేషన్ ద్వారా పనిచేసే యూనివర్శిటీలను తమ గూఢచారికాఖగానో, లేక తమ గూఢచారికాఖకు సమాచారశాఖగానో తీర్చిదిద్దుకుంటారు.

విద్యార్థుల, విద్యావేత్తల, ప్రగతి శీలశక్తుల కర్తవ్యం

మన విద్యా విధానం అమెరికన్ సామ్రాజ్యవాదుల వుచ్చులో చిక్కింది. ఉచ్చులోవున్న ఎరను (సహాయం) చూస్తూ ఆనందిస్తూంది. భారత ప్రభుత్వం ఉచ్చును బేదేంతడం. ఎరద్వారా సామ్రాజ్యవాదులు వేసిన ఎత్తును బట్టబయలు చేయడమే నేడు విద్యార్థుల ముందు, విద్యావేత్తల ముందు, ప్రగతిశీల శక్తుల ముందు వున్నతక్షణ కర్తవ్యం. ప్రపంచ ప్రజలకు శాంతి కి ప్రజల శత్రువైన సామ్రాజ్యవాదం మన విద్యావిధానంపై తిష్టవేసింది. దానిని పారద్రోలడమే నేటి విద్యార్థుల కర్తవ్యం. కర్తవ్య నిర్వహణలో ఆస్యం జరిగితే భారతదానికి తీరనిద్రోహం చేసినవారమే కాక, చేజేతులా సామ్రాజ్యవాదాన్ని ఆహ్వానించామన్న అపకీర్తి నేటి విద్యార్థులదే!

కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగ సంఘాల సమన్వయ కమిటీ

విశాఖపట్నం, జూలై 9

విశాఖపట్నంలోని కేంద్ర ప్రభుత్వోద్యోగుల (రైల్వే, తంతి తపాలా వగైరా శాఖల్లో కేంద్రం అజమాయిషీలోని పరిశ్రమలు కార్పొరేషన్‌లు, పోస్టుట్రస్టు డాక్ లేబర్‌బోర్డు హిందూస్థాన్ నౌకానిర్మాణ కేంద్రం, వ్యాపారులు మొదలగు వాటిలోని ప్రభుత్వోద్యోగుల సంఘాల సమన్వయ కమిటీ యేర్పడుటకు నిర్ణయించి, ఆగ్నేయ రైల్వేమెన్సు యూనియన్ ప్రతినిధి శ్రీ కె. యస్. మూర్తిగారిని కన్వీనరుగా యెన్నుకోవడమయింది.

విశాఖపట్నంలో యీ తరహా ప్రభుత్వోద్యోగులను యెక్కడయ్యే ఉమ్మడి సమస్యల పరిష్కారం పరిష్కారాలను ఉమ్మడి కార్యాచరణను చూపించుటకు యీ సమన్వయ కమిటీ యొక్క కార్యత.

రాజ్యసభ సభ్యులు, ప్రముఖ కార్మిక నాయకులు, ఎ. పి. టి. యు సి ఉపాధ్యక్షులు అయిన శ్రీ యం. టి. భక్తంగారి ఆధ్వర్యంపై యూనిటు 1 వ రెడీస్ వార్కర్. ఫిట్టర్ వర్కర్స్ యూనియన్ కార్యాలయంలో సమావేశమై యీ నిర్ణయం చేశారు. ఈ సమావేశానికి శ్రీ విష్ణు సోదయాలు (కాసనసంపంధి సభ్యులు), శ్రీ టి. వాసుదేవరావు (జ్యాంకు ఉద్యోగుల సంఘాల సమన్వయ కమిటీ కన్వీనరు) శ్రీ కె. ఎస్. మూర్తి, శ్రీ జి. యస్ బెనర్జీ, శ్రీ ఆర్. ఎం. రావు, శ్రీ టి వి. ఎస్. మూర్తి (ఆగ్నేయ రైల్వేమెన్సు యూనియన్) శ్రీ జగన్నాథరావు (హిందూస్థాన్ నౌకా నిర్మాణ కేంద్ర స్టాఫ్ అసోసియేషన్). శ్రీ కె. వళ్ళంరాజు (రైల్వే మెయిల్ సర్వీసు క్లాసు III యూనియన్) శ్రీ యం. భక్తమూర్తిశర్మ (పోర్టర్, డాక్టు వర్కర్స్ యూనియన్) మొదలగు వారు హాజరైనారు.

సమన్వయ కమిటీ నిర్మాణ రూపాన్ని గురించి, ఇతర ఉమ్మడి సమస్యల్ని గూర్చి చర్చించడానికి తిరిగి ప్రతినిధుల సమావేశం ఈ నెల 17 వ తేదీన ఆగ్నేయ రైల్వేమెన్స్ యూనియన్ కార్యాలయంలో జరుపుటకు హామా తీర్మానించారు.

ఆంధ్ర రచయితలకు లక్ష్మీరంజనం వినతి

రచయితల సహకార సంఘంలో చేరవలసిందిగా

హైదరాబాద్, జూలై 10

ఆంధ్రరచయితల సహకార సంఘంలో ఆంధ్రప్రదేశ్‌లోని యావన్మంది రచయితలు సభ్యులుగాచేరి, తమ రచనలను యీ సంస్థద్వారా వెలుగులోనికితెచ్చి ఆంధ్ర ప్రజలకు ఉత్తమ సాహిత్యం అందజేయుటకు తోడ్పడవలసిందిగా సంఘాధ్యక్షులు శ్రీ బందవల్లి లక్ష్మీరంజనం, కార్యదర్శి శ్రీ తెలుగుచెర్ల రంగాచార్యులు ఒక విజ్ఞప్తి చేశారు.

ఇంకా క్రింది విధంగా తెలియజేశారు:

ఆంధ్ర రచయితల సహకార సంఘము హైదరాబాదు నగరమున 9-11-1962 నాడు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ సహకార శాసనము క్రింద (నెం. 172) రిజిష్టరు చేయబడినది. ఈ సంస్థ కార్యక్షేత్రము ఆంధ్రప్రదేశ మంతటికిని పరిధ్యాప్తమైయున్నది. దేశమున పెక్కు వృత్తులవారు సహకారసంఘములను నెలకొల్పుకొని అభ్యుదయము నందుచున్నారు. రచయితలకు మాత్రము అట్టిసంస్థ ఒక్క కేరళలో దప్ప మరెచ్చటను లేకుండుట లోపముగా భావింపబడుచుండెను, ప్రముఖ వాఙ్మయ సేవకులును అగు డా॥ బూర్గుల రామకృష్ణరావు వంటలు గారు ఆంధ్ర ప్రదేశమున గూడ రచయితల సహకార సంఘ స్థాపన ఎంతేని అవసరము అని హైదరాబాదులో జరిగిన మొదటి అఖిల భారత తెలుగు రచయితల మహాసభ అధ్యక్షకీరము నుండి ఉద్బోధించిరి. తత్ఫలితముగా ఈ సంస్థ యేర్పడినది.

ఆంధ్రరచయితలు తమలో తాము సహకరించుకొనుచు, తమ రచనలను ప్రకటించుకొనుటయు, తద్వారా అఖిలాంధ్ర ప్రజలకు ఉత్తమ వాఙ్మయమును అందించి సేవ చేయుటయును యీ సంస్థ లక్ష్యములు. తెలుగు, సంస్కృతము, ఆంగ్లము, హిందీ ఉర్దూ అను నీ యైదు భాషలలోను గ్రంథములు వ్రాయించి ప్రకటించుట యీ సంస్థ కార్యక్రమమున ప్రధాన విషయము. సమర్థమైన ఒక పుస్తకాలయము, ఒక ప్రచార శాఖ, ఒక గ్రంథ విక్రయశాలయు ఈ సంస్థ అంగములుగా త్వరలో నెలకొల్పబడనున్నవి.

ఆంధ్రప్రదేశ్ సహకార శాఖామాత్యులు శ్రీ తోట రామస్వామిగారు ఈ సంస్థ ప్రాముఖ్యమును, ప్రయోజనము గుర్తించి, ఆంధ్రప్రదేశ ప్రభుత్వము వారిచే ముద్రవేయు చేల బస్తు వందల రూపాయలు వాటా ధనముగా ఇప్పించి సంస్థకు స్థిరత్వము కల్పించుట ఆంధ్ర రచయితలోకము ఆనందింపదగియున్నది. ప్రారంభదశయందు సంస్థ నిర్వహణ వ్యయములకు గూడ కొంతసహాయము ప్రభుత్వమునుండి లభించినది. ఇందులకై ఈ సహకార సంఘము వారు ప్రభుత్వం వారికిని, సహకారశాఖ మాత్యులకును కృతజ్ఞులైనయున్నారు.

సంఘమునందు సభ్యత్వమునకై ప్రతి సభ్యుడును వాటాధనము క్రింద వాటా ఒక్కంటికి నూరురూపాయలు చొప్పునను, ప్రవేశరుసుము అయిదు రూపాయలును చెల్లింపవలయును. ఒకసభ్యుడు ఏబదివాటాల వరకు తీసికొనవచ్చును.

ఇప్పటికే దాదాపుగా ఏబదిమంది ప్రముఖ రచయితలు ఈ సంస్థలో సభ్యులుగా చేరినారు. మరికొందరు త్వరలో చేరుటకు మాట యిచ్చియున్నారు. కావున వుజ్జ్వల భవిష్యత్తుగల ఈ సంస్థలో తాము సభ్యులుగా జేరి సంస్థకును, తమకును పుష్టిని, తుష్టిని నచకూర్చవలసినదిగా సహృదయులగు ఆంధ్ర రచయిత లందరిని అభ్యర్థించుచున్నాము.

అధికారుల దౌర్జన్యం వల్ల బలిమెల ప్రాజెక్టులో కార్మికుల సమ్మె ఆరంభం

విజయవాడ, జూలై 11

బలిమెల డామ్ ప్రాజెక్టు నిర్మాణం ప్రారంభమై దాదాపు 5 సంవత్సరాలు జరుగుతూంది. కాని ఇంజనీర్ల అసమర్థత, లంచగొండితనం, అవినీతి, బంధుప్రీతి మొదలైన అక్రమాల చేతను, కార్మికులు యెత ఇంజనీర్లు వహించే కార్మిక వ్యతిరేక దృక్పథంచేతను, కార్మికులకు కార్మికచట్టాల ద్వారాను, జీ. వోలద్వారాను, సంక్రమించిన కనీస హక్కులనుకూడా ఇవ్వకుండాత్రొక్కిపట్టి అనేక ఇబ్బందులకు, ఇక్కట్లకు లోను చేస్తున్నారు.

పౌర హక్కులనుకూడ నేలరాచే ఫైరీ సవలంబించుచూ ఈ అయిదు సంవత్సరాల్లో జరిగినదని మాత్రం 4 వంతుకూడ ఉండదండే అతిశయోక్తి కాదేమో! అయితేప్రాజెక్టు నిర్మాణానికై మంజూరు కాబడిన డబ్బు మాత్రం హారతి కర్పూరంలా కరిగిపోతూనే వుంది. ఇంత కాలమయినను కార్మికులకు, గృహవసతిగాని, నీటివసతిగాని సరైన విధంగా జరుగుటలేదంటే ప్రాజెక్టు చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు నిరంకుశ వైఖరి సులభంగా అర్థమవుతుంది.

ఈ విధానాలను, అక్రమాలను అన్యాయాలను, కుల మత తత్వాలను అరికట్టి తమ న్యాయమైన కనీస కోర్కెలు సాధించుకొనేందుకై కార్మికులంతా ఏకమై ఒకబలీయమైన సంఘాన్ని స్థాపించుకొని దీనికి నాయకులుగా శ్రీ వీరూప్రసాద్ పట్నాయక్, శ్రీ త్రినాథ్‌రథోగార్లను ఎన్నుకొని తమహక్కుల సాధనకై ఉద్యమించారు. ప్రాజెక్టు చీఫ్ ఇంజనీరు నాయకత్వాన మిగతా ఇంజనీర్లు సాగించే అన్యాయాలను అక్రమాలను అరికట్టే దృఢనిశ్చయంతో నిలబడ్డారు.

ఈ కార్మిక బహుళత, దృఢదీక్షను ఏవిధంగానైనా విచ్ఛిన్నం చేయాలని చూస్తున్నారు. కార్మికులను రెచ్చగొట్టి వారిని అనేక బాధలకు లోనుచేయాలని తలంచి తన అధిక తెలివిని ప్రదర్శించి, ప్రాజెక్టుపని అయిపోయిచగిగాన బర్తరఫ్ చేస్తున్నామని తెలిపే నోటీసులు కార్మికులను అందజేస్తూ 1-7-66 నుండి కార్మికులను బర్తరఫ్ చేశారు.

కార్మిక నాయకులు ఎంతో సహనంతోను ఓర్పుతోను చీఫ్‌కన్ స్ట్రక్షన్ ఇంజనీరుతో సంప్రతింప సిద్ధపడ్డారు, కాని నిష్ఫలం.

విధిలేక కార్మిక బర్తరఫ్‌లకు వ్యతిరేకంగానుపన్యాసాలు, జి.వో.లను అమలు జరిపించుకొనేందుకుగాను 5-7-66 నుండి శాంతియుతంగా సమ్మె మొదలయింది.

ఈ విషయం అధికారులకు తెలియవర్చబడింది. అసిస్టెంటు లేబరుకమిషనరు జూలై 4 న సాయంత్రం తన్ను కలుసుకోవల్సిందిగాను, సంప్రతింపుల్లో పాల్గొనవలసిందిగాను కార్మిక నాయకులకు కబురుపెట్టి పిలిపించి శ్రీ వీరూ ప్రసాద్ పట్నాయక్, త్రినాథ్ రథోలను పోలీసులచే అరెస్టు చేయించారు.

తమకు జరుగుతున్న అక్రమాలకు, అన్యాయాలకు, అధికారుల దుర్మార్గవుదాడిని త్రిప్పికొట్టేందుకై, తమ ప్రియతమ నాయకులను విడిపించుకొనేందుకై, కార్మికద్రోహ, మోసగాడు, యజమానుల తొత్తైన అసిస్టెంటులేబరు కమీషనరుపైఖరిని ఖండించేందుకై, చీఫ్ కన్‌స్ట్రక్షన్ ఇంజనీరు కార్మిక వ్యతిరేక వైఖరిని నిరసించేందుకై జూలై 5 న సుమారు అయిదువేలమందితో ప్రహ్మాండమైన ప్రదర్శన జరుపబడింది.

అనంతరం పర్మనెంటు కాలనీలో 8 వేల మందితో గొప్ప బహిరంగసభ జరుపబడింది. సభలో పై నాయకులు తెలుగు, ఒరియా, హిందీ. మళయాళం భాషలలో స్ఫురించేటట్టు వ్యతిరేకంగా. ఇంజనీర్ల దృక్పథానికి వ్యతిరేకంగా, ప్రభుత్వపు వైఖరికి వ్యతిరేకంగా, ప్రసంగించారు.

తరువాత ఈ క్రింది కోర్కెలు సాధించుకొనేవరకు దృఢ దీక్షతోను, ఐక్యతతోను, ఎంతటి కష్టాలనైనా ఎదుర్కొంటూ శాంతియుతంగా, ఎంత కాలమైనా సమ్మె చేయ తీర్మానించారు. జైల్లో పెట్టబడిన నాయకులకు ప్రత్యామ్నాయంగా పని చేసేందుకై కామ్రేడ్ హరిహరపాత్రోను అక్కడకుపంపిన ప్రభాకరన్‌ను సెక్రటరీగాను ఏకగ్రీవంగా ఎన్నుకొన్నారు.

1. బర్తరఫ్ చేయబడిన కార్మికులందరకు తిరిగి, వెంటనే పనుల్లో ప్రవేశపెట్టాలి. (2) అక్రమంగా ఆరెస్టు చేయబడిన కార్మిక నాయకులను తక్షణం విడిచిపెట్టాలి. (3) ఇంకా కార్మికనాయకులపై జారీ చేయబడిన అరెస్టు వారంట్లను రద్దు చేయాలి. (4) బోనస్సుంగా ఇళ్ళను ఇండి వెళ్ళగొట్టబడిన కార్మికులను తిరిగి వారివారి గృహాల్లో ప్రవేశమివ్వాలి. (5) కార్మిక చట్టాలను, జీవోలను అమలుజరపాలి.

కల్తీ వ్యాపారికి జరిమానా, శిక్ష

చిలకలూరిపేట, జూలై 11

సర్వరావు పేట తాలూకా, చిలకలూరిపేట వాస్తవ్యులు యక్కల కోటేశ్వరరావు అనే కిరాణా వ్యాపార్లకు కేసరిదాల్ పిండిని శనగపిండిగా అమ్ముతున్నందుకు మునిసిపల్ హెల్త్ ఇన్‌స్పెక్టరు జి. వి. వెంకట్రావుగారు సర్వరావుపేట అడిషనల్ మునసబ్ మేజస్ట్రేటు కోర్టులో కేసుపెట్టగా 9 మాసములు జైలుశిక్ష, రు 200 లు జరిమానా విధింపబడింది. జరిమానా చెల్లింపనియెడల మరొక మూడు మాసములు జైలుశిక్ష విధింపబడింది.

గుంటూరుజిల్లా తాడేపల్లి 'బోధిజ్ఞాన' నిర్మాణానికి వందాయతీ అధ్యక్షులు శ్రీ మేకా అపారావెడ్డిగారు జూలై 7 న శంకుస్థాపన చేశారు. తరువాత జరిగిన బహిరంగ సభకు ఉపసర్పంచ్ శ్రీ కనకయ్య అధ్యక్షత వహించారు.

గుంటూరు సభ

(2 వ పేజీ తరువాయి)

గాంధీకి ఏ ఇబ్బంది కానవచ్చిందో అహింసా బ్రహ్మానందరెడ్డిగారికి ఆ ఇబ్బందే కానవచ్చి లాఠీచార్జి జరిగితే జరవలేదనే అబద్ధాలను పూనుకుంటున్నారని అన్నారు.

మన ప్రభుత్వ దిగజారుడు విధానాలను వ్యతిరేకంగా పోరాడవలసిన అవసరాన్ని గురించి చెబుతూ అమెరికన్ ఒత్తిడి మనపై నుండి పోవాలంటే, మన స్వాతంత్ర్యాన్ని కాపాడుకోవాలనుకుంటే, సోషలిజం కావాలంటే మన సంఘటితపరచి బలంగా పోరాడాలని విజ్ఞప్తి చేశారు.

ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ యూనియన్ కాంగ్రెసు అధ్యక్షులు, మార్క్సిస్టుపార్టీ నాయకులు శ్రీ కె. యల్. నరసింహంగారు మాట్లాడుటకు లేవగానే హోటల్ వర్కర్సు యూనియన్ కార్యకర్తలు ఆయనకు పూలమాలలు వేశారు.

శ్రీ నరసింహంగారు తమ పుస్తకాన్ని కొనసాగించుకూ ఈ సభ ప్రభుత్వ వైఖరి,

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్

ప్రకటన నెం (9) 1966

(గ్రూపు IV సర్వీసెస్ (ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయిదు) ఎగ్జామినేషన్. 1966

ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడీషియల్ మినిస్టీరియల్ సెక్రటేరియట్ ట్రెజరీ, అకౌంట్స్ సబార్డినేట్ సర్వీసెస్‌లో ఉద్యోగముల రిక్రూట్‌మెంటు.

ఈ దిగువ ఉదహరించిన ఉద్యోగాలకు సరాసరి రిక్రూట్‌మెంటు చేయవలసినదుగాను 1966 లో ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీసు కమిషన్ నిర్వహించే పోటీ పరీక్షకు ఎస్. ఎస్. ఎల్. సి. స్థాయిదుగల అభ్యర్థులనుండి దరఖాస్తులు కోరబడ్డినవి.

(I) లోయర్ డివిజన్ క్లర్క్స్: ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడీషియల్ మినిస్టీరియల్ సర్వీసెస్.

లోయర్ డివిజన్ అకౌంటెంట్స్: ఆంధ్రప్రదేశ్ ట్రెజరీ, అకౌంట్స్ సబార్డినేట్ సర్వీస్.

(a) సెక్యూరిటీ డిపాజిట్ అవసరమైనది మరియు

(b) సెక్యూరిటీ డిపాజిట్ అవసరం లేనిది

(II) టైపిస్ట్స్, స్టెనోటైపిస్ట్స్: ఆంధ్రప్రదేశ్ మినిస్టీరియల్, జుడీషియల్ మినిస్టీరియల్, సెక్రటేరియట్ సర్వీసెస్.

వయస్సు: 1-7-1966నాటికి 17 సంవత్సరాలు నిండివుండాలి. 25 సంవత్సరాలు దాటివుండకూడదు. షెడ్యూల్డ్ కులములు, షెడ్యూల్డ్ జాతులు, ఏజెన్సీ ప్రాంతాలలోని ఆదివాసి తెగవారికి వయస్సు విషయంలో 5 సంవత్సరాలు సడలింపబడును.

అర్హతలు: కాలేజీలో చేయుటకు అర్హతతో ఎస్. ఎస్. ఎల్. సి లో గాని హైర్. ఎస్. సి. లో గాని, హైర్. ఎస్. ఎల్. సి. గత హైదరాబాద్ స్టేట్‌లోగల కోర్సు - క్లాస్ I లేక క్లాస్ II లేక క్లాస్ III లో (ఏడీ భాగాలలో కాకుండా మొత్తం)లో గాని. లేదా మద్రాస్, ఆంధ్రా, ఉస్మానియా యూనివర్సిటీలు నిర్వహిస్తున్న పెట్రిక్ పరీక్షలలో గాని కృతార్థులై వుండాలి. లేక ఎస్. ఎస్. ఎల్. సి.; హైర్. ఎస్. సి.; లేక హైర్. ఎస్. ఎల్. సి. (ఏడేడి భాగాలుగా) లో సవిధ సబ్జెక్టులలో నిర్ణయించిన రీతిన మేరకు మార్కులు పొందినవారు అర్హులు. లేక సర్వీస్ కమిషన్ నిబంధనావళిలో అనుబంధం I లో తెలిపిన అర్హతలు గలవారు కూడా ఈ పోటీపరీక్షకు అర్హులు.

పెంపరకీ ప్రభుత్వ ఉద్యోగులు. సివిల్ సప్లయి డిపార్టుమెంటులో దిఛ్ఛార్జి చేయబడిన వారు, ఆ డిపార్టుమెంటులో యింకా కొనసాగుతూవున్నవారు. (ఐ.ఎన్.ఎ. తోసహా) యుద్ధంలో సేవచేసినవారు. మా జీ ఆర్మీ ప్రభుత్వఉద్యోగులు.డిఫెన్స్‌డిపార్టుమెంటులో దిఛ్ఛార్జి చేయబడిన సివిలియన్ ఉద్యోగులు భారత్ ప్రభుత్వ లేషనింగ్, సివిల్ సప్లయిస్ డిపార్టుమెంటులో రిక్రెంట్ చేయబడిన ఉద్యోగులు. ఎస్టేట్స్ ఎబాలిషన్ ట్రిబ్యునల్స్ (విజయనగరం, చిత్తూరు)లో రిక్రెంట్ చేయబడిన ఉద్యోగులు. రెగ్యులర్ పద్ధతి మీద రాష్ట్ర ప్రభుత్వం సర్వీసులోనివారు, తూర్పు పాకిస్తాన్‌నుంచి వచ్చిన కాందిశీకులు బంగారు కంట్రోల్ ఆర్డరువల్ల తమ పనులు పోగొట్టుకొన్నవారు, బర్మా, సింహళదేశాల నుండి తరలి వచ్చిన వారికి వయస్సు విషయంలోను, విద్యార్హతల విషయంలోను కొంతవరకు మినహాయింపులు యివ్వబడతాయి. పాకిస్తాన్ నుండి భారతదేశం వచ్చి చేసిన కాందిశీకులకు, సైనిక, పైమానిక, నావికాదళాల రద్దువల్ల పనుల చేయబడిన వారికి కూడా వయస్సునందు, విద్యార్హతలందు కొంతవరకు సడలింపు వుంటుంది.

ఇంకా పూర్తి వివరాలు నామినేషన్ కమిషన్‌వారి "అభ్యర్థులకు సమాచారం"లో మాడవలెను.

కమిషన్స్ ఆఫీసులో దరఖాస్తులు స్వీకరించుటకు తుది గడువు : 10-9-1966.

ఫీజు రు 10/- లు చెల్లించాలి

యుద్ధ సర్వీసులో (ఐ. ఎన్. ఏ. లో పాల్గొన్న వారితో సహా) పాల్గొన్నవారు షెడ్యూల్డ్ కులములు షెడ్యూల్డ్ జాతులు ఆదివాసి తెగలవారుఫీజు కట్టనవసరంలేదు.

పూర్తి వివరాలు, అప్లికేషన్ ఫారాలు సెక్రటరీ ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్, హైదరాబాద్‌కు వ్రాసి తెప్పించుకొనవలెను. అభ్యర్థులు తాము ఏ ఉద్యోగానికి దరఖాస్తు చేయబోయేదీ వ్రాయాలి. అప్లికేషన్ ఫారం, వివరాలు కోరేవారితో 50 పైసల విలువగల స్టాంప్ చేసిన ఇండియన్ పోస్టల్ ఆర్డరును, అసిస్టెంట్ సెక్రటరీ, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ హైదరాబాద్‌కు చెల్లించేందుకు తెలుగు భాష చేసి పంపించాలి. దీనితో 25 × 10 సెంటీమీటర్ల కవరుపై 20 పైసల పోస్టల్ బిళ్ళను అతికించి మీ పూర్తి చిరునామా స్పష్టంగా లేని అభ్యర్థనపత్రాలు నిరాకరింపబడతాయి.

లాండ్ రెవిన్యూ కోడ్, లాండ్ కోడ్, క్షామనివారణ బిల్లులు

రెవిన్యూమంత్రిచే ప్రతిపాదన

హైదరాబాద్, జూలై 11

రెవిన్యూ మంత్రి శ్రీ మాదల రామలింగారెడ్డి నేడు శాసన సభలో లాండ్ రెవిన్యూ కోడ్ బిల్లు, లాండ్‌కోడ్ బిల్లు, క్షామ నివారణ బిల్లులను ప్రవేశపెట్టారు. రాష్ట్రంలో కమిషన్ సూచనలను ఆధారం చేసుకొని ఈ బిల్లులను రూపొందించారు.

లాండ్, రెవిన్యూ కోడ్‌బిల్లులో 231 క్లాజులున్నాయి. ఈబిల్లు 1802 నుండి 150 ఏండ్లకు పైగా అమలులోఉన్న 44 చట్టాలను నిరసించవలసినదే సమగ్ర చట్టంగా ప్రవేశపెట్టబడుతున్నది.

ఇది రాష్ట్రం యావత్తును పరిధించుచుంది. లాండ్ రెవిన్యూ, పరిపాలన, భూమి సర్వే, అక్రమ ఆక్రమణ ప్రభుత్వ భూముల అక్రమణ అంచనా, రెమిషన్, లాండ్ రెవిన్యూ రద్దు, ఇరిగేషన్ త్రయనేత్ర పనుల నిర్వాణం మొదలైనవన్నీ ఈ బిల్లులో క్రోడీకరించ బడ్డాయి.

లాండ్‌కోడ్ బిల్లులో, భూమిపై ప్రభుత్వ హక్కులు, రైతాంగ హక్కులు, పట్టాదారుల తాటి, తుత, గుర్‌మొద్దో చెట్లపై మార్వ నిషేధం లేని చోట్ల పట్టాదార్ల హక్కులు, అక్రమిత భూముల పంపకం మొదలైన అంశాలున్నాయి.

క్షామ నివారణ బిల్లులో,క్షామ నివారణనికి ఏర్పరచవలసి. క్షామనివారణకు ముందుగా చర్యలు తీసుకోవడానికి క్షామం ఏర్పడినపుడు సహాయం చేయడానికి క్షామనివారణచర్యలు తీసుకోవలసిన చర్యలుగురించి, వర్షాలవల్లనో, అనావృష్టివల్ల, వరదలవల్ల ఇతర ప్రకృతి వైపరీత్యాలవల్ల కలిగే బాధల నివారణకు చేయవలసిన చర్యలు ఉన్నాయి.

బొంబాయిలో నీటి కరువు ఆర్డినెన్స్ జారీ

బొంబాయి, జూలై 11

మహారాష్ట్రంలో పీ ప్రాంతంలో నైనా నీటి కరువు కారణంగా ఉత్పన్న మయ్యే పరిస్థితిని యెదుర్కొనడానికి అత్యవసర అధికారాలను కలుగజేస్తూ రాష్ట్ర గవర్నర్ ఈ రాత్రి ఆర్డినెన్స్ జారీ చేశారు.

ఇది వెంటనే అమలులోనికి వస్తుంది.

నీటి సరఫరాకు సంబంధించిన వ్యవహారాలపై ఆజ్ఞలు యివ్వడానికి యీ ఆర్డినెన్సు రాష్ట్ర ప్రభుత్వానికి అధికారం కలుగచేస్తుంది.

బొంబాయినుంచి పౌరుల తరలింపుకు పథకం

బొంబాయి, జూలై 11

బొంబాయి నగరంలో యేర్పడిన తీవ్ర నీటికొరత ననుసరించి, బొంబాయిలోని పౌరులను యితర ప్రాంతాలకు తరలించే ఒక నిర్దిష్ట పథకాన్ని తయారు చేయవలసిందిగా నేడు మహారాష్ట్ర ప్రభుత్వం,ప్రభుత్వప్రధాన కార్యదర్శిని, హోంశాఖ కార్యదర్శిని కోరింది.

ఆ నిర్దేశికను జూలై 15 లోపుగా ప్రభుత్వానికి సమర్పించవలసినదిగా ప్రభుత్వం కార్యదర్శులను కోరింది.

ఈ కాలంలో నెలకొన్న పరిస్థితులను దృష్టిలో పుంచుకొని ఆ నిర్దేశికపై నిర్ణయం తీసుకోబడుతుందని ముఖ్యమంత్రి శ్రీ పి. వి. నాయక్ నేడు పత్రికా విలేకరులకు తెలిపారు.

పౌరుల తరలింపు పథకం సూచించిన మున్సిపల్ కమిషనర్ ప్రతిపాదనను, ముఖ్యమంత్రి మున్సిపల్ అధికారుల మధ్య గతవారం జరిగిన సమావేశంలో చర్చించారు. ఈ రోజుపథకం నిర్ణయాన్ని బాయిదా వేశారు.

అయితే బొంబాయిలో గతరాత్రి స్వల్ప పాటి వర్షపు జల్లులు పడ్డాయి. వచ్చే మూడు రోజులలో మహారాష్ట్రలోని యితరప్రాంతాలలోనూ, బొంబాయిలోనూ ఒక మోదరి వర్షం పడవచ్చునని,వాతావరణం బ్యూరో చెప్పింది.

పేపు పూనాలో ప్రారంభంచాయన్నుమంత్రి మండలి సమావేశాలు, నీటికొరత కారణంగా బొంబాయిలో జరుగుతాయనిఆయన అన్నారు.

శ్రీ నాయక్ యిలా అన్నారు: నేడు మంత్రిమండలిలో పూర్వాపరు, పూనాలో మంత్రి మండలి సమావేశాలు జరగబోతే, ప్రజలు అసౌకర్యపడతారు.

పూనాలో సమావేశాలు జరిగితే నగరంలో నీటికొరత సమస్య తట్టుకొనలేక బొంబాయి నుండి మేము పారిపోయామనిఅనుకుంటారు.

ప్రభుత్వం ధరల నదుపులో పెట్టలేకపోవడం, పరిపాలన యంత్రాంగంలో అవినీతిని అరికట్టడం, మైనారు, మహారాష్ట్ర సరిహద్దు వివాదాన్ని పరిష్కరించడంలో, ప్రభుత్వం వైఫల్యం చెందినందుకు పేపు పూనాలో హర్తాళ్ జరిపి ముఖ్యమంత్రికి "వార్నింగ్" యివ్వడానికి పథకం వేస్తున్నట్లు ప్రతిపక్షాలు ప్రకటించాయి.

సుజరాత్‌లో అనావృష్టి

అహ్మదాబాద్, జూలై 12

సుజరాత్ రాష్ట్రంలో పదిహేనురోజులు క్రితం కొద్దిపాటి వర్షాలు పడిన పిదప, ఒక్క వర్షపుబొట్టు కూడా పడలేదు. పరిస్థితి రోజులోగా వర్షాలు పడకపోతే, ఖరీఫ్ పైరులు పూర్తిగా దెబ్బతినే ప్రమాదంకలదని రెవిన్యూ మంత్రి శ్రీ జిత్తుభాయ్ పటేల్ ప్రకటించారు.

పర్జన్యపంపిణీ బరోడా నగరంలో నీటి కొరత ఏర్పడింది.

5 అమెరికా విమానాల కూల్చివేత

హాంకాంగ్, జూలై 11

ఉత్తర వియత్నాం నేడు ఐదు అమెరికా యుద్ధ విమానాలను కూల్చివేసి, పెక్కింటిని దెబ్బ తీసింది.

ఈ అమెరికా యుద్ధ విమానాలను ఎంపిరియస్, హాంకో, నాక్‌ఖుయ్ రాష్ట్రాలలోనూ, హైఫాంగ్ కోస్తా ప్రాంతంలోనూ కూల్చివేయడం జరిగినదని ఉత్తర వియత్నాంవార్తా సంస్థప్రకటించింది.

32000 అమెరికా, సైగాన్ సైనికుల హతం

గత ఆరు మాసాల్లో వియత్నాంగ్ విజయ పరంపర

హాంగ్‌కాంగ్, జూలై 11

దక్షిణ వియత్నాం విముక్తి సంఘపు బలగాలు ఈ ఏడాది మొదటి ఆరుమాసాల్లోనూ 1800 మంది అమెరికా సైనికులతోసహా 32 వేలమంది కీలుబొమ్మ సైనికులను తుడిచిపెట్టాయి

ఇదేకాలంలో 154 మందిమాత్రం, అనేక భారీ తుపాకులతో సహా 1800 ఆయుధాలను విముక్తి సంఘపు దళాలు వశపరచుకొన్నాయి. 207 సైనిక శకటాలను ధ్వంసం చేశాయి. 25 నౌకలను ముంచి వేయడంగానీ, దెబ్బతీయడంగానీ జరిగింది. 63 విమానాలను నేలకూల్చాయి. విషపూరితమైన రసాయనిక పదార్థాలను చల్లడానికి వచ్చిన మరో 105 విమానాలను దెబ్బతీశాయి.

ఈ సమాచారాన్ని హోనోలూ నుండి నవచైనా వార్తాసంస్థ ప్రకటించింది.

నేపాల్‌లో అమెరికా దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శనలు

కాఠ్మాండూ, జూలై 11

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు వేస్తున్నందున నిరసనగా ఇక్కడి అమెరికా రాయబార కార్యాలయం ముందు ఊరేగింపు, ప్రదర్శనలను సాగించడానికి ప్రయత్నించిన 40 మందిని పోలీసులు అరెస్టు చేశారు. వారిలో చాలా మంది విద్యార్థులు.

అమెరికా సమాచార, లైబ్రరీ భవనం వద్దకు వెళ్లనున్న 1000 మంది ప్రజలను పోలీసులు చెదరగొట్టి తరిమివేశారు.

ఐతే ఒక వందమంది తిరిగి సమావేశమై రాయబార కార్యాలయం ముందుచేరి అమెరికా వ్యతిరేక నినాదాలిచ్చారు. అక్కడ అదివరకే పోలీసులు సిద్ధంగా ఉన్నారు.

గత ఐదు ఏండ్లలో విదేశీ దౌత్య కార్యాలయం ముందు ప్రదర్శన జరగడం ఇదే మొట్ట మొదటిసారి. సాధారణంగా ఇలాంటి ప్రదర్శనలను ప్రభుత్వం నిరుత్సాహ పరుస్తుంది. గత సంవత్సరం కూడా వియత్నామ్ వివాదంపై అమెరికాను నిరసన తెలుపవలసిన స్థానిక విద్యార్థుల ప్రదర్శనను మొదట్లోనే పోలీసులు భగ్నం చేశారు.

సంధాతో జెన్ సెయిట్సు సంభాషణలు

న్యూఢిల్లీ, జూలై 11

హనోయికు వెళ్ళిన ఫ్రెంచి అధ్యక్షుడు డీగోల్ మరో జెన్ సెయిట్సు పారిస్ తిరిగి వెళుతూ, నేడు ఢిల్లీ వచ్చి హోమ్ మంత్రి నందాతోనూ, విదేశాంగ కార్యదర్శి శ్రీ సి. యస్. ఝాతో సంభాషణలు జరిపారు. అయన ఢిల్లీలో రెండు రోజులు వుంటారు. చర్చలు జాతీయతంగా జరిగాయి. వియత్నాం సమస్యతో సహా అనేక సమస్యలను వారు చర్చించారని అధికారులు చెప్పారు.

ఈయన హోచిమిన్‌తో రెండుసార్లు సమావేశం జరిపారు. పెకింగ్‌కూడా వెళ్ళారు. తన పర్యటనను గురించి ఈయన డీగోల్‌కు వెల్లడిస్తారు. రేపు రక్షణమంత్రి చవాన్‌తో సంభాషిస్తారు.

మైసూర్‌లో ఉచితంగా సెకండరీ విద్య

బెంగుళూరు, జూలై 11

1966,67 విద్యా సంవత్సరంలో అన్ని పాఠశాలల్లో చదివే బాల బాలికలకు సెకండరీ విద్యవరకూ ఉచితంగా విద్యగరపాలనిమైసూరు రాష్ట్ర ప్రభుత్వం నేడు ఆదేశాలు జారీ చేసింది.

నాలుగు అమెరికన్ హెలికాప్టర్ల కూల్చివేత

సైగాన్, జూలై 11

దక్షిణ వియత్నాంలో కామాపూ వద్ద వియత్నాంగ్ దళాలు కూల్చివేసిన అమెరికా హెలికాప్టర్‌లో వచ్చిన్న 13 మంది సైనికులు నేడు మరణించారు.

దక్షిణవియత్నాంలో నిన్నటినేడూ 4 హెలికాప్టర్లు వియత్నాంగ్‌సేనలు కూల్చివేశాయి. అయితే మిగతా మూడు హెలికాప్టర్లవల్ల నష్టం జరగలేదని అమెరికాప్రతినిధివెల్లడించారు. మరణించిన 13 మందిలో 9 మంది సైగాన్ ప్రభుత్వ సైనికులనీ, మిగతావారు అమెరికా సైనికులనీ యీ ప్రతినిధి చెప్పారు.

ఉత్తర వియత్నాంపై అమెరికా బాంబులు

ఉత్తర వియత్నాంపై అమెరికా విమానాలు 86 సార్లు దాడిచేసి, మూడు గిడ్డంగులు మరియు సరఫరా అత్యావశ్యక కాంక్షులను నాశనం చేశాయి. హనోయికు తూర్పున విమానాశ్రయం పక్కన గిడ్డంగులపై హాయిఫాంగ్ పరిసరాలలో పుర్రు మూడు గిడ్డంగులపై అమెరికా విమానాలు బాంబులు వేశాయి.

ఆటో మేషన్ నిరోధక కమిటీ

ఆంధ్ర ప్రదేశ్ స్థాయిలో యేర్పాటు

హైదరాబాద్‌లో, జూలై 11

వివిధ పరిశ్రమల్లో స్వయం చాలక యంత్రాలు ప్రవేశాన్ని నిరోధించేటందుకోసం రాష్ట్రస్థాయిలో వివిధ కార్మికసంఘాల ప్రతినిధులతో యీ క్రింది కమిటీ యేర్పాటు చేయబడింది.

(1) శ్రీ యస్. సత్యనారాయణ రెడ్డి (ఏ. పి. టి. యు. సి.), (2) శ్రీ యస్. వి. గిరి (హెచ్. యం. యస్.) (3) శ్రీ కేశర్ సింగ్ లక్ష్మరీ (హింద్ మజ్దూర్ పంచాయత్) (4) శ్రీ వి. రామారావు (టి. యం. యస్.) (5) శ్రీ ఏ. శ్రీ రాములు (ఏ. ఏ. యస్. జి. టిస్ అసోసియేషన్) (6) శ్రీ కె. ఆర్. అహమద్ (హైదరాబాద్ యస్. జి. టి. అసోసియేషన్) (7) శ్రీ ఎ. యింబరరావు (ఆం. ప్ర. వ్యాంక్ ఎంప్లాయీస్ ఫెడరేషన్) (8) శ్రీ టి. జమంత్ (ఏ. అండ్. టి.) (9) శ్రీ బి. కె. మిశ్రా (ఆల్ ఇండియా అండ్ సివిల్ అకౌంట్స్) (10) శ్రీ యం. యల్. దంగావతే (ఆలిఇండియా ఆటో సిటీ యేషన్) (11) శ్రీ టి. ఆర్. శాస్త్రి (ఆ. సి. ఇ. యిడ్ పెన్షనర్సుల్) (12) శ్రీ పై. కృష్ణమూర్తి (ఆ. సి యు. యు హైదరాబాద్) (13) శ్రీ పి. వి. రాజు (స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎంప్లాయీస్ యూనియన్.)

ఈ సంవత్సరం మార్చిలో హైదరాబాద్‌లో స్వయం చాలక యంత్రాల ప్రవేశానికి వ్యతిరేకంగా జరిగినసదస్సు విఫలమైనదని సాలమే యీ అఖిల పక్ష కమిటీ ఏర్పాటు జరిగింది.

శ్రీ పై. కృష్ణమూర్తి, శ్రీ ఏ. సుందరాచారి యీ కమిటీకి సహాధ్యక్షులుగా వ్యవహరిస్తారు.

సభలు-సమావేశాలు

జూలై 15, 16 తేదీలలో నిర్జలుంగుపడిన కడప జిల్లా కమ్యూనిస్టు సమితి సమావేశం వర్షం, విత్తనపు పనులవల్ల బాయిదాపడింది. ఈ విషయాన్ని జిల్లా సమితి సభ్యులు గమనించవలసిన సమితి కార్యదర్శి శ్రీ యస్. శివరామరెడ్డిగారు కోరుతున్నారు.

శృతిమించిన జాన్సన్ యుద్ధోన్మాదం

వియత్నాంలో తుదివరకు పోరాడేందుకే సంకల్పించినట్లు డీన్ రస్క్ ప్రకటన

వాషింగ్టన్, జూలై 12

వియత్నాం యుద్ధాన్ని తుదికంటా కొనసాగించేందుకే జాన్సన్ కృతనిశ్చయంతో ఉన్నారని అమెరికా విదేశాంగమంత్రి డీన్‌రస్క్ నిన్న ఇక్కడ చెప్పారు.

జాన్సన్ తన సీనియర్ సలహాదారులతో అధ్యక్షభవనం వైట్ హౌస్‌లో నిన్న జరిపిన ప్రత్యేక సమావేశానికి హాజరైన విలేకరులకు రస్క్ మాట్లాడుతూ యుద్ధ పద్ధతులద్వారానే తాను ఇప్పటికీ జయింపగలనని ఉత్తర వియత్నాం భావిస్తూవుంటే అది విచిత్రమే నన్నాడు.

ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియా, పశ్చిమాన అక్కడ అగ్నేయాసియా కూటమి, అంజస్ కూటమి (ఆస్ట్రేలియా,న్యూజిలాండ్, అమెరికా కూటమి) సమావేశాల్లో పాల్గొని, ఫిలిప్పీన్స్, తైవాన్, జపాన్, దక్షిణ కొరియాలలో పర్యటించి రస్క్ తిరిగి వచ్చారు.

వియత్నాం యుద్ధం త్వరలో ముగియబోదనిహార్మన్ మారా

వియత్నాం యుద్ధం త్వరలో ముగుస్తుందని తాను భావించడంలేదని అమెరికా రక్షణమంత్రి హార్మన్ నిన్న ఇక్కడ అన్నారు.

హార్మన్ ఒక పత్రికా సమావేశంలో మాట్లాడుతూ తాను తొగురూతగల ఆశావాదినని, అయితే విప్లవోద్యమాలు త్వరలోనే ముగియాలనుకోవడం తాను భావించడం లేదని అన్నారు.

వచ్చే 12 మాసాల్లో అమెరికాలో పండుగ సంతోషాన్నుగ్రహిత్తరిలో మూడిలిన్ పంతులు తగ్గించడంద్వారా దాదాపు మూడుకోట్ల డాలర్లు పొదుపు చేయగల స్థితిలో వుంటుందన్నారు.

హోనోయి, హైఫాంగ్‌లపై అమెరికా బాంబులు వేసినప్పటికీ ఉత్తర వియత్నాం నుండి దక్షిణ వియత్నాం గెరిల్లాలకు సైనిక, ఆయుధ సహాయం కొనసాగుతూనే వుందన్నారు. అయితే రణ విమాన దాడులు పరిశీలకులు ఇప్పుడే అంచనా వేయడం తొందరపాటు కాగలదన్నారు.

ఉత్తర వియత్నాంనుండి దక్షిణ వియత్నాంలోకి సైనికుల అక్రమ ప్రవేశం హెచ్చితే అమెరికా ఉత్తర వియత్నాంపై ఇంకా భారీఎత్తున విమానదాడులు కొనసాగించవచ్చునన్నారు.

కలకత్తాలో అమెరికా వ్యతిరేక ప్రదర్శన

కలకత్తా, జూలై 11

కలకత్తాలో నేడు వేలమందికి పైగా ప్రజాసీకం ఉత్తర వియత్నాంపై అమెరికా దాడులకు నిరసిస్తూ పౌరంగ్‌ప్రాంతంలోని అమెరికా కాన్సులేట్ జనరల్ కార్యాలయం ముందు ప్రదర్శనలు జరిపారు.

బెంగాల్ రాష్ట్ర కమ్యూనిస్టు కాంగ్రెస్, యునైటెడ్ కమ్యూనిస్టు కాంగ్రెస్ ఆధ్వర్యాన ఈ ప్రదర్శనలు జరిగాయి.

దీనికి ముందు ప్రదర్శనలు రాజభవనం ముందు సమావేశమై అగ్నేయాసియాలో అమెరికా సామ్రాజ్యవాదాన్ని భారత ప్రభుత్వం ఖండించాలని డిమాండ్ చేస్తూ నినాదాలిచ్చారు.

ఢిల్లీలో

"సామ్రాజ్యవాదులారా! వియత్నాంనుండి పైదొలగండి" అంటూ నినాదాలిస్తూ అనేక మంది స్త్రీలతో సహా 500 మందికిపైగా ప్రజాసీకం నేడిక్కడ అమెరికా రాయబార కార్యాలయం ముందు నిరసన ప్రదర్శనలు చేశారు.

మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వాన జరిగిన ఈ ప్రదర్శనకు కార్మిక నాయకులు శ్రీ యస్. యస్. మిరాజ్‌కర్ నాయకత్వం వహించారు.

ప్రదర్శనలు ఒక మెమొరాండాన్ని అమెరికా రాయబార ఉద్యోగికి అందజేశారు. వియత్నాంపై అమెరికా బాంబు దాడులను తక్షణమే నిలుపివేయాలనీ, అమెరికా, దాని కీలుబొమ్మదేశాల సైన్యాలన్నింటినీ వియత్నాంనుండి ఉపసంహరించాలనీ, వియత్నాం ప్రజలు తమ భవితవ్యాన్ని తమ ఇష్టమవచ్చినట్లు నిర్ణయించుకోవడానికి వియత్నాంలో జోక్యం కల్పించుకోరాదనీ ఈ మెమొరాండంలో డిమాండ్ చేశారు.

నినాదాలుఇచ్చిన రాయబారకార్యాలయంపై పురుగుపట్టిన ప్రదర్శకులను నిరోధించడానికి కార్యాలయం చుట్టు పోలీసులను సైతం మోహరించారు. ఈ ప్రదర్శన ప్రశాంతంగా గంటన్నరపాటు కొనసాగింది.

'డబ్బు ఆశతో కాశ్మీర్ ముఖ్యమంత్రి హత్యకుసిద్ధపడ్డాను'

పాక్ ఏజెంటు కథనం

శ్రీనగర్, జూలై 11

"డబ్బు కావాలి, కాశ్మీర్ ముఖ్యమంత్రిని, ఇతరులను వధించడానికి బయలుదేరాను" అని నేడిక్కడ పాక్ ఏజంటు సలాంఖాన్ ప్రత్యేక న్యాయస్థానం ఎదుట చెప్పాడు. డబ్బు ఆశ తప్పితే హత్య కావించేందుకు ఉద్దేశించేటానికి మరే కారణం లేదని అతడు చెప్పాడు.

కాశ్మీరులో ప్రవేశించిన ఆనంతరం, ఇక్కడి ప్రజల స్థితిగతులు, పాక్ అక్రమిత కాశ్మీర్ ప్రజల స్థితిగతులతో పోల్చిచూస్తే వేయిరెట్లు మెరుగుగా వున్నట్లు బోధపడిందని అతడు చెప్పాడు. పాక్ అక్రమిత కాశ్మీర్ దుస్థితులు, మానవ హక్కులు లేకుండా అణచివేతలతో మూసివుంటున్నారని అతడు వివరించాడు.

తాను కడకి చేరవాడినని, అందువల్ల పెద్ద మొత్తం చూసి ఆశపెట్టేసరికి, డబ్బుఆశతో ఈ అల్లరుల పనికి పూనుకున్నానని అతడు అన్నాడు.

మాచెర్ల సిమెంటు కార్మిక సమ్మెపై వాయిదా తీర్మానం

శ్రీ శ్రీకృష్ణచే ప్రతిపాదన: స్పీకర్ రూలింగ్ వాయిదా

[విశాలాంధ్ర విలేకరి]

హైదరాబాద్, జూలై 12

మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో సాగుతున్న సమ్మె, ఆ సందర్భంగా 150 మంది కార్మికులు అరెస్టుపై కమ్యూనిస్టు సభ్యులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ, ఇండిపెండెంట్ సభ్యులు శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు తీసుకొనివచ్చిన వాయిదాతీర్మానాలపై స్పీకర్ తన రూలింగును రేపటికి వాయిదా వేశారు.

కమ్యూనిస్టు నాయకులు శ్రీ వేమూలపల్లి శ్రీకృష్ణ వాయిదా తీర్మానాన్ని ప్రతిపాదిస్తూ మాచెర్ల సిమెంటు ఫ్యాక్టరీలో 25 రోజులుగా సమ్మె సాగుతున్నదని. ఈ సందర్భంగా 150 మందిని అరెస్టుచేశారని, ఈ అరెస్టులు అక్కడ ఫ్యాక్టరీ మేనేజిమెంటు ప్రవర్తిస్తున్న మొండి వైఖరి - తీవ్ర పరిణామాలకు దారితీయగలదని అన్నారు.

ఫ్యాక్టరీ నుండి కార్మికులనుతీయడం అందుకుగా, చివరకు కాంటీన్‌లో తినుబండారాలు లేకుండాచేసి మేనేజిమెంటు కార్మికుల పట్ల కక్షతో వ్యవహరిస్తున్నదని అన్నారు.

కార్మికులు తమపట్ల అన్యాయంగా రావలసిన బోనస్‌కొరకు ఆందోళన సల్పుతున్నారని. ఇందుకు వ్యతిరేకంగా కార్మికులపై పగబూని మేనేజిమెంటు వ్యవహరిస్తున్నదని అయన అన్నారు.

ఈ కార్మిక సమ్మె ఇదే విధంగా కొనసాగితే సిమెంటు ఉత్పత్తికదిపోయేప్రమాదం ఉన్నదనీ, తత్ఫలితంగా నాగార్జున సాగర్ నిర్మాణంలో జాప్యం ఏర్పడుతుందనీ, ఇలాంటి అవాంఛనీయ పరిస్థితులు ఏర్పడకుండా, ప్రభుత్వం జోక్యం కల్పించుకొని కార్మికులకు న్యాయం కలుగజేయాలని శ్రీ కృష్ణ డిమాండ్ చేశారు.

శ్రీ వావిలాల ప్రసంగిస్తూ కార్మికులకు న్యాయమైన కోర్కెల పరిష్కారానికి ప్రభుత్వము జోక్యం కల్పించవలసి అన్నారు.

కార్మికమంత్రి శ్రీ గురుమూర్తి సమాధానం చెబుతూ. ఈ సమస్యపై వాయిదాతీర్మానాన్ని ప్రతిపాదించ అవసరం లేదనిఅన్నారు.

క్రింటటిపారి సమ్మె ముగింపు సమయంలో మేనేజిమెంటు పక్షపాతపు ధోరణిలో వ్యవహరించడమని హామీ ఇచ్చుట తప్పితే, క్రమశిక్షణా చర్యలు గైకొనడంపని హామీ ఇవ్వలేదంటూ, మేనేజిమెంటు అసలుఆటపుతున్న అక్రమ చర్యలను పరోక్షంగా సమర్థించ పూనుకున్నారు.

ఫ్యాక్టరీవద్ద 144 సెక్షన్ క్రింద నిషేధ ఉత్తర్వులు జారీచేయబడినాయని, శ్రీ మందపాటి నాగిరెడ్డి ప్రభృతులు నిషేధ ఉత్తర్వులను ఉల్లంఘించిన కారణంగా అరెస్టుచేసి జైలులోపల నిర్బంధించారని అన్నారు.

వాయిదా తీర్మానంపై రూలింగునుస్పీకర్ రేపటికి వాయిదా వేశారు.

వ్యవసాయ రంగ ఆధునికీకరణకు సోవియట్ సాయం

స్థూలంగా అంగీకారం

తుదిరిందని శ్రీసుబ్రహ్మణ్యం

న్యూఢిల్లీ, జూలై, 12

భారత దేశంలో వ్యవసాయాన్ని ఆధునికీకరణకావించే పథకాలతో సహకరించడానికి సోవియట్ స్థూలంగా అంగీకరించినట్లుకేంద్ర వ్యవసాయశాఖమంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడిక్కడ చెప్పారు.

వ్యవసాయ, మత్స్య అభివృద్ధి పథకాలలో సోవియట్ సహకారాన్ని అర్థించేందుకు వెళ్ళిన కేంద్రమంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం నేడిక్కడకు తిరిగి వచ్చారు.

భారత - సోవియట్ వాణిజ్యసమస్యలపై మాస్కోలో జరుగుతున్న చర్చలు జరిపిన కేంద్ర వాణిజ్య మంత్రి శ్రీ మహాదేవ్‌సింహా కూడా అదే విమానంలో ఢిల్లీకి చేరుకున్నారు.

భారతదేశంలో వ్యవసాయాన్ని ఆధునికీకరణ చేసే పథకాలకు సహాయం చేసేందుకు సోవియట్ అంగీకరించినదని; ఈ విషయంలో స్థూలంగా ఒప్పందం కుదిరిందని చెప్పబడుతున్నది.

ప్రభుత్వరంగంలో నెలకొల్పే 15 పెద్ద వ్యవసాయ క్షేత్రాలకు కావలసిన సామాగ్రిని సప్లయి చేసేందుకు సోవియట్ అంగీకరించిందని. ప్రతిరాష్ట్రంలోనూ విత్తనాలను ఉత్పత్తిచేసే ఒక్కొక్క క్షేత్రాన్ని, ఆదర్శ క్షేత్రాలను నెలకొల్పుతామని కేంద్ర మంత్రి శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పాడు.

15 యంత్ర పరికరాల కేంద్రాలను నెలకొల్పడానికి అవసరమైన సామాగ్రినిసప్లయి చేసేందుకు మరా సోవియట్ అంగీకరించిందని, ఈ కేంద్రాలలో ట్రాక్టర్లను, వ్యవసాయ పరికరాలను మరమ్మతు చేస్తారని శ్రీ సుబ్రహ్మణ్యం చెప్పాడు.

వ్యవసాయ పరిశోధన కార్యక్రమాల్లో సహకరించేందుకు సోవియట్ స్థూలంగా అంగీకరించినట్లు అయన చెప్పాడు.

విట్లీ కౌన్సిల్ బహిష్కరణ

అ. భా. రైల్వేమెన్స్ ఫెడరేషన్ నిర్ణయం

నాగపూర్, జూలై 11

ప్రభుత్వం తలపెట్టిన విట్లీ కౌన్సిల్‌లో చేరరాదని మూడురోజులుగా యిక్కడ సమావేశం అవుతున్న ఆల్ ఇండియా రైల్వేమెన్స్ ఫెడరేషన్ జనరల్ కౌన్సిల్ నేడు తీర్మానించింది.

ఈ సమస్యపై సుదీర్ఘమైన చర్చ అనంతరం మెజారిటీతో యీ నిర్ణయం చేశారు.

విట్లీ కౌన్సిల్ పథకాన్ని ఆమోదిస్తూ 84 వోట్లు, వ్యతిరేకిస్తూ 80 వోట్లు పడ్డట్లు తెలుస్తున్నది. 19 మంది సభ్యులు ఎటూ ఓటు చేయలేదు.

సెంట్రల్, వెస్టర్న్ రైల్వేల ప్రతినిధులు విట్లీ కౌన్సిల్‌ను ఆమోదించాలని వాదించినట్లు తెలియవచ్చింది.

నూతక్కి జయధరన్ రైస్‌మిల్ కాంట్రాక్టర్ లావుల లక్ష్మారెడ్డిగారి భార్య శకుంతలాదేవిగారు భర్తగారిని, కుమారుని, కుమార్తెను, దుఃఖసాగరంలో వదలి ది 3-7-66 ఉదయం 10.30 గంటలకు స్వర్గస్థురాలైనది. ఈ వార్త తెలుపుటకు మిత్రులము మేమే చాలా చింతిస్తున్నాము.

ది. 17-7-66 న సెద్దకర్మ నూతక్కిలో జరుపబడును. మిత్రులు, బంధువులకు తెలియవర్చదమైనది.

ఇట్లు,
మిత్రులు.

నవయుగ ఫిలింస్
గాంధీనగరం :: విజయవాడ-3
టెలిఫోన్ నెంబర్ల మార్పు

మా కార్యాలయంలోని టెలిఫోన్ నెంబర్లు 9-7-1966 నుండి యీక్రింది విధంగా మార్చబడినవి. గాన గమనించ ప్రార్థన.

కొత్త నెంబర్లు 3381, 3382 | P. M. B. X.



మార్క్సిస్టు లెనినిస్టు మూల సూత్రాలు

	పేజీలు	రు. పై.
1. గతితార్కిక భౌతికవాదం	250	1.50
2. చారిత్రక భౌతికవాదం	194	1.50
3. పెట్టుబడిధారీవిధానపు అర్థశాస్త్రం	194	1.50
4. ప్రపంచ కమ్యూనిస్టు ఉద్యమ సిద్ధాంతం, ఎత్తుగడలు	398	1.50
5. సోషలిజం, కమ్యూనిజం	421	1.50

ప్రథమ ముద్రణ అంతర్జాతీయ కమ్యూనిస్టు ప్రగతిశీల, ప్రజాతంత్ర ఉద్యమం ప్రశంసలను పొందగలిగింది. ఇది తమకు ఎంతో సహాయకరంగా వుందని అనేకమంది మార్క్సిస్టు ప్రచారకులు, అధ్యాపకులు ఉగ్గడించారు. ఒక సమగ్రమైన శాస్త్రంగా మార్క్సిజం, లెనినిజాన్ని సులభగ్రాహ్యమైనరీతిలో శాస్త్రీయ పద్ధతిలో ఈ గ్రంథాలు విశదీకరిస్తున్నవని వారు మెచ్చుకొన్నారు. "మొదటి ముద్రణ స్వరూప, స్వభావాలలో ఎట్టి మార్పు రానుండా సోవియట్ కమ్యూనిస్టు పార్టీ కార్యక్రమంలోను సోవియట్ యూనియన్ కమ్యూనిస్టు 22 వ మహాసభ ఆమోదించిన ఇతర డాక్యుమెంట్లలోనూ గల అమూల్యమైన భావాలను పొందుపర్చటం ద్వారా రెండవ ముద్రణ మరింత పరిపుష్ట మొనర్చబడింది. మొదటి ముద్రణపై పత్రికలు ప్రకటించిన సమీక్షలలోను, పాఠకులు లేఖలలో వెలిబుచ్చిన సూచనలను దృష్టిలో ఉంచుకొని రెండవముద్రణ రూపొందించబడింది.

పోస్టేజి అదనం — ప్రతులకు:

విశాలాంధ్ర ప్రచురణాలయం. విజయవాడ-2

విశాలాంధ్ర బుక్‌హౌస్, సుల్తాన్‌బజార్, హైద్రాబాద్

ADMARK

రైతాంగంపై గ్రీస్ ప్రభుత్వం తుపాకి కాల్పులు

200 మందికి గాయాలు

నకోంకియా (గ్రీస్) జూలై 10

తాము పండించే గోధుమలకు గిట్టుబాటయినధర లభించేటట్లు చూడాలని రైతు సంఘం ఆధ్వర్యాన జరిగిన ప్రదర్శనపై గ్రీస్ ప్రభుత్వం కాల్పులు జరిపి, 200 మందిని తీవ్రంగా గాయపర్చింది. 5 గురు పరిస్థితి ప్రమాదకరంగా వుంది.

పోలీసులకు ప్రదర్శకులకు జరిగిన ఘర్షణలో 60 మంది పోలీసులకు కూడా తీవ్రగాయాలు తగిలాయని అనధికార వర్గాల వారంటున్నారు.

కమ్యూనిస్టులు రైతుల్ని రెచ్చగొట్టారని, ప్రభుత్వం ప్రకటించింది. కాల్పుల్లో 21 మంది గాయపడ్డారని, 140 మందిని అరెస్టు చేశామని పోలీసులు అన్నారు.

ప్రదర్శకులు తమతో పాటు తెచ్చిన ట్రాక్టర్లను పోలీస్ వారికేడ్లమీదకి ఎక్కించారని అధికారులు అన్నారు.

ట్రాక్టర్ల పైన్లమీదికి పోలీసులు కాల్పులు జరిపారని ప్రభుత్వం ప్రకటించింది.

రైవన్ కాలవలో పడి బాలుని మరణం

విజయవాడ, జూలై 12

నిన్న ఒంటిగంటకు, రైవన్‌కాలవ కొత్తవంతెన సమీపంలో వేమవరపు రామకృష్ణ అను 13 ఏండ్ల బాలుడు స్నానానికి వెళ్ళి కాలవలో ప్రమాదవశాత్తు మరణించాడు. ఈ బాలుడు ఆల్ ఇండియా రేడియోలో ఉద్యోగిగా ఉన్న శ్రీ వేమవరపు శ్రీధరరావు గారి కుమారుడు.

ఢిల్లీ క్లాత్‌మిల్స్ ఫుట్‌బాల్ టోర్నమెంటు కార్పొరేషన్ స్టేడియంలో పెప్సీకోలు ప్రారంభ మవుతుంది.

కాశ్మీర్‌లో జాతీయ మహాసభ పునరుద్ధరణ

కార్యకర్తల సభలో బక్షీ ప్రసంగం

శ్రీనగర్, జూలై 10

నేడిక్కడ జాతీయ మహాసభ కార్యకర్తల సదస్సులో ప్రసంగిస్తూ కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీగులాం మహమ్మద్ 'జాతీయ మహాసభను పునరుద్ధరిస్తున్నానని ప్రకటించారు.

ఈ పార్టీ గతంలో రద్దు చేయబడలేదని, కొన్ని పరిస్థితుల్లో దాని కార్యక్రమాలు నిల్పు చేయబడ్డాయని ఆయన అన్నారు.

షేక్ అబ్దుల్లాను, మౌలానా మసూదీని తన పార్టీలో చేరవలసిందిగా బక్షీ ఆహ్వానించారు.

రాష్ట్ర రాజకీయాలలో తన పార్టీ ప్రజాస్వామిక ప్రతిపక్షంగా రూపొందుతుందని ఆయన చెప్పారు.

తనపు గాని, తన అనుచరులను గాని, 'హింస - విచ్ఛిత్తి ఏ విధానాలలో నమ్మకం లేదని, ప్రస్తుత ప్రభుత్వ దుష్టవిధానాలను రాజ్యాంగబద్ధపరిధుల్లో ప్రతిఘటిస్తామని బక్షీ అన్నారు.

ప్రభుత్వ ఆహార విధానాన్ని పలువురు విమర్శిస్తున్నారని చెబుతూ, కాశ్మీర్ చరిత్రలో మొట్టమొదటి సారిగా ఇప్పుడు మణుగు బియ్యం 75 రూపాయలకు అమ్మబడుతున్నాయని అన్నారు. కేంద్రం ఇచ్చిన లక్షన్నర టన్నుల బియ్యం ఎక్కడకు పోయింది అని ఆయన ప్రశ్నించారు.

షేక్ అబ్దుల్లాను మొదట 11 సంవత్సరాలు నిర్బంధంలో వుంచిన భారత బక్షీ దెనంటూ కేంద్ర హోం మంత్రి శ్రీ నందా చేసిన ప్రకటనను ప్రస్తావిస్తూ, ఏ పరిస్థితుల్లో షేక్ అబ్దుల్లాను అరెస్టుచేసి, కోర్టులో విచారించామో నేను ఇదివరకే వివరిస్తూ ఆయనకు లేఖ వ్రాశాను అని ఆయన అన్నారు.

"షేక్ అబ్దుల్లాను జైలులో నిర్బంధించినంత మాత్రాన ఆయన ప్రాముఖ్యత ఏమీ తగ్గలేదు. ఈ నాటికికూడా కాశ్మీర్‌లో ఆయన బలమైన శక్తిగానే వున్నారు.' అని శ్రీ బక్షీ చెప్పారు.

ప్రణాళికా బద్ధ అభివృద్ధిని సాధించటంలో సాధిక్ ప్రభుత్వం పూర్తిగా విఫలమయిందని ఆయన అన్నారు.

కాంగ్రెస్ పార్టీని దొడ్డిదారి గుండా కాశ్మీర్‌లో ప్రవేశపెట్టారని బక్షీ విమర్శించారు.

సాధిక్ ప్రభుత్వ విధానాలను విమర్శిస్తూ అనేక తీర్మానాలు సభలో ఆమోదింపబడ్డాయి.

బక్షీ గులామ్ మహ్మద్ పిటిషన్ త్రోసివేత

ఏక సభ్య విచారణసంఘంచే

శ్రీనగర్, జూలై 11

సాక్షుల సందరినీ న్యాయ విచారణ జరిపేందుకు కాశ్మీర్ మాజీ ప్రధాని బక్షీ గులామ్ మహమ్మద్‌కు అనుమతి యివ్వాలని బక్షీ తరపున దాఖలు చేసిన పిటీషన్‌ను ఏకసభ్య విచారణ సంఘం నేడు తిరస్కరించింది. బక్షీ వ్యవహారంపై న్యాయమూర్తి రాజగోపాల్ అయ్యంగారితో విచారణ సంఘాన్ని యేర్పాటు చేసిన విషయం పాఠకులకు విదితమే.

తన ఉత్తర్వు ఫలితంగా మౌఖిక సాక్ష్యం గణనీయంగా తగ్గించబడుతుందనటంలో ఎట్టి సందేహంలేదని. అయితే ఇది న్యాయసూత్రాలకు విరుద్ధంకాదని కమీషన్ పేర్కొన్నది.

బక్షీ న్యాయవాది పెట్టిన దరఖాస్తుపై కమిషన్‌తీర్పు ఇచ్చిన అనంతరం. ఆతీర్పును పరిశీలించవలసి వున్నదృష్ట్యా,కోర్టును వదచి వెళ్ళేందుకు తనకు అనుమతి ఇవ్వాలని బక్షీన్యాయవాది కోరారు.

ఈ కేసు సందర్భంగా ప్రభుత్వం నమర్పించే పత్రాల విశ్వాయితీని ప్రతివాది ప్రశ్నించే హక్కు కలదని కమిషన్. ప్రతివాదికి ఈ అవకాశం లేకుండా చేయబడిందంటూ బక్షీ న్యాయవాది తన దరఖాస్తులో పేర్కొన్న అంశంలో వాస్తవంలేదని కమిషన్ తెల్పింది.

బక్షీప్రధానిగావుంటూ 1953 నుండి 1963 వరకు భారత ప్రధానితోనూ, కేంద్ర హోం మంత్రితోనూజరిపిన రహస్యఉత్తరప్రత్యుత్తరాలనుతెప్పించి కమిషన్ పరిశీలించాలని బక్షీ న్యాయవాదిచేసిన వాదనను కమిషన్ త్రోసిపుచ్చింది. తన అధికారం రాష్ట్రంవరకే పరిమితమై ఉన్నదని, కేంద్రం నుండి పత్రాలను తెప్పించే హక్కు తనకు లేదని కమిషన్ తెల్పింది, పైగా బక్షీ తన పిటీషనులో ఈ ఉత్తర ప్రత్యుత్తరాల విషయం పేర్కొనలేదని కమిషన్ ప్రకటించింది.

8 వ తరగతి పాఠ్యగ్రంథాల కొరత

విజయవాడ, జూలై 12

పాఠశాలలు రెండవ నెలవరైగా గడిచినప్పటికీ, యింతవరకు 8 వ తరగతి విద్యార్థులకు పాఠ్యగ్రంథాలు దొరకడంలేదు. విద్యార్థులు ఎరిరోజు పుస్తకాల షాపుల చుట్టూతిరిగి పోతున్నారు. ఇంకా ఎంత కాలంలో పాఠ్య గ్రంథాలు లభ్యమవుతాయి విద్యార్థులకు అంతు చిక్కడంలేదు.

ఈ విషయంపై విద్యార్థులు, తల్లిదండ్రులు చాల ఆందోళన చెందుతున్నారు. ప్రభుత్వం వెంటనే జోక్యం కల్పించుకొని ఈ పాఠ్యగ్రంథాల సరఫరాకు కృషి చేయాలని కోరుతున్నారు. (వి.వి)

హైదరాబాద్, జెరిపోస్, లోక్షుమ్రాస్ పోస్టు జట్టులమధ్య యారోజు ఫుట్‌బాల్ లీగ్ ప్రారంభ అయింది.

పంజాబ్‌లో ఉన్ని దుస్తుల పరిశ్రమ మూత

25 వేల మందికి నిరుద్యోగం

లూధియానా, జూలై 11

లూధియానా ప్రాంతంలో 200 ఉన్ని అల్లిక దుస్తుల ఫ్యాక్టరీలు మూతపడ్డాయి. దీని ఫలితంగా 25 వేలమంది పనివారికి నిరుద్యోగం యేర్పడింది.

ఈ దుస్తులకు అవసరమైన ఉలన్ మార్కెట్‌లో దొరకటంలేదు. ఈపరిశ్రమను ప్రభుత్వం ఎగుమతుల ప్రోత్సాహక పథకం నుండి మినహాయించినందు వల్లకూడా మాంద్యం యేర్పడింది.

"ఈ పరిశ్రమ పెద్ద సంక్షోభంలోపడింది. పంజాబ్ రాష్ట్రపునర్వ్యవస్థీకరణ సందర్భంగా యిటీవల జరిగిన కల్లోలాల ఫలితంగా కూడా మా పరిశ్రమకు దెబ్బతగిలింది. మద్రాసు మార్కెట్ చేయిజారిపోయింది. అస్సాంలో వరద వీభత్సంవల్ల అక్కడ కూడా మా సరుకు విడుదల కావడంలేదు." అని ఈ పరిశ్రమ యజమానుల సంఘం అధ్యక్షుడు యీ రోజు పత్రికలవారికి చెప్పారు.

ఎగుమతుల ప్రోత్సాహక పథకాన్ని పునరుద్ధరించాలి. ఉలన్ సరఫరాచేయాలి. తయారైన సరుకులను ప్రభుత్వం కొనుగోలు చేయాలి. అని ఆయన సూచించారు.

కేరళ రబ్బరు తోటల్లో సమ్మె

8 వ రోజు కొనసాగింపు

కొట్టాయం, జూలై 11

గత సోమవారంనాడు కేరళ రబ్బర్ తోటల్లో ప్రారంభమైన నిరవధిక సమ్మె నేడు కూడా కొనసాగింది.

ఈ సమ్మెకు ఏ. ఐ. టి. యు. సి, యు. టి. యు. సి, హెచ్. యం. యస్. సంస్థలు నాయకత్వం వహిస్తున్న విషయం పాఠకులు తెలిసినదే.

కొట్టాయంజిల్లాలోని ముందక్కాయం తోటల ప్రాంతంలో సమ్మె కొంత సడలిందని యజమానులు అంటున్నారు. ఎరుమలి ప్రాంతంలో కూడా హెచ్చుమంది కార్మికులు తిరిగి పనుల్లోకి వచ్చారని అధికార వర్గాల వారు చెబుతున్నారు.

కలకత్తాలో రవాణా కార్మిక సమ్మె

యు.పి.లో ట్రాన్స్‌పోర్టు సమ్మెకు సానుభూతిగా

కలకత్తా, జూలై 11

ఉత్తరప్రదేశ్ రవాణా కార్మికులసమ్మెకు సానుభూతిగా ఈ రోజు కలకత్తాలో గూడ్సు రవాణాకు చెందిన కార్మికులు ఒక రోజు సమ్మెచేశారు.

పొరుగు రాష్ట్రాలతో రాకపోకలు, సరుకుల రవాణా నిర్వహిస్తున్న ఒక వెయ్యి లారీలు ఈ రోజు నిలిచి పోయాయని సమ్మె దారుల ఆసోసియేషన్ ప్రకటించింది.

చిన్నకార్ల ఫ్యాక్టరీ ప్రాముఖ్యం

బెంగుళూరు, జూలై 11

సాధ్యమైనంత త్వరలో చిన్నకార్ల పథకాన్ని ప్రారంభించవలసిన ప్రాముఖ్యతను గురించి. కేంద్ర ఆర్థిక మంత్రికి, ప్రణాళికా సంఘానికి, కేంద్ర పరిశ్రమల మంత్రికి మళ్ళీ తాను వ్రాశానని మైసూరు ముఖ్యమంత్రి శ్రీ నిజలింగప్ప నేడిక్కడ పత్రికల వారికి చెప్పారు.

ఈ పథకాన్ని త్వరగా చేపట్టవలసిందిగా అనేకమంది తనకు వ్రాస్తున్నారనీ, రాయబారాలు వస్తున్నవనీ ఆయన అన్నారు.

ఈ విషయంలో తాను తగినంత వత్తిడి తీసుదరాలేదని వ్రాశారని గూడా ఆయన అన్నారు.

సాధ్యమైనంత చేశాను. ఇక్కడ ఇటీవల జరిగిన లఘు పరిశ్రమల బోర్డు సమావేశంలో గూడా యీ విషయాన్ని ప్రస్తావించాను. చిన్నకారుల ఫ్యాక్టరీ ప్రారంభించవలసిందిగా కేంద్ర పరిశ్రమల మంత్రికి విజ్ఞప్తి చేశాను.

దీనిపై ఢిల్లీలో ఎంతో చర్చ జరిగినా, యింతవరకూ యే నిర్ణయం చేయబడలేదని తెలుస్తున్నది" అని ఆయన అన్నారు

చిన్నకారుల ఫ్యాక్టరీ యెందుకు ప్రారంభించ కూడదో నాకు తెలియలేదు. ఈ ఫ్యాక్టరీకి బెంగుళూరు చాలా అనువైనదనీ దీనికి యెంత భూమైనా నీళ్ళు, విద్యుత్ సరఫరా చేయగలను.

ఈ ఫ్యాక్టరీ సహకారానికి జపాన్ కంపెనీ ఒకటి సిద్ధంగా వున్నది.

ఇక్కడ ఉత్పత్తి అయ్యే కారు 3500 నుండి 4 వేల మధ్య ఉండగలదు.

దీనిపై నిర్ణయం చేసి, అమలు పరచవలసిన సమయం వచ్చింది. దీనికి సంబంధించి విషయాలను పూర్తిగా కేంద్ర ప్రభుత్వానికి యిచ్చాము. వివరాలకై కేంద్రం మమ్మల్ని అడగలేదు. దాని అర్థం రిపోర్టు పూర్తి అయిందన్న మాట.

మాస్కోకు పాక్ ప్రణాళికా నిపుణుల ప్రతినిధివర్గం

సోవియట్ ఆర్థిక సాయంపై చర్చలు జరిపేనిమిత్త

కరాచి, జూలై 11

పాక్ ఆర్థిక ప్రణాళికలకు సోవియట్ ఇచ్చేసహాయాన్ని గురించి వివరంగాచర్చలు జరిపేందుకు వచ్చే శనివారంనాడు పాక్ ప్రణాళికా నిపుణుల బృందం ఒకటిమాస్కోలు బయలుదేరి వెళ్ళనున్నట్లు నేడిక్కడ అభిజ్ఞ వర్గాలద్వారా తెలియవచ్చింది.

ఈ ప్రతినిధివర్గంలో 9 మంది సభ్యులుంటారని తెలుస్తున్నది. ఈ ప్రతినిధివర్గం సోవియట్ అధికారులతో సోమవారంనాడు చర్చలు ప్రారంభిస్తుంది.

పొగాకు, తోళ్లు, మైకా ఎగుమతులపై సుంకాలు రద్దు

రూపాయివిలువ తగ్గింపుకు పూర్వం కుదిరిన ఒప్పందాల విషయంలో

న్యూఢిల్లీ, జూలై 11

పడకొండు రకాల వస్తువులపై ఎగుమతి సుంకాన్ని రద్దుచేస్తూ నేడు భారత ప్రభుత్వం ఒక ప్రకటన చేసింది.

ఈ సుంకం రాయితీ జూన్ 5 లోపు కుదుర్చుకొన్న ఒప్పందాలకు మాత్రమే వర్తిస్తుంది.

అన్ని రకాల కాటన్ వేస్టు, తేయాకు, సల్లమిరియాలు, ముడివున్ని, కాఫీ, చేపకళేబరపిట్టలు, చెక్క, మైకా, పొగాకు పదును చేయుచేసిన తోళ్లు, దర్మాలు మొదలైనవున్నాయి. అయితే తోలుతోను, కొబ్బరిపీచుతో నూలు తయారుచేసిన వస్తువులపై ఎగుమతి సుంకాన్ని రద్దుచేయరు.

జూన్ 6 లోపు కుదుర్చుకొన్న ఒప్పందాలైన పక్షంలో, వాటి ప్రకారం ఎగుమతిచేసే జనపనార సరుకులకు ఎగుమతి సుంకాన్ని రద్దు చేశారు. ఈ మినహాయింపు ముడి ప్రత్తికూడా వర్తింప చేయబడింది. నేడు ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వు ద్వారా ఇంకా అనేక సరుకులకు కూడా ఈ సౌకర్యం లభిస్తుంది. అయితే ఈ మినహాయింపులన్నీ జూన్ 11 న ప్రభుత్వం ప్రకటించిన నిబంధనలకు అనుగుణంగా వుండేవే అవటంజరుపక బడతాయి.

ఇలా ఎగుమతి సుంకం రాయితీ పొందిన సరుకులను 66 అర్థబడు 31 లోగా ఎగుమతి చేయాలి.

జూన్ 6 న గాని, అంతకు ముందుగాని కుదుర్చుకొన్న ఒప్పందాల ప్రకారం తాను ఇంకా ఎగుమతి చేయవలసివున్న సరుకుల మొత్తాన్ని ఎగుమతిదారు జూలై 23 లోగా కస్టమ్స్ వారికి తెల్పవలసివుంటుంది.

యస్. యస్. యల్. సి.

హిందీ, తెలుగు పాఠ్య గ్రంథాల సరఫరాలో జాప్యం

విజయవాడ, జూలై 12

శ్రీ వెంకటేశ్వర విద్యాలయంవారు సరఫరా చేయవలసిన యస్. యస్. యల్. సి. తెలుగు, హిందీ పాఠ్య గ్రంథాల సరఫరాలో చాల జాప్యం జరుగుతున్నది. విద్యార్థులు తమ విద్యాభ్యాసాన్ని సాగించవలసిన 8 నెలల కాలంలో యిప్పటికే నెలపైగా గడిచిపోయింది. ఈ రకంగా పాఠ్యగ్రంథాల సరఫరాలో జాప్యం జరిగితే విద్యార్థులకు నిలబడు పూర్తిగా పరీక్షలో చాల కష్టాలను ఎదుర్కొనవలసి వస్తుంది.

యస్. యస్. యల్. సి. విద్యార్థులు ఈ జాప్యానికి చాల ఆందోళన చెందుతున్నారు.

అధికారులు దీనిని గమనించి వెంటనే పై పాఠ్యగ్రంథాలను సరఫరా చేస్తారని అశతో విద్యార్థులు ఎదురు చూస్తున్నారు. (వి. వి.)

విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దటంలో విద్యార్థి సంఘాలకు అత్యధిక కార్యత ఉన్నదని డి. సి. ఐ. శ్రీ యం. పి. రాజగోపాల్ ఒక సభలో ప్రసంగిస్తూ, అన్నారు.

శాంతిఖని ప్రమాదంలో ఇద్దరి మృతి

సెల్లపల్లి, జూలై 12

సింగరేణి బొగ్గుగనుల కంపెనీకి చెందిన శాంతి ఖనిలో జూలై 9 వ తేదీన ఘోరమైన గని ప్రమాదం జరిగింది. వెంటనే సూరం వెంకట, దర్గంతంకట్ల అనే, ఇద్దరు కార్మికులు మరణించారు. ఇంకా అనుగుడు తీవ్రంగా గాయపడినారు.

ఇందులో ఇద్దరి పరిస్థితి చాల ప్రమాదకరంగా యుంది. ఈ ప్రమాదం టాప్ సీములో 17½ లెవెల్ డిస్ట్రిక్టులో బండ కూలటంవల్ల జరిగింది.

ఇదే స్థలములో గతమారములో (జూలై 8 న) ప్రమాదం జరిగి శ్రీ కందుల ఓదేలు (టింబరు మజ్దూరు) చనిపోయినాడు. శాంతి ప్రమాదము జరిగిన ఈ డిస్ట్రిక్టులో కంపెనీ అధికారులు భద్రతాచర్యలు తీసుకోలేదు.

ఫోల్డింగ్స్
మడత స్టీల్ ఫర్నిచర్
పూర్తి CROMELITE గ్యారంటీ వుంది



ఇండ్లలో, ఆఫీసుల్లో
కాలేజీలకు, కాంటీన్లకు
లైబ్రరీలకు, క్లబ్బులకు
రెస్టారెంట్లలో వుండ
దగిన ఫర్నిచర్.

- సరసమైన ధరల్లో
- కంటికింపైన రంగుల్లో
- లభిస్తున్నాయి.
- స్థలం ఆక్రమించనవి
- డబ్బు ఖర్చు తగ్గుతుంది.

NAS-Tel-3225

తయారు చేయువారు:
క్రోమ్‌లైట్ (ఇండియా) ప్రైవేట్ లిమిటెడ్
హెడ్ఆఫీస్, 2-35 ఇండియా ఎక్స్ఛేంజి ప్లేస్ కలకత్తా-1

మద్రాస్, ఆంధ్రప్రదేశ్ & మైసూర్ రాష్ట్రాంశ ఏజెంట్లు: మహమ్మద్ ఇబ్రహీం & కం ప్రై. లిమి. 7/3 మౌంట్‌రోడ్, మద్రాస్-2. హైద్రాబాద్, బెంగుళూరులో ఆఫీసులున్నాయి.

శ్రేష్ఠమైన పొగాకు,

శ్రేష్ఠమైన రుచి

చార్మినార్ యొక్క విలువైన,
ముదురు గోధుమ రంగు పొగాకు
కోసం చూడండి



చక్కనిమేవాసన .... అద్వితీయమైనరుచి. ప్రత్యేకమైనది. మూడుసార్లు పక్వముచేయ బడినది అయిన పొగాకు వాటిని చార్మినార్ కుయిస్తున్నాయి. అవి దానిని భారతదేశములో నూరు కోట్లు అమ్మకమయ్యే మొట్టమొదటి సిగరెట్టుగాను...మరియు ప్రపంచమంతటా అత్యధికముగా అమ్మకమయ్యే సిగరెట్లలో ఒకటిగా చేశాయి!

చార్మినార్ యొక్క సంపూర్ణమైన దివ్యమైన రుచిని 10 సిగరెట్లకు కేవలం 20 పైసలతోనే (స్థానికపన్నులు అదనము) ఆనందించండి!

అద్వితీయమైనది చార్మినార్
-ఇండియాలో ఘనతవహించిన సిగరెట్

వజీర్ సుల్తాన్ తయారి

CHV3-13 TL

విశాలాంధ్ర విజ్ఞాన సమితి తరపున ఎడిటర్, ప్రింటర్, అండ్ పబ్లిషర్ కాట్రగడ్డ రాజగోపాలరావు, స్వతంత్ర ఆర్ట్ ప్రింటర్స్, విజయవాడ-4. ప్రధాన సంపాదకులు ఏటుకూరు బలరామమూర్తి.